ప్రభాత
# నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | TGTEL/25/A0100 | వాస్తవాలే వార్తలుగా..

1.7.2025 మంగళవారం Tuesday | సంపుటి (volume): 1 సంచిక (Issue): 30 | పేజీలు : 16 Pages : 16 | వెల రూ. 2.00 | Published from : Hyderabad Circulated to : Telangana




# పాశమైలారం ఫ్యాక్టరీలో పేలుడు

## సీగాచి కెమికల్స్ పరిశ్రమలో ఘటన





- మంటలు చెలరేగి 13మంది దుర్మరణం
- 12 మంది పరిస్థితి విషమం
- 22 మంది కార్మికులు కాలిన గాయాలు



సంగారెడ్డి జిల్లా పాశమైలారం పారిశ్రామికవాడలో భారీ పేలుడు సంభవించింది. సిగాచీ రసాయన పరిశ్రమలో రియాక్టర్ పేలడంతో మంటలు ఎగిసిపడ్డాయి. ఈ ప్రమాదంలో ఇప్పటివరకు 13 మంది కార్మికులు మరణించినట్లు మంత్రి దామోదర రాజనర్సింహ వెల్లడించారు. 12 మంది పరిస్థితి విషమంగా ఉందని తెలిపారు. ప్రమాదం జరిగినప్పుడు పరిశ్రమలో 90 మంది ఉన్నారని, 22 మంది కార్మికులు కాలిన గాయాలతో చికిత్స పొందుతున్నారని వెల్లడించారు. ఆయన ప్రమాద స్థలిని పరిశీలించారు. భవనం శిథిలాలు తొలగిస్తేనే ఎంతమంది బాధితులున్నారో తెలుస్తుందన్నారు. - నేటి సాక్షి, సంగారెడ్డి

## ఘటనపై సీఎం దిగ్భ్రాంతి

### క్షతగాత్రులకు మెరుగైన వైద్యానికి ఆదేశం



సంగారెడ్డి జిల్లా పాశమైలారం పారిశ్రామికవాడలో పేలుడు ఘటనపై సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ప్రమాదంలో చిక్కుకున్న కార్మికులను కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలన్నారు.

## ప్రమాదంలో సంస్థ వైస్ ప్రెసిడెంట్ ఎల్‌ఎన్ గోవన్ దుర్మరణం

02

### ప్రమాద ఘటనపై మంత్రుల సమీక్ష

## ఫ్యాక్టరీ వద్ద ఉద్రిక్తత

- తమవారి ఆచూకీ చెప్పాలని పలువురు డిమాండ్
- పరిశ్రమలోకి చొచ్చుకు వెళ్లేందుకు యత్నం
- ఘటనపై ప్రధాని మోడీ దిగ్భ్రాంతి.. ఎక్స్‌గ్రేషియా ప్రకటన
- ఘటనపై పవన్, లోకేశ్ దిగ్భ్రాంతి

02



## రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా ఆర్సీరావు

- విధేయత.. సీనియారిటీకే ప్రాధన్యం
- అందరినీ కలుపుకుని పోతానని వెల్లడి
- ప్రత్యక్ష ఎన్నికే మేలంటున్న రాజాసింగ్

02

## రాజాసింగ్ రాజీనామా

- కిషన్ రెడ్డిని కలిసి రాజీనామా లేఖ
- మీకో దండం.. మీ పార్టీకో దండం అంటూ వ్యాఖ్యలు

02



### పరాకాష్టకు రాజాసింగ్ క్రమశిక్షణారాహిత్యం

రాజీనామా చేయాలనుకుంటే స్పీకర్‌కు సమర్పించాలి : తెలంగాణ బీజేపీ ప్రకటన


## స్వేచ్ఛ ఆత్మహత్యలో పూర్ణ ప్రమేయం లేదు

- నా భర్త అమాయకుడు, నిర్దోషి
- పూర్ణచందర్ భార్య సంచలన వ్యాఖ్యలు



**నేటి సాక్షి, హైదరాబాద్ :** ప్రముఖ టీవీ చానల్ న్యూస్ యాంకర్ స్వేచ్ఛ వొటార్కర్ (40) అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన కేసులో నిందితుడు పూర్ణచందర్ భార్య స్వప్న తెరపైకి వచ్చారు. నా భర్త పూర్ణచందర్ నిర్దోషి, అమాయకుడని స్వప్న సంచలన వ్యాఖ్యలు చేశారు. పూర్ణ చందర్ ద్వారానే స్వేచ్ఛ తనకు పరిచయం అయిందన్నారు. అయితే, వారిద్దరి మధ్య సంబంధం గురించి ముందు తనకు తెలియదన్నారు. వారిద్దరి వ్యవహారం తెలిశాక పూర్ణను వదిలేశానని పేర్కొన్నారు. పూర్ణచందర్‌పై స్వేచ్ఛ కూతురు అరణ్య చేస్తున్న ఆరోపణలు అసత్యమని, అరణ్యను పూర్ణచందర్ సొంత కూతురిలా చూసుకున్నాడని స్వప్న వ్యాఖ్యానించారు. స్వేచ్ఛ నన్ను మానసికంగా టార్చర్ చేసిందని, స్వేచ్ఛ పూర్ణచందర్‌ను బ్లాక్‌మెయిల్ చేసిందని స్వప్న షాకింగ్ కామెంట్స్ చేశారు. నా పిల్లలను కూడా అమ్మా అని పిలవాలని భయపెట్టిందని స్వప్న వివరించారు.

మిగతా 2 లో



## దైవం డాక్టర్ రూపేణా!

వైద్యులను కనిపించే దేవుళ్లు అంటారు

నేడు 'జాతీయ వైద్యుల దినోత్సవం'

05

## బనకచర్లకు అనుమతులివ్వలేం



03

- పర్యావరణ అనుమతులకు సీడబ్ల్యూసీని సంప్రదించండి
- ప్రాజెక్టుపై అనేక అభ్యంతరాలు ఉన్నాయి
- కేంద్ర పర్యావరణ నిపుణుల కమిటీ స్పష్టం

పోలవరం-బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వలేమని కేంద్ర పర్యావరణ నిపుణుల కమిటీ స్పష్టం చేసింది. ప్రాజెక్టుపై అనేక అభ్యంతరాలు వచ్చాయని, అనుమతులు ఇవ్వాలంటే గోదావరి వాటర్ డిస్ప్యూట్ ట్రైబ్యునల్ (జీడబ్ల్యూడీటీ) తీర్పును పరిశీలించాల్సి ఉందని తెలిపింది. పర్యావరణ అనుమతులకు సీడబ్ల్యూసీని సంప్రదించడం అత్యవసరమని కమిటీ అభిప్రాయపడింది. బనకచర్ల ప్రాజెక్టును ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేపట్టినట్లు ఏపీ ప్రభుత్వం ఇచ్చిన నివేదికను నిపుణుల కమిటీ పరిశీలించింది. అయితే, 1983లో గోదావరి ట్రైబ్యునల్ ఇచ్చిన తీర్పునకు విరుద్ధంగా ఈ ప్రాజెక్టు నిర్మిస్తున్నారని అభిప్రాయపడింది.

# పాశమైలారం ఫ్యాక్టరీలో భారీ పేలుడు

## మంటలు చెలరేగి 13మంది దుర్మరణం

## వెంటనే సహాయక చర్యలకు దిగిన అధికారులు

## వివిధ ఆస్పత్రుల్లో క్షతగాత్రులకు చికిత్స



**సంగారెడ్డి, జూన్ 26:** సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు సమీపంలోని పాశమైలారం పారిశ్రామిక వాడలో ఉన్న సీగాచి కెమికల్స్ పరిశ్రమలో సోమవారం ఉదయం ఘోర ప్రమాదం సంభవించింది. రియాక్టర్ ఒక్కసారిగా పేలిపోవడంతో భారీ పేలుడు సంభవించడంతో పరిశ్రమ తునాతునకలైపోయింది. ఈ ఘటనలో ఇప్పటివరకు 10 మంది ప్రాణాలు కోల్పోయినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ఉదయం 9 గంటల సమయంలో సీగాచి కెమికల్స్‌లో పని సాగుతున్న సమయంలో రియాక్టర్ ఒక్కసారిగా పేలిపోవడంతో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. పేలుడు ధాటికి కంపెనీ షెడ్డు పూర్తిగా కూలిపోయింది. మంటలు తక్కువ సమయంలోనే పరిశ్రమ మొత్తం వ్యాపించడంతో కార్మికులు బయటకు పరుగులు పెట్టారు. అయినప్పటికీ, పలువురు కార్మికులు మంటల్లో చిక్కుకుపోయారు. ఈ ప్రమాదంలో 10 మంది ప్రాణాలు కోల్పోయారు. వారిలో ఐదుగురు కార్మికులు మంటల్లో సజీవ దహనమయ్యారు. మిగతా మృతుల మరణానికి తీవ్ర గాయాలు కారణమయ్యాయని తెలుస్తోంది. శిథిలాల కింద ఇంకా 15 మంది కార్మికులు చిక్కుకుపోయి ఉండొచ్చని అనుమానించడంవల్ల మృతుల సంఖ్య మరింత పెరిగే ప్రమాదం కనిపిస్తోంది. గాయపడ్డ 38 మందిలో 20 మందిని చందానగర్ ప్రభుత్వాస్పత్రికి, మరో 18 మందిని ఇస్నాపూర్‌లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే 8 ఫైరింజన్లు ఘటనాస్థలికి చేరుకొని మంటలను అదుపులోకి తేవడానికి తీవ్రంగా శ్రమిస్తున్నాయి. శిథిలాల తొలగింపునకు భారీ క్రేన్‌లు, హైడ్రా మిషన్‌లను రంగంలోకి దించారు. అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ పూర్తిగా కూలిపోవడంతో సహాయక బృందాలు శిథిలాల కింద చిక్కుకున్న వారిని వెలికితీసేందుకు ప్రాణాపాయంగా శ్రమిస్తున్నారు. ఇప్పటి వరకు ఆ భవనం నుంచి కేవలం ఆరుగురినే బయటకు తీయగలిగారు. కెమికల్ ఫ్యాక్టరీలో మంటలతో పాటు భారీగా విషవాయువులు విడుదలవడంతో పరిసర ప్రాంతాల్లో ఘాటైన వాసనలు వ్యాపించాయి. స్థానికులు ఉక్కిరిబిక్కిరవుతూ తమ ఇళ్లలోకి చెదురుమదురుగా చేరుకున్నారు. అప్రమత్తమైన అధికారులు సంఘటనా స్థలానికి ఎవరూ రావొద్దని హెచ్చరించారు. ఈ పేలుడు ఘటన రాష్ట్రాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. పరిశ్రమలో భద్రతా ప్రమాణాలు పాటించారా లేదా అన్నదానిపై విచారణ కొనసాగుతోంది. శిథిలాల తొలగింపు తర్వాత అసలు ప్రమాద స్థాయి ఎంత పెద్దదో అర్థం కానుంది. పేలుడు తీవ్రతకు ఉత్పత్తి విభాగం ఉన్న భవనం కూలిపోగా.. మరో భవనానికి బీటలు వచ్చాయి. పరిశ్రమ లోపల మరికొందరు చిక్కుకున్నట్లు సమాచారం. కార్మికుల్లో పలువురు ఫోన్లు పనిచేయకపోవడంతో వారి కుటుంబసభ్యుల్లో ఆందోళన నెలకొంది. చికిత్స పొందుతున్న వారిలో మరికొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఘటనాస్థలాన్ని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, ఎస్పీ పరితోష్ పరిశీలించారు. సహాయక చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. పరిశ్రమ నుంచి ఘాటైన వాసనలు వెలువడుతున్నాయి. దీంతో పరిసర ప్రాంతాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. రియాక్టర్ పేలడంతో ఈ ప్రమాదం జరిగి పరిశ్రమలో మంటలు ఎగిసిపడ్డాయి. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం సృష్టించింది. ఈ ప్రమాదంతో స్థానికులు, కార్మికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. వారిని అక్కడి నుంచి దూరంగా పంపించివేసారు. పోలీసులకు సమాచారం తెలియడంతో సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. పోలీసులతో పాటు ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సహాయక చర్యల్లో పాల్గొన్నారు. సంఘటన స్థలానికి పఠాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, మల్టీజోన్ టు ఐజీ సత్యనారాయణ, ఎస్పీ పరితోష్ పంకజ్ చేరుకున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.



## ఘటనపై సీఎం రేవంత్ దిగ్భ్రాంతి

### క్షతగాత్రులకు మెరుగైన వైద్యానికి ఆదేశం

**హైదరాబాద్, జూన్ 26:** సంగారెడ్డి జిల్లా పాశమైలారం పారిశ్రామికవాడలో పేలుడు ఘటనపై సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ప్రమాదంలో చిక్కుకున్న కార్మికులను కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలన్నారు. సంగారెడ్డి జిల్లా పాశమైలారం పారిశ్రామికవాడలో భారీ పేలుడు సంభవించిన వెంటనే వివరాలు ఆరా తీసారు. సిగాచీ రసాయన పరిశ్రమలో రియాక్టర్ పేలడంతో మంటలు ఎగిసిపడి పలువురు దుర్మరణం చెందారు. ఈ ప్రమాదంలో పదిమిది మంది కార్మికులు మృతి చెందారు. ఘటనాస్థలంలో ఐదుగురు.. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ముగ్గురు చనిపోయారు. పేలుడు ధాటికి కార్మికులు సుమారు 100 మీటర్ల దూరం ఎగిరిపడ్డారు. పేలుడు తీవ్రతకు ఉత్పత్తి విభాగం ఉన్న భవనం కూలిపోగా.. మరో భవనానికి బీటలు వచ్చాయి. దీంతో క్షతగాత్రులకు సత్వర వైద్యం అందించాలని సిఎం ఆదేశించారు.

# రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా రామచంద్రరావు

## విధేయత.. సీనియారిటీకే ప్రాధన్యం

## అందరినీ కలుపుకుని పోతానని వెల్లడి

## ప్రత్యక్ష ఎన్నికే మేలంటున్న రాజాసింగ్



**హైదరాబాద్, జూన్ 26:** తెలంగాణ భాజపా అధ్యక్షుడిగా ఎవరనే ఉత్కంఠకు తెరపడింది. ఈ పదవికి మాజీ ఎమ్మెల్సీ రామచందర్‌రావు పేరు ఖరారైంది. ఈ మేరకు నామినేషన్ వేయాలని పార్టీ అధిష్ఠానం ఆయన్ను ఆదేశించింది. మధ్యాహ్నం 2 గంటలకు రామచందర్‌రావు నామినేషన్ దాఖలు చేసారు. రాష్ట్ర అధ్యక్ష పగ్గాలు ఎవరికి అప్పగించాలన్న విషయంపై భాజపా అగ్రనేతలు తీవ్ర కసరత్తు చేశారు. ఎంపీలు ఈటల రాజేందర్, ధర్మపురి అర్వింద్, కె.లక్ష్మణ్, మాజీ ఎమ్మెల్సీ రామచందర్‌రావు పేర్లు బలంగా వినిపించాయి. ఈ క్రమంలో రామచందర్‌రావు పేరును ఖరారు చేశారు. ఆరెస్సెస్‌తో పాటు కొందరు సీనియర్ నేతలు ఆయన పేరును బలంగా ప్రతిపాదించినట్లు తెలిసింది. అధికార కాంగ్రెస్‌ను ఎదుర్కోవడం, పార్టీని బలోపేతం చేయడం, స్థానిక సంస్థల ఎన్నికలు తదితర అంశాలను కొత్త అధ్యక్షుని ఎంపికలో పరిగణనలోకి తీసుకున్నట్లు సమాచారం. ఇకపోతే గత 40 ఏళ్లుగా పార్టీలో రామచంద్రరావు వివిధ హోదాల్లో పనిచేశారు. విద్యార్థి పరిషత్ నాయకుడిగా, లాయర్‌గా సేవలు అందించారు. ముందునుంచి పార్టీలో ఉంటూ సేవ చేసిన కారణంగా ఆయనను అధ్యక్ష పదవి వరించింది. అంతా కలిసికట్టుగా ముందుకెళ్తాం అని బిజెపి మాజీ ఎమ్మెల్సీ రామచందర్ రావు తెలిపారు. బిజెపి పార్టీలో ఆధిపత్య పోరు లేదని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. వివాద రహితుడుగా అవకాశం ఇచ్చిందని, 40 ఏళ్లుగా పార్టీకి చేస్తున్న సేవను అధిష్టానం గుర్తించిందని తెలియజేశారు. ఇప్పటికే ఆశావాహుల్లో అనేక మంది పేర్లు తెరపైకి వచ్చినప్పటికీ మాజీ ఎమ్మెల్సీ రామచందర్ రావు పేరును జాతీయ నాయకత్వం ఖరారు చేసినట్లు వార్తలు వినిపిస్తున్నారు. పార్టీలో అంతర్గత కుమ్ములాటలు ఉన్నట్లు వస్తున్న వార్తలు అవాస్తవమన్నారు. అందరినీ కలుపుకుని ముందుకు వెళ్తానని స్పష్టం చేశారు. తెలంగాణలో బీజేపీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు తన వంతు కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్సీ రామచందర్ రావు వెల్లడించారు. ఇక తెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవికి, జాతీయ కౌన్సిల్ సభ్యుల ఎన్నికకు సంబంధించి ఆదివారం నోటిఫికేషన్ విడుదలైన విషయం తెలిసిందే. బీజేపీ ఎన్నికల ఇంచార్జ్ కేంద్రమంత్రి శోభా కరంద్లజే సమక్షంలో నామినేషన్ దాఖలు చేయనున్నారు. రామచందర్‌రావు నామినేషన్‌ను రిటర్నింగ్ అధికారి యెండల లక్ష్మీ నారాయణ స్వీకరించనున్నారు. పార్టీ విధేయుడిగా, సౌమ్యుడిగా గుర్తింపు పొందిన రామచందర్ రావుకే సంఘ్‌తో పాటు పలువురు సీనియర్ నాయకులు మద్దతు తెలిపినట్లు తెలుస్తోంది. మంగళవారం రామచందర్ రావు పేరును అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది. ఇదిలావుంటే గోషామహల్ ఎ÷-మెల్యే రాజాసింగ్ మరోమరు సంచలన ప్రకటన చేశారు. తెలంగాణలో భాజపా అధ్యక్షుడి నియామకంపై ఆ పార్టీ ఎమ్మెల్యే రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. 'రాష్ట్ర అధ్యక్షుడిగా ఒక వ్యక్తిని అధిష్ఠానం నిర్ణయించినట్లు ప్రచారం జరుగుతోంది. అధ్యక్షుడిని బూత్ కార్యకర్త నుంచి ముఖ్య నేత వరకు ఓటేసి ఎన్నుకోవాలి. నావాడు, నీవాడు అంటూ నియమించుకుంటూ పోతే పార్టీకి తీవ్ర నష్టం. తెలంగాణలో భాజపా అధికారంలోకి రావాలంటే ఎన్నిక నిర్వహించాలి' అని రాజాసింగ్ పేర్కొన్నారు.

# బీజేపీకి రాజాసింగ్ రాజీనామా



**హైదరాబాద్, జూన్ 30:** పార్టీపై గతకొంతకాలంగా బహిరంగ విమర్శలు చేస్తూ..పార్టీ విధానాలను తప్పుపడుతూ వచ్చిన ఎమ్మెల్యే రాజాసింగ్ మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్ష పదవికి నామినేషన్ల ప్రక్రియ జరుగుతున్న వేళ ఆ పార్టీలో ఈ కీలక పరిణామం చోటు చేసుకుంది. బీజేపీకి గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామా చేశారు. రాజీనామా లేఖను రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డికి సోమవారం హైదరాబాద్‌లో అందజేశారు. అనంతరం పార్టీ కార్యాలయంలో వద్ద విలేకర్లతో ఎమ్మెల్యే రాజా సింగ్ మాట్లాడుతూ.. రాష్ట్ర అధ్యక్ష పదవికి నామినేషన్ వేసేందుకు వెళ్లితే.. తనను అడ్డుకున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆ క్రమంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎమ్మెల్యే రాజా సింగ్ వివరించారు. కిషన్ రెడ్డికి లిఖిత పూర్వకంగానే లేఖ రాసినట్లు తెలిపారు. పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు కిషన్ రెడ్డికి చెప్పి.. లేఖ రాశానన్నారు. ఎమ్మెల్యేగా డిస్ క్వాలీఫై చేసేలా అసెంబ్లీ స్పీకర్‌కు లేఖ పంపమని ఆయనతో పేర్కొన్నట్లు చెప్పారు. 2014 నుంచి ఎన్నో ఇబ్బందులు పడ్డానన్నారు. తాను టెర్రరిస్టుల హిట్ లిస్ట్‌లో ఉన్నానని గుర్తు చేశారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రాకూడదని పార్టీలోని కొందరు పెద్ద నాయకులు కోరుకుంటున్నారని వివరించారు. అందుకు ఇక తాను బీజేపీలో కొనసాగలేనని ఆయన స్పష్టం చేశారు. తనకు మద్దతు ఇస్తే.. పార్టీ నుంచి సస్పెండ్ చేస్తామంటూ తన అనుచరులను కొందరు బెదిరించారని ఆరోపించారు. బీజేపీ అధ్యక్ష పదవికి పోటీ చేసేందుకు తాను ముహూర్తం సైతం చూసుకున్నానని తెలిపారు. ఈ క్రమంలో రాజీనామా చేస్తూ.. మీకో దండం.. మీ పార్టీకో దండమని బీజేపీ అగ్రనాయకత్వాన్ని ఉద్దేశించి రాజాసింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇంకోవైపు ఎమ్మెల్యే రాజాసింగ్‌తో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సమావేశమయ్యారు. పార్టీకి రాజీనామా చేయడంపై మరోసారి ఆలోచించాలంటూ రాజాసింగ్‌కు సూచించారు. అయితే పార్టీకి రాజీనామా నిర్ణయం జరిగిపోయిందంటూ స్పష్టం చేశారు. దీనిపై పునరాలోచన లేదని కుండబద్దలు కొట్టారు.

# స్వేచ్ఛ ఆత్మహత్యలో పూర్ణ ప్రమేయం లేదు

మొదటి పేజీ తరువాయి

స్వేచ్ఛ వోటార్కర్ ఆత్మహత్య కేసులో పూర్ణచందర్‌ను పోలీసులు నిన్న అరెస్ట్ చేశారు. అతడి వేధింపుల కారణంగానే తమ కూతురు మరణించినట్టు చిక్కడపల్లి పోలీసులకు స్వేచ్ఛ తండ్రి ఫిర్యాదు చేయడంతో అతడిని అదుపులోకి తీసుకున్నారు. అయితే, ఈ నేపథ్యంలోనే నిందితుడు పూర్ణచందర్ రాసిన లేఖ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. స్వేచ్ఛ, నేను స్నేహితులుగా ఉండేవాళ్లం. ఐదేళ్లుగా ఆమె మానసికంగా ఆందోళన చెందుతూ చికిత్స పొందుతుంది. ఇందుకు సంబంధించిన ఆధారాలు నా వద్ద ఉన్నాయి. స్వేచ్ఛ ఆత్మహత్యతో నాకు ఏలాంటి సంబంధం లేదని లేఖలో పూర్ణచందర్ పేర్కొన్నారు.

# ప్రమాదంలో సంస్థ వైస్ ప్రెసిడెంట్ గోవన్ దుర్మరణం

### ప్రమాద ఘటనపై మంత్రుల సమీక్ష

**సంగారెడ్డి, జూన్ 30:** సంగారెడ్డి జిల్లా పాశమైలారం ఘటనలో కంపెనీ ప్లాంట్ వైస్ ప్రెసిడెంట్ ఎల్ఎన్ గోవన్ దుర్మరణం పాలయ్యారు. గోవన్ ప్లాంట్‌లోకి అడుగుపెట్టిన సమయంలోనే పేలుడు సంభవించింది. ప్రమాద ధాటికి ఆయన కారు నుజ్జునుజ్జయింది. పరిశ్రమలో రియాక్టర్ పేలడంతో మంటలు ఎగిసిపడ్డాయి. దీంతో పలువురికి గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడిన వారిలో సంఘటన స్థలిలోనే ఐదుగురు మృతి చెందగా.. మరో 7 మంది ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. పేలుడు తీవ్రతకు ఉత్పత్తి విభాగం ఉన్న భవనం కూలిపోగా.. మరో భవనానికి బీటలు వచ్చాయి. సమాచారం అందుకున్న కార్మికుల కుటుంబ సభ్యులు, బంధువుల రోదనలతో అక్కడి పరిస్థితి భీతావహంగా మారింది. సిగాచి ప్రమాద బాధితుల కోసం సంగారెడ్డి కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. ప్రమాద బాధితుల వివరాల కోసం 08455276155ను సంప్రదించాలని కలెక్టర్ సూచించారు. పరిశ్రమల్లో భద్రతపై త్వరలోనే ఓ కమిటీ వేస్తామని మంత్రి వివేక్ తెలిపారు. అధిక పని గంటలపై కార్మికులు ఫిర్యాదు చేస్తే లేబర్ కమిషన్ దర్యాప్తు చేస్తుందన్నారు. మరోవైపు సిగాచి పరిశ్రమ ఘటన దురదృష్టకరమని మంత్రి దామోదర రాజనర్సింహా అన్నారు. ప్రమాదం జరిగిన తర్వాత అన్ని విభాగాల అధికారులు సత్వరమే స్పందించారని, ప్రమాదానికి గల కారణాలను ఇప్పుడే చెప్పలేమన్నారు. ఈ పరిశ్రమలో మైక్రో క్రిస్టలైన్ సెల్యులోజ్ అనే పౌడర్ తయారు చేస్తున్నట్లు చెప్పారు. 40 ఏళ్లుగా ఈ సంస్థ పని చేస్తోందని తెలిపారు.

# పాశమైలారం వద్ద ఉద్రిక్తత

## తమవారి ఆచూకీ చెప్పాలని డిమాండ్

## పరిశ్రమలోకి చొచ్చుకు వెళ్లేందుకు యత్నం

## ఘటనపై ప్రధాని మోడీ దిగ్భ్రాంతి.. ఎక్స్‌గ్రేషియా ప్రకటన

**సంగారెడ్డి, జూన్ 30:** పాశమైలారంలోని రసాయన పరిశ్రమలో పేలుడు సంభవించి 12 మంది చనిపోయారు. ఈ నేపథ్యంలో ఆ పరిశ్రమ వద్ద ఉద్రిక్త త నెలకొంది. మరోవైపు పలువురు కార్మికులు ఇంకా పరిశ్రమలోనే చిక్కుకున్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. ఈ క్రమంలో పరిశ్రమలోకి చొచ్చుకెళ్లేందుకు కార్మికుల కుటుంబాలు యత్నించాయి. తమ వారి ఆచూకీ తెలపాలంటూ బంధువులు ఆవేదన వ్యక్తం చేశారు. వారిని పరిశ్రమలోకి వెళ్లకుండా పోలీసులు అడ్డుకున్నారు. ఆ క్రమంలో పోలీసులు, కుటుంబ సభ్యుల మధ్య తోపులాట చోటు చేసుకుంది. ఘటన స్థలి వద్ద కుటుంబాల రోదనలు మిన్నంటాయి. మరోవైపు మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముందని అధికారులు చెబుతున్నారు. ఈ ప్రమాదం జరిగిన సమయంలో పరిశ్రమలో 108 మంది కార్మికులు ఉన్నట్లు సమాచారం. అయితే గాయపడి.. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. వారికి ఐసీయూలో చికిత్స అందిస్తున్నారు. పాశమైలారం పారిశ్రామికవాడలోని సిగాచి పరిశ్రమలో రియాక్టర్ పేలడంతో మంటలు ఎగసిపడ్డాయి. దీంతో పలువురు తీవ్రంగా గాయపడ్డారు. వారిలో ఐదుగురు ఘటన స్థలంలోనే మృతి చెందగా.. మరో 8మంది ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. భారీ పేలుడు సంభవించడంతో.. ఆ పేలుడు ధాటికి కార్మికులు సుమారు 100 మీటర్ల దూరంలో ఎగిరిపడ్డారు. పేలుడు ధాటికి మూడంతస్తుల భవనం కూలిపోయింది. మరో భవనం బీటలు వారింది. ఇంకోవైపు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందించాలని ఉన్నతాధిరులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. మరోవైపు.. ఈ పరిశ్రమ వద్ద భారీగా పోలీసులు మోహరించారు. ఈ ఘటనపై ప్రధాని మోదీతోపాటు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, సీఎం రేవంత్ రెడ్డి తదితరులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఈ ఘటనలో పలువురు కార్మికులు దుర్మరణం చెందారు. ఈ విషాద ఘటనపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందించారు. రసాయనిక పరిశ్రమలో రియాక్టర్ పేలి కార్మికులు మృతిచెందడం దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అలాగే పీఎంఆర్ఎఫ్ ఫండ్ నుంచి మృతుల కుటుంబాలకు, క్షతగాత్రులకు ప్రధాని మోదీ ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. 'తెలంగాణ రాష్ట్రం సంగారెడ్డిలో ఒక కర్మాగారంలో జరిగిన అగ్ని ప్రమాదంలో చాలా మంది ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరం. తమ ప్రియమైన వారిని కోల్పోయిన వారికి ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నాను. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను. మృతుల బంధువులకు పీఎంఎన్ఆర్ఎఫ్ నుంచి రూ.2 లక్షలు, క్షతగాత్రులకు రూ.50,000 ఎక్స్‌గ్రేషియా అందిస్తాము' అని ప్రధాని మోదీ ప్రకటించారు.



# పరాకాష్టకు రాజాసింగ్ క్రమశిక్షణారాహిత్యం

### తెలంగాణ బీజేపీ ప్రకటన

**హైదరాబాద్, జూన్ 30:** గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ క్రమశిక్షణారాహిత్యం పరాకాష్ఠకు చేరిందని తెలంగాణ బీజేపీ పార్టీ కీలక ప్రకటన చేసింది. రాజాసింగ్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలనుకుంటే స్పీకర్ కు రాజీనామా లేఖ సమర్పించాలని, పార్టీకంటే ఎక్కువ ఎవరూ కాదని బీజేపీ పార్టీ పేర్కొంది. రాష్ట్ర పార్టీ అధ్యక్ష ఎన్నికలలో రాజాసింగ్ కూడా నామినేషన్ వేస్తానని పార్టీ కార్యాలయానికి వచ్చారని తెలిపింది. ఆ సమయంలో ఈ విషయమై జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ అభయ్ పాటిల్ రాజాసింగ్ చర్చించారు. ఇక రాజాసింగ్ కోరిక మేరకు నామినేషన్ పత్రాలు ఇచ్చి నామినేషన్ వేసుకునే అవకాశం ఇచ్చారని తెలిపింది. అలాగే రాష్ట్ర ఎన్నికల అధికార శోభా కరంద్లాజేకి 10 మంది రాష్ట్ర కౌన్సిల్ సభ్యుల మద్దతుతో నామినేషన్ ఫామ్ సమర్పించవలిసి ఉండగా, వారు కేవలం ముగ్గురు సభ్యుల సంతకాలతో ఉన్న ఫామ్ మాత్రమే సమర్పించి నట్లు తెలిపారు. ఎన్నికల నిబంధన ప్రకారం.. రాష్ట్ర అధ్యక్షుని ఎన్నికలలో పోటీ చేయడానికి 10 మంది స్టేట్ కౌన్సిల్ సభ్యుల సంతకాలతో మరో ఫామ్ సమర్పించవలిసిందిగా శ్రీమతి శోభా కరంద్లాజే రాజాసింగ్ కోరారు. అయితే, రాజాసింగ్ నామినేషన్ కి మద్దతిచ్చే స్టేట్ కౌన్సిల్ సభ్యులు లేక చేతులెత్తేసి పార్టీ పోటీ చేయనివ్వట్లేదని అబద్దాలతో పార్టీపై అభాండాలు వేస్తున్నట్లు తెలిపింది. పార్టీ అధ్యక్షులు కిషన్ రెడ్డికి సమర్పించిన రాజీనామా పత్రాన్ని ఆయన జాతీయ అధ్యక్షుడికి పంపించడం జరుగుతుందని తెలిపింది. గతంలో కూడా ఇలాంటి క్రమశిక్షణా రాహిత్య వ్యవహారాలతో సస్పెండ్ అయితే మళ్లీ పార్టీలోకి తీసుకున్నామని.. ప్రధానమంత్రి, పార్టీ జాతీయ అధ్యక్షులు వారి నియోజకవర్గానికి వచ్చినా సరే వారి కార్యక్రమాలకు హాజరుకాకుండా పార్టీ కంటే తానే సుప్రీం అన్నట్లుగా రాజాసింగ్ వ్యవహారం ఉందని పార్టీ తెలిపింది. మా పార్టీకి వ్యక్తుల కంటే పార్టీ ముఖ్యం. పార్టీ క్రమశిక్షణను అనేకసార్లు రాజాసింగ్ ఉల్లంఘించినట్లు తెలిపింది. చివరకు ఈరోజు వారే రాజీనామా చేసారని పార్టీ ప్రకటించింది.

# బనకచర్లకు అనుమతులు ఇవ్వలేం

**ప్రాజెక్టుపై అనేక అభ్యంతరాలు ఉన్నాయి.. పర్యావరణ అనుమతులకు సీడబ్ల్యూసీని సంప్రదించండి**

**కేంద్ర పర్యావరణ నిపుణుల కమిటీ స్పష్టం**



**న్యూఢిల్లీ, జూన్ 30:** పోలవరం-బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వలేమని కేంద్ర పర్యావరణ నిపుణుల కమిటీ స్పష్టం చేసింది. ప్రాజెక్టుపై అనేక అభ్యంతరాలు వచ్చాయని, అనుమతులు ఇవ్వాలంటే గోదావరి వాటర్ డిస్ప్యూట్ ట్రైబ్యునల్ (జీడబ్ల్యూడీటీ) తీర్పును పరిశీలించాల్సి ఉందని తెలిపింది. పర్యావరణ అనుమతులకు సీడబ్ల్యూసీని సంప్రదించడం అత్యవసరమని కమిటీ అభిప్రాయపడింది. బనకచర్ల ప్రాజెక్టును ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేపట్టినట్లు ఏపీ ప్రభుత్వం ఇచ్చిన నివేదికను నిపుణుల కమిటీ పరిశీలించింది. అయితే, 1983లో గోదావరి ట్రైబ్యునల్ ఇచ్చిన తీర్పునకు విరుద్ధంగా ఈ ప్రాజెక్టు నిర్మిస్తున్నారని అభిప్రాయపడింది. ఈ ప్రాజెక్టులో నీటి నిల్వపై కేంద్రంతో అధ్యయనం, రెండు రాష్ట్రాలకు సంబంధించిన అంశాలకు అన్ని అనుమతులు, పర్యావరణ ప్రభావంపై అంచనా వేసిన తర్వాతే ప్రాజెక్టుకు పూర్తిస్థాయి అనుమతివ్వడానికి సాధ్యమవుతుందని నిపుణుల కమిటీ తేల్చి చెప్పింది. బనకచర్ల ప్రాజెక్ట్ కోసం ఆంధ్రప్రదేశ్ పంపిన ప్రతిపాదనలను తిప్పిపంపింది. బనకచర్ల ప్రాజెక్ట్ కు అనుమతులు ఇవ్వాలంటే సెంట్రల్ వాటర్ కమిషన్ (సీడబ్ల్యూసీ) పరిశీలించాల్సి ఉందని.. ఈ మేరకు సీడబ్ల్యూసీని అప్రోచ్ కావాలని ఏపీకి సూచించింది. సీడబ్ల్యూసీతో కలిసి ఫ్లడ్ వాటర్ అవేలబులిటి అస్సెస్ చేయాలని పేర్కొంది. అంతరాష్ట్ర జల వివాదానికి క్లియరెన్స్ తెచ్చుకోవాలని ఆంధ్రప్రదేశ్‌కు సూచించింది. కాగా, ఏపీ ప్రతిపాదించిన బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్రానికి చా లా ఫిర్యాదులు అందాయి. ఈ ప్రాజెక్టును మొదటి నుంచి తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకించింది. బనకచర్ల ప్రాజెక్ట్ వల్ల తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతోందని.. ప్రాజెక్టును ఆపాలని ఫిర్యాదు చేసింది. ఈ క్రమంలో బనకచర్ల ప్రాజెక్ట్ కోసం ఏపీ పంపిన ప్రతిపాదనలను కేంద్ర పర్యావరణ నిపుణుల కమిటీ పరిశీలించింది. ప్రాజెక్ట్‌పై అభ్యంతరాలు వ్యక్తం చేసిన కమిటీ.. అనుమతులు ఇవ్వడానికి తిరస్కరించింది. పర్యావరణ అనుమతులు ఇవ్వాలంటే గోదావరి ట్రిబ్యూనల్ తీర్పు పరిశీలించాల్సి ఉందని స్పష్టం చేసింది. అనుమతుల కోసం సీడబ్ల్యూసీని సంప్రదించడం తప్పనిసరని పేర్కొంది. ప్రాజెక్ట్ గోదావరి ట్రిబ్యునల్ తీర్పునకు వ్యతిరేకమంటూ అనేక ఫిర్యాదులు వచ్చాయని కమిటీ వెల్లడించింది.

# అమిత్ షా వ్యాఖ్యలు దురదృష్టకరం

**నక్సల్స్‌లో చర్చలు జరపాలంటే ప్రోత్సహించినట్లా**

**అమిత్ షా వ్యాఖ్యలపై మండిపడ్డ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్**



**హైదరాబాద్, జూన్ 30:** కాంగ్రెస్ పార్టీ గురించి కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తీవ్రంగా ఖండించారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ నక్సల్స్‌ను ప్రోత్సహిస్తుందని కేంద్ర మంత్రి చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఆపరేషన్ కగార్ విషయంలో నక్సల్స్‌తో చర్చలు జరపాలని కోరడం తప్పా అని ప్రశ్నించారు. దేశంపై దాడి చేసిన టెర్రరిస్ట్‌ల విషయంలో బీజేపీ ఎలాంటి ధోరణి వ్యవహరించిందో అంతా చూశారన్నారు. 'ట్రంప్ ఆదేశిస్తే.. టెర్రరిస్ట్‌ల విషయంలో వెనకడుగు వేసిన మీరా మమ్మల్ని విమర్శలు చేసేది' అంట్యూ ÷ర్ అయ్యారు. శాంతి భద్రతలు, దేశ రక్షణ విషయంలో కాంగ్రెస్ రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. పాకిస్తాన్‌తో యుద్ధం చేసి ట్రంప్ చెప్తే మధ్యలో ఆపేశారని దుయ్యబట్టారు. దేశ పౌరులు లెఫ్ట్ ఉద్యమంలో ఉంటే వారితో సీజ్గ్ ÷ర్ చేసి వారితో ఎందుకు చర్చలు జరపరని ప్రశ్నించారు. కేంద్రంలో ఫాసిస్ట్ మోడీ పాలనకు వ్యతిరేకంగా ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే తెలంగాణకు వస్తున్నారని తెలిపారు. జూలై 4నఎల్బీస్టేడియంలో జరిగే గ్రామస్థాయి అధ్యక్షుల సభలో ఖర్గే పాల్గొంటారని తెలిపారు. గ్రామ శాఖ అధ్యక్షులు నుంచి మండల, జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, అనుబంధ సంఘాలు రాష్ట్ర స్థాయి నేతల వరకు 25 వేల మంది ఈ సభలో పాల్గొంటారని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. కాగా.. ఎల్బీ స్టేడియంలో జులై 4న ఏర్పాటు చేయనున్న సభ ఏర్పాట్లను సోమవారంకాంగ్రెస్ నేతలు పరిశీలించారు. జూలై 4న ఎల్బీస్టేడియంలో నిర్వహించనున్న గ్రామస్థాయి అధ్యక్షుల సమ్మేళనం సభకు ఏఐసీసీ చీఫ్ ఖర్గే ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఈ సందర్భంగా సభ ఏర్పాట్లను పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిట శ్రీహరి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి తదితరులు పరిశీలించారు.

# అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేత

**సమాచార పౌర సంబంధాల శాఖది కీలక పాత్ర**

**ప్రత్యేక కమిషనర్ సి హెచ్ ప్రియాంక**



**హైదరాబాద్, జూన్ 30:** ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో సమాచార పౌర సంబంధాల శాఖ కీలక పాత్ర పోషిస్తుందని సమాచారశాఖ ప్రత్యేక కమిషనర్ సి హెచ్ ప్రియాంక అన్నారు. సమాచార శాఖ ప్రధాన కార్యాలయంలో పౌర సంబంధాల అధికారి గా విధులు నిర్వర్తిస్తున్న ముళ్ళపూడి శ్రీనివాస్ కుమార్ సోమవారం ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా హైదరాబాద్ రాష్ట్ర సమాచార శాఖ కార్యాలయంలో శ్రీనివాస్ కుమార్ ను కార్యాలయ అధికారులు, ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక కమిషనర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా నిలిచి ప్రభుత్వం చేపట్టిన ప్రతి కార్యక్రమాన్ని ప్రజలకు చేరవేసేందుకు సమాచార శాఖ అధికారులు నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. సమాచార శాఖ కార్యాలయంలో ముళ్ళపూడి శ్రీనివాస్ కుమార్ తమ విధులను అంకితభావంతో సమర్థవంతంగా నిర్వర్తించారని ప్రియాంక ప్రశంసించారు. ఉద్యోగ విరమణ మరొక కొత్త జీవితం అని అన్నారు. ఉద్యోగంలో ఉన్నప్పుడు వ్యక్తి గత జీవితాన్ని చాలా కోల్పోతామని, ఉద్యోగం విరమణ తర్వాత కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలన్నారు. అనంతరం శ్రీనివాస్ కుమార్ కుటుంబ సభ్యులను ప్రత్యేక కమిషనర్ పరిచయం చేసుకున్నారు. ముళ్ళపూడి శ్రీనివాస్ కుమార్ మాట్లాడుతూ తన 38 ఏండ్ల ఉద్యోగ జీవితం సంతృప్తిగా సాగిందన్నారు. అనేక పురస్కారాలు లభించాయన్నారు. చిత్తశుద్ధితో పని చేయడం వలన సమాచార శాఖ కు తాను చేసిన సేవల కంటే పొందినదే ఎక్కువ అని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జీ అదనపు సంచాలకులు డి.ఎస్.జగన్, సంయుక్త సంచాలకులు కె.వెంకట రమణ, వెంకటేశ్వరావు, ఉప సంచాలకులు మధుసూధన్, వై వెంకటేశ్వర్లు, ప్రసాద్, హష్మీ , సమాచార శాఖ అధికారులు , ఉద్యోగులు పాల్గొన్నారు.

# బనకచర్లపై కేంద్ర నిర్ణయం స్వాగతిస్తున్నాం

**బిఆర్ఎస్ పోరాట విజయమన్న హరీష్, కవిత**



**హైదరాబాద్, జూన్ 30:** పోలవరం-బనకచర్ల ప్రాజెక్టు విషయంలో కేంద్రం నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు మాజీ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. ఇది భారాస, తెలంగాణ ప్రజల పోరాట విజయమని అన్నారు. తెలంగాణ జలాలపై ఏపీ చేస్తున్న కుట్రలకు ఇదో చెంపపెట్టులాంటిదని వ్యాఖ్యానించారు. ప్రాజెక్టును పూర్తిస్థాయిలో నిలిపివేసేంత వరకు పోరాటం కొనసాగుతుందన్నారు. ఈ ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వలేమని కేంద్ర పర్యావరణ నిపుణుల కమిటీ స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. ప్రాజెక్టుపై అనేక అభ్యంతరాలు వచ్చాయని, అనుమతులు ఇవ్వాలంటే గోదావరి వాటర్ డిస్ప్యూట్ ట్రైబ్యునల్ (జీడబ్ల్యూడీటీ) తీర్పును పరిశీలించాల్సి ఉందని తెలిపింది. పర్యావరణ అనుమతులకు సీడబ్ల్యూసీని సంప్రదించడం అత్యవసరమని కమిటీ అభిప్రాయపడింది. పోలవరం-బనకచర్ల ప్రాజెక్టుకు కేంద్రం అనుమతి నిరాకరించడం హర్షణీయమని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఈ నిర్ణయం తెలంగాణ జాగృతి, భారాస సాధించిన విజయమన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఇకనైనా తెలంగాణ ప్రయోజనాల కోసం పని చేయాలన్నారు. ' బనకచర్లపై అపెక్స్ కౌన్సిల్ నిర్వహించాలని కేంద్రాన్ని డిమాండ్ చేయాలి. రాష్ట్రానికి 968 టీఎంసీలను ప్రాజెక్టుల వారీగా కేటాయించేలా కేంద్రంపై ఒత్తిడి చేయాలని కవిత డిమాండ్ చేశారు

# బీసీలంటేనే కాంగ్రెస్ పార్టీ

**సీఎం రెడ్డి అయితే.. అధ్యక్షుడు బీసీ .. బీజేపీ వంచించింది : పొన్నం**

**హైదరాబాద్, జూన్ 30:** బీజేపీ పార్టీ బీసీల వ్యతిరేకని మరోసారి నిరూపించుకుందని తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ముగ్గురు బీసీ ఎంపీలు ఉన్నా.. అలాగే అనేకమంది బీసీ సీనియర్ నేతలు ఉన్నా సరే.., అలాగే బీజేపీ అధ్యక్షుడు కావడానికి అన్ని అర్హతలు ఉన్నవారికి అధ్యక్ష పదవి ఇవ్వలేదని మండిపడ్డారు. గతంలో బీసీ ముఖ్యమంత్రి చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చి కనీసం సభాపక్ష నాయకుడుని కూడా బీసీలకు ఇవ్వలేదని ఆగ్రహించారు. తాజాగా మంత్రి బీసీల విషయమై స్పందిస్తూ.. బీసీల గురించి చర్చను లేవనెత్తారు. అంతే కాకుండా ఆయన బీజేపీ ఓ ఫ్యూడల్ పార్టీ అన్నారు. బీజేపీలో బీసీలకు ఎప్పుడూ న్యాయం జరగలేదు. బీజేపీ అధ్యక్ష పదవి కోసం ఒక బీసీ నాయకుడు నామినేషన్ వెయ్యనివ్వకుండా అడ్డుకొని నిరంకుశత్వంగా వ్యవహరించారని అన్నారు. బీజేపీలో బీసీలకు అన్యాయం జరుగుతుందని మీ పార్టీ నాయకులే వాపోతున్నారు.. దీనికి బీజేపీ అధిష్టానం ఏం సమాధానం చెప్తుందని ప్రశ్నించారు. ఇకపోతే, సామాజిక న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యమన్నారు. బీసీల ఛాంపియన్ కాంగ్రెస్ పార్టీ.. ముఖ్యమంత్రి రెడ్డి ఉంటే, టీపీసీసీ అధ్యక్షుడిని బీసీని చేసుకున్నా మన్నారు. మేము ఒకవైపు కులగణన చేసుకొని బీసీలకు రాజకీయ, విద్య, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు చేస్తూ శాసన సభలో చట్టం చేసుకొని సామాజిక న్యాయం కోసం ముందుకుపోతుంటే.. బీజేపీ మరోసారి బీసీల గొంతు కోసిందని ఎద్దేవా చేశారు. దేశ వ్యాప్తంగా రాహుల్ గాంధీ బీసీల కోసం నినాదాన్ని ఎత్తుకున్నారన్నారు. తెలంగాణలో దేశ వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ లకు న్యాయం జరిగేది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అంటూ తెలియచేశారు. గతంలో బీజేపీ అధ్యక్షుడు బీసీ నేత బండి సంజయ్ ఉంటే ఎన్నికల సమయంలో ఆయనను తొలగించి కిషన్ రెడ్డిని అధ్యక్షుడిని చేసారని గుర్తు చేశారు.

**ఉచిత బస్సు పొందిన 191 కోట్ల మంది మహిళలు**


హైదరాబాద్ నగరంలో కొత్తకాలనీలు పెరుగుతున్నాయని, అందుకు అనుగుణంగా కొత్త రూట్లలో ప్రయాణికుల సౌకర్యాలు పెంచేలా ఆర్టీసీ బస్సులు నడిపిస్తున్నామని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. డిమాండ్‌కు అనుగుణంగా సర్వీసులు నడిపేందుకు ఆర్టీసి సిద్దంగా ఉందన్నారు. ఒకే రూట్‌లో వెళ్లే వారుంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని, వారికి ప్రత్యేక బస్సులు వేస్తామని హామీ ఇచ్చారు. ఆర్టీసీలో ఇప్పటి వరకు 191 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారని, వారి ప్రయాణం విలువ రూ.6,300 కోట్లు ఉంటుందని మంత్రి తెలిపారు. ముషీరాబాద్‌లో పదవీవిరమణ పొందుతున్న 14 మంది ఆర్టీసీ ఉద్యోగులకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. వారి సేవల్ని కొనియాడారు. అంతకుముందు అధునాతన టెక్నాలజీ ద్వారా ఆర్టీసీ అమలు చేస్తోన్న డిజిటల్ పేమెంట్స్ అమలును మంత్రి పొన్నం పరిశీలించారు. రవాణా శాఖ చెక్‌పోస్టుల మూసివేత అంశం కేంద్రం ప్రతిపాదనలో ఉందని, దానిపై నిర్ణయం తీసుకోవాల్సి ఉందని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం ఈవీ పాలసీ తీసుకొచ్చిందని, రిజిస్ట్రేషన్ ప్రాసెస్‌లో మార్పులు తీసుకొస్తున్నామని తెలిపారు. ఆటోమెటిక్ డ్రైవింగ్ టెస్టులు సాంకేతికంగా అమలు చేసేలా మార్పులు చేస్తున్నామని చెప్పారు. ఆర్టీసీలో అనేక సంస్కరణలు, ఆర్టీసీ ఉద్యోగులకు సంక్షేమ కార్యక్రమాలు చేస్తూ పాత బకాయిలు చెల్లిస్తూ, నూతన నియామకాలు చేపట్టామని, కొత్త బస్సులు కొనుగోలు చేస్తున్నామని వివరించారు.

# సున్నం చెరువులో ఆక్రమణల తొలగింపు

**హైదరాబాద్, జూన్ 26:** హైదరాబాద్ నగర పరిధి మాదాపూర్‌లోని సున్నం చెరువులో ఆక్రమణలను హైడ్రా తొలగించింది. 32 ఎకరాల విస్తీర్ణంలోని సున్నం చెరువులో భారీగా ఆక్రమణలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఎఫ్‌టీఎల్ పరిధిలో అక్రమంగా నిర్మించిన గుడిసెలను కూల్చేశారు. చెరువు సమీపంలో అక్రమంగా వేసిన బోరు మోటార్లను తొలగించారు. ఇక్కడ ఏళ్ల తరబడి అక్రమ నీటి వ్యాపారం సాగుతోంది. చెరువు పరిధిలోని భూగర్భ జలాలను వినియోగించొద్దని హైడ్రా సూచించింది. అక్రమంగా నీటిని తరలిస్తున్న పలు వాటర్ ట్యాంకర్లను సీజ్ చేసింది. రూ.10 కోట్లతో సున్నం చెరువును హైడ్రా అభివృద్ధి చేస్తోంది.



# 17న రైల్ రోకో పోస్టర్ ఆవిష్కరణ




**హైదరాబాద్,జూన్ 30 :** సోమవారం తన నివాసంలో సింగరేణి జాగృతి రూపొందించిన రైల్ రోకో పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. బిసి రిజర్వేషన్ల సాధన కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచేందుకే తెలంగాణ జాగృతి, యునైటెడ్ ఫూలే ఫ్రంట్ ఆధ్వర్యంలో జూలై 17న రైల్ రోకోకు పిలుపునిచ్చామన్నారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించిన రైల్ రోకో చేసి తీరుతామని తెలిపారు. రైల్ రోకోకు సింగరేణి జాగృతి సంపూర్ణ మద్దతు ప్రకటించిందని వెల్లడించారు. బిసిల రిజర్వేషన్ల పెంపు, రైల్ రోకో అంశాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు. జూలై 16, 17, 18 తేదీల్లో ఎవరూ ప్రయాణాలు పెట్టుకోవద్దని ఎంఎల్‌సి కవిత మరోసారి విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి సింగరేణి సంస్థలో ఇంటర్నల్ సర్వేయర్ నోటిఫికేషన్ ఇవ్వలేదని, ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం వెంటనే స్పందించి సర్వేయర్ కోర్సు పూర్తి చేసిన వారి కోసం నోటిఫికేషన్ ఇవ్వాలన్నారు.

# సిఎస్ నేతృత్వంలో సహాయక చర్యల కమిటీ

**నేడు ఘటనా స్థలానికి సిఎం**



**హైదరాబాద్,జూన్ 30:** సంగారెడ్డి జిల్లా పాశమైలారం పారిశ్రామిక వాడలో జరిగిన ఘోర ప్రమాద ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎప్పటికప్పుడు ఆరా తీసారు. సంఘటనా స్థలాన్ని మంగళవారం సందర్శించనున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు నేతృత్వంలో సహాయకచర్యల పర్యవేక్షణ కమిటీని ఏర్పాటు చేశారు. కమిటీలో సభ్యులుగా డీఆర్ఎఫ్ స్పెషల్ సీఎస్, కార్మిక శాఖ సీఎస్‌ను నియమించారు. ఈ తరహా ఘటనలు పునరావృతం కాకుండా చేపట్టాల్సిన చర్యలను కమిటీ సిఫార్సు చేయనుంది. మరోవైపు క్షేత్రస్థాయిలో జరుగుతున్న సహాయక చర్యలపై ఎప్పటికప్పుడు సీఎం ఆరాతీస్తున్నారు. తాజా పరిస్థితులను మంత్రులు దామోదర రాజనర్సింహ, వివేక్‌లను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదంలో చిక్కుకున్న వారిని కాపాడేందుకు సహాయక చర్యలు ముమ్మరం చేయాలన్నారు. ప్రమాదంలో మృతి చెందిన కార్మికుల కుటుంబాలను ఆదుకునేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని రేవంత్‌రెడ్డి ఆదేశించారు. మంగళవారం ఉదయం 10గంటలకు ఘటనాస్థలికి సీఎం వెళ్లనున్నారు.

నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY



# వైద్యో నారాయణో హరిః

## నేడు జాతీయ వైద్యుల దినోత్సవం



**న్యూఢిల్లీ, జూన్ 30 :** వైద్యో నారాయణో హరిః అన్నది ఆర్యోక్తి. వైద్యుడు సాక్షాత్తు శ్రీమన్నారాయణుడితో సమానం. ఎందుకంటే ప్రాణాపాయం నుంచి మనలను గట్టెక్కించేది అతడే గనుక. మనం భూమి మీద రావడానికి ముందే డాక్టర్ సహాయం అవసరమవుతుంది. మనం పుట్టి, పెరిగి పెద్దయ్యాక కూడా వైద్యుని సహకారం ఖచ్చితంగా ఉంటుంది. అందుకే వైద్యోనారాయణ హరి అని అంటుంటారు పెద్దలు.. మనకు ఏ చిన్న రోగమొచ్చినా దాన్ని చిటికెలో నయం చేసే ఆపద్బాంధవుడు వైద్యుడే. మనలో ఎవరికైనా ప్రాణాపాయం కలిగినప్పుడు మన ప్రాణాల్ని కాపాడేందుకు శాయశక్తులా కాపాడేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తారు. అంతేకాదు మనలోని మానసిక స్థితిని బట్టి, మన ప్రవర్తనకు తగ్గట్టు వ్యవహరిస్తారు. మనకు ఎలాంటి బాధ కలగకుండా మనకు చికిత్స చేసేందుకు ప్రయత్నం చేస్తారు. మనం వ్యాధి నుండి త్వరగా కోలుకునేలా చేస్తారు. ఒకవేళ మనం వ్యాధి నుండి బయటపడలేని స్థితిలో ఉంటే, మిగిలిన జీవితాన్ని హాయిగా గడిపేందుకు వారి వంతు ప్రయత్నం చేస్తారు. ఇంతటి గొప్ప యోధులని గుర్తు చేసుకునేందుకే డాక్టర్స్ డే జరుపుకుంటారు. అయితే ఈ వైద్య దినోత్సవాన్ని డాక్టర్ బిధన్ చంద్ర రాయ్ జయంతి రోజునే జరుపుకుంటారు. పశ్చిమ బెంగాల్‌కు చెందిన మాజీ ముఖ్యమంత్రి, డాక్టర్ బిధన్ చంద్ర రాయ్‌ను స్మరించుకునేందుకు జులై 1వ తేదీన జాతీయ వైద్యుల దినోత్సవంగా జరుపుకోవాలని, 1991 సంవత్సరంలో కేంద్రం నిర్ణయించింది. ఆయన ఒక గొప్ప వైద్యుడు, విద్యావేత్త, స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న సమర యోధుడు. శాసన ఉల్లంఘన ఉద్యమంలో కూడా ఆయన కీలక పాత్ర పోషించారు. డాక్టర్ బిదన్ చంద్ర రాయ్, పశ్చిమ బెంగాల్‌కు రెండో ముఖ్యమంత్రిగా కూడా పని చేశారు. వైద్య రంగంలో ఎన్ని మార్పులకు శ్రీకారం చుట్టారు. తన జీవితాన్ని వైద్యరంగానికి అంకితమిచ్చారు. జులై ఒకటో తేదీన ఆయన జన్మించారు.. అయితే అదే రోజున ఆయన మరణించడం విశేషం. అందుకే మనదేశంలో ఆయన జ్ఞాపకార్థం జాతీయ వైద్యుల దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఆయన వైద్య రంగంలోనే కాదు, రాజకీయాల్లో చాలా కీలక పాత్ర పోషించారు. 1947 సంవత్సరంలో ఉత్తరప్రదేశ్ గవర్నర్ గా కూడా పని చేశారు. 1948 సంవత్సరంలో జనవరి 23వ తేదీన పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. సామాన్య ప్రజలకు సైతం వైద్యం అందుబాటులో ఉండేందుకు ఆయన ఎంతగానో కృషి చేశారు. కలకత్తాలో అనేక మెడికల్ కళాశాల లను ఏర్పాటు చేశారు. అంతేకాదు తను కలకత్తా కార్పొరేషన్ మేయర్ గా ఉన్న సమయంలో ఉచిత విద్య, ఉచిత వైద్య సేవలు, మంచి రోడ్లు, విద్యుత్ దీపాలు, నీటి సరఫరా సక్రమంగా జరిగేలా చూశారు. బెంగాల్ సిఎం అయ్యాక లా అండ్ ఆర్డర్ పై కూడా పూర్తిగా పట్టు సాధించారు. 1961లో తన ఇంటిని కూడా పేద ప్రజల కోసం విరాళంగా ఇచ్చేశారు. అదే ఏడాది అంటే 1961 ఫిబ్రవరి 4వ తేదీన భారత ప్రభుత్వం ఆయనకు భారతరత్న అవార్డును ప్రకటించింది.

## సంపాదకీయం



# స్వామినాథన్ సిఫార్సులపై నిర్లక్ష్యం!

దేశంలో ఉత్పత్తికి సంబంధించిన అన్ని సరకులకు, సామగ్రికి లాభసాటి ధరలను నిర్ణయించి అమ్ముకొనే స్వేచ్ఛ వాటి ఉత్పత్తిదారులకు వుండగా, ఒక్క వ్యవసాయ ఉత్పత్తుల విషయంలోనే రైతుకు అటువంటి స్వేచ్ఛ లేకపోడం దారుణం. అన్నదాతలు చేసుకున్న పాపామో ఏమో కానీ మద్దతు ధరల కోసం ఏటా ఎదురుచూపులే. అన్యాయంగా రైతుల శ్రమ మీద దళారులు బాగు పడుతున్నారు. పంటలు పండించిన రైతులు మాత్రం రోజురోజుకీ కుంగిపోతున్నారు. ఈ దుస్థితి తొలగా లంటే స్వామినాథన్ కమిషన్ సిఫారసు చేసిన విధంగా అసలు ఖర్చుకి రైతు ఇంటిల్లిపాది చేసే శ్రమ విలువ ను కూడా చేర్చి ఆ మొత్తానికి ఒకటిన్నర రెట్లు మద్దతు ధరగా నిర్ణయించవలసి వుంది. రైతు కోసం ఏదైనా చేస్తామంటారు గాని, స్వామినాథన్ కమిషన్ సిఫారసు యధాతథంగా ఇంత వరకు అమలు చేయలేక పోతున్నారు.కేంద్ర ప్రభుత్వం తీసుకుని వచ్చిన సాగుచట్టాలను రద్దు అయ్యాయి. కానీ రైతులకు ఇచ్చిన హామీలను మాత్రం అమలు చేయడం లేదు. వ్యవసాయాన్ని ఆదాయం వచ్చేలా తీర్చిదిద్దుతామన్న హామీ మేరకు నిర్ణయాలు తీసుకోవడం లేదు. మోడీ అధికారంలోకి వచ్చి 11 ఏళ్లు దాటాయి. సాగుచట్టాలను రద్దు చేయాలని ఉద్యమిస్తే ,ఉద్యమ ఉధృతికి తాళలేక చివరికి వాటిని ఉపసంహరించుకొంటున్నట్టు మోడీ ప్రకటించారు. ప్రధాని మోడీ దేశానికి క్షమాపణలు చెప్పుకొన్నారు. ఏడాదిపాటు రైతులు ఉద్యమించడం వల్ల ఎందరో బలయ్యారు. దీనిపై కించిత్తు కూడా విచారం వ్యక్తం కాలేదు. ఈ సందర్భంగా మొత్తం 23 పంటలకు మద్దతు ధరల హామీ ఇస్తూ చట్టాన్ని చేయాలన్న అన్నదాతల అసలు డిమాండ్ ఇంత వరకు నెరవేరలేదు. దీనిపై చర్చలు జరిపి చట్టాన్ని తెస్తామని ఇచ్చిన హామీని ప్రధాని మోడీ ప్రభుత్వం మరిచిపోయింది. ఇతర అ బహుళజాతి కంపెనీలకూ ఎర్రతివాచీలు పరుస్తున్న ప్రభుత్వాలు రైతులను అనుత్పాదక రంగాలుగా చూస్తున్న తీరు దారుణం కాక మరోటి కాదు. నిజానికి కంపెనీలకు మించిన ఆదాయాన్ని, ఉద్యోగ కల్పనను వ్యవసాయరంగమే కల్పిస్తోంది. వ్యవసాయానికి పెద్దపీట వేసివుంటే ఈ రంగం దేశ ఆర్థిక పురోగతిలో కీలకం అయ్యేది. అనేక కంపెనీలకు ఇస్తున్న రాయితీల మాదిరి వ్యవసాయా నికి కూడా రాయితీలు ఇచ్చి పంటల ఉత్పత్తిని సవాల్‌గా తీసుకోవాలి.. సేంద్రియ వ్యవసాయానికి చేయూతను ఇవ్వాలి. అలాగే దేశంలో ఉన్న వ్యవసాయభూముల్లో ఎక్కడెక్కడ ఏ పంట పండుతుందో తెలుసు కనుక అందుకు అనుగుణంగా పంటల విధానం తీసుకుని రావాలి. అయితే రైతులను ఓటు బ్యాంకుగా చూడడం అలవాటు చేసుకున్న పాలకులు వారిని దేశంలో ఆర్థికరంగంలో కీలకమైన వ్యక్తులుగా చూడడం లేదు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు పెట్టి యువతను ప్రోత్సహించడం ద్వారా నిరుద్యోగ సమస్యకు చెక్ పెట్టవచ్చు. కానీ అలా జరగడం లేదు. సస్యవిప్లవానికి నాంది పలికేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలకు పూనుకోవాల్సిన తరుణంలో వారి జీవితాలతో చెలగాటమాడుతున్నారు. దేశీయంగా వ్యవసాయ పురోభివృద్ధికి పాటుపడడం లేదని వ్యవసాయరంగ నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. అలా చేయడం వల్ల వ్యవసాయం రంగం అతిపెద్ద ఉత్పాదక రంగంగా మారగలదని అన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు పెంచితే మంచిదని అంటున్నారు. అయితే అలాంటిదేమీ లేకపోగా కంటితుడుపు చర్యలతో కాలం నెట్టు కొస్తున్నారు. దేశంలోని రైతుల అందరి ఆదాయాన్ని రెట్టింపు చేస్తానని ప్రధాని మోడీ చేసిన వాగ్దానం మరచిపోయారు. సంస్థాగత రుణాలు అందుబాటులో లేక, ప్రైవేటు వడ్డీ వ్యాపారుల దయాదాక్షిణ్యాల మీద ఆధార పడుతున్నందున రైతులు సాగు మీద సంపాదిస్తున్న దానికి, తీర్చవలసిన అప్పుకి లంకె కుదరడం లేదు. వ్యవసాయ ఆదాయానికి మించి అప్పులు పేరుకుపోడంతో వున్న ఎకరా, అర ఎకరా భూమిని అమ్ముకొని కౌలు రైతులుగానో, వ్యవసాయ కార్మికులుగానో మారి పోతున్న రైతులు దేశంలో ఎంతో మంది వున్నారు. ఆడపిల్ల పెళ్ళి చేయలేక ఉరి తాడును ఆశ్రయిస్తున్న వారున్నారు. రైతులకు ఇంత చేశాం, అంత చేశాం అని చెప్పుకొనే కేంద్ర ప్రభుత్వం 2020 ఆగస్టు నుంచి 2021 డిసెంబర్ వరకు దాదాపు ఏడాదిన్నర కాలం ఢిల్లీ సరిహద్దుల్లో జరిగిన చరిత్రాత్మకమైన రైతు ఉద్యమం వల్ల రైతులకు గట్టిగా చేసిందేమీ లేదు. మూడు నల్ల చట్టాలను వారి ముందు ఉరి తాళ్ళ మాదిరిగా వేలాడ దీసి రెచ్చగొట్టి ఉద్యమంలోకి లాగిన తీరును దేశం ఇంకా మరచిపోలేదు. ఈ క్రమంలో మద్దతు ధరలు మరింతగా పెరగాలి. వ్యయసాయానికి ప్రధాన్యం ఇవ్వాలి. వారికి కావాలసిన వసతులను సమకూర్చి దేశంలో దీనిని అగ్రగామిగా నిలబెట్టాలి. అంతేకా కుండా... ఆదాయవనరుగా తీర్చిదిద్ది నిరుద్యోగాన్ని నిర్మూలించేలా చేయాలి. వ్యవసాయ అనుబంధ రంగాలను మరింతగా ప్రోత్సహించాలి. అప్పుడే వ్యవసాయం బతికిబట్ట కలదు. తాజాగా చెరుకుకే కాకుండా మిగతా పంటలకు కూడా మద్దతు ధరలను పెంచాలి. వ్యవసాయానుబంధ రంగాల్లో పరిశ్రమలను ప్రోత్సహించి ఉపాధికి బాటవేయాలి. అలాగే ఈ రంగాలకు విరివిగా తక్కువ వడ్డీలకేరుణాలు ఇవ్వాలి. అప్పుడే వ్యవసాయరంగం కూడా పురోగించగలదు. నిరుద్యోగ సమస్యా తీరగలదు. దేశీయంగా వాణిజ్య పంటలకు ఎగుమతి ప్రోత్సాహకాలను కూడా అందించగలగాలి. బహుముఖంగా అభివృద్ధి చేస్తేనే అటు వ్యవసాయం పురోగమించగలదు. ఇటు నిరుద్యోగం మాసిపోగలదు.



# రైతులందరికీ కిసాన్ పథకం

### ఆత్మహత్యల నిరోధనానికి చర్యలు

**న్యూఢిల్లీ, జూన్ 30:** దేశంలో 90 కోట్లకు మించి రైతు కుటుంబాలు వున్నట్లుగా ఓ అంచనా ఉంది. ప్రధాని కిసాన్ పథకం కింద ఏడాదికి మూడు సమాన వాయిదాల్లో రూ. 6000 నగదు ఇచ్చే పథకం అమలు చేస్తున్నారు. అయితే కేవలం 10.74 కోట్ల కుటుంబాలకే ఇది అందుతున్నట్లుగా తెలుస్తోంది. అంటే కేవలం 10 శాతం రైతు కుటుంబాలే ఈ కనీస లబ్ధిని పొందుతున్నాయి. 2016లో ప్రారంభించిన ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పథకం పరిమిత సంఖ్యలోని రైతులకే వర్తిస్తున్నది. రైతుల కోసం ఉద్దేశించిన 17 పథకాలకు 202021 ఆర్థిక సంవత్సరంలో రూ. 17,540 కోట్లు కేటాయించగా, అందులో రూ. 5,787 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. అంటే మొత్తం బడ్జెట్ కేటాయింపులో 33శాతం మాత్రమే ఖర్చు అయింది. ఇందులో మూడు పథకాల కింద ఒక్క రూపాయి కూడా ఖర్చు కాలేదని సమాచారం. రైతు సంక్షేమం కోసం ఆచరణలో ఇంత తక్కువ స్థాయి కృషి జరుగుతున్నప్పుడు వారి ఆదాయం ఏ విధంగా రెట్టింపు అవుతుందో అర్థం కాని విషయం. 2019లో దేశ వ్యాప్తంగా కనీసం 5,957 మంది రైతులు ఆత్మహత్య చేసుకొన్నట్టు గణాంకాలు చెబుతున్నాయి. రోజుకి సగటున 16 మంది రైతులు ప్రాణత్యాగం చేస్తున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో కేంద్రంలో ఎన్‌డిఎ ప్రభుత్వం వచ్చిన తర్వాత 2014 నుంచి 2020 వరకు గల ఆరు సంవత్సరాల్లో రైతు ఆత్మహత్యలు అత్యధికంగా జరిగినట్టు వెల్లడైంది.దీనిపై కారాణాలు వెతికి ఆత్మహత్యలను నిర్మూలించే చర్యలకు ఉపక్రమించడం లేదు. దీంతో వ్యవసాయంలో కాలం కలసిరాకనో..పంటలు పండినా మద్దతుధరలు లేకనో..చేసిన అప్పులు తీర్చలేక రైతులు బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. వీటిపై తక్షణం దృష్టి సారించాల్సి ఉంది.

# నేటి నుంచి పెరిగిన రైల్వే ఛార్జీల అమలు

### తత్కాల్ బుకింగ్‌కు ఆధార్ తప్పనిసరి



**న్యూఢిల్లీ, జూన్ 30:** కొత్త రైల్వే ఛార్జీలు, టికెట్‌బుకింగ్‌లో నిబంధనల అమలుపై రైల్వేబోర్డు కీలక ఆదేశాలు జారీ చేసింది. సోమవారం అర్ధరాత్రి నుంచి కొత్త రైల్వే ఛార్జీలు, టికెట్ బుకింగ్‌లు అమలులోకి వస్తాయని తెలిపింది. జూలై 1నుంచి ఈ మార్పులు అమలు కానున్నాయని ఇప్పటికే ప్రకటించింది. తత్కాల్ టికెట్ల బుకింగ్‌కు ఆధార్‌ను తప్పనిసరి చేసిన రైల్వేశాఖ.. జులై 1 నుంచి అమలులోకి తీసుకుని రావాలంటూ అన్ని జోన్‌ల మేనేజర్లకు సర్క్యులర్ జారీ చేసింది. దీంతో అర్ధరాత్రి 12గంటల నుంచి పెంచిన రైల్వే ఛార్జీలు అమలులోకి రానున్నాయి. సెకండ్ క్లాస్ ఆర్డినరీకి 500కి.మీ వరకు సాధారణ ఛార్జీలే ఉండనున్నాయి. 501 కి.మీ నుంచి 1500 కి.మీ వరకు టికెట్‌పై రూ.5; 201 కి.మీ నుంచి 2500 కి.మీ వరకు టికెట్‌పై రూ.10; 2501 నుంచి 3వేల కి.మీ వరకు టికెట్‌పై రూ.15 చొప్పున పెంచారు. ఆర్డినరీ స్లీపర్ క్లాస్, ఫస్ట్ క్లాస్ ఆర్డినరీ టికెట్లపై కి.మీకు అరపైసా చొప్పున పెంచగా.. మెయిల్/ఎక్స్‌ప్రెస్ (నాన్ ఏసీ) రైళ్లలో టికెట్లపై నాన్ ఏసీ ఫస్ట్, సెకండ్ క్లాస్, స్లీపర్ క్లాస్ టికెట్లపై కి.మీకు ఒక పైసా చొప్పున పెంచారు. అలాగే, అన్ని రకాల రైళ్లలో ఏసీ అన్ని తరగతులకు కి.మీకు 2పైసలు చొప్పున పెంచుతున్నట్లు రైల్వేశాఖ తెలిపింది. రిజర్వేషన్ ఛార్జ్, సూపర్‌ఫాస్ట్ సర్‌ఛార్జీల్లో మాత్రం మార్పు ఉండదని స్పష్టం చేసింది. ఇప్పటికే రిజర్వేషన్ చేసిన టికెట్లకు పెంచిన ఛార్జీలు అమలు కావని తెలిపింది.

# మరోమారు ప్రధాని మోడీ విదేశీ యానం


### బ్రెజిల్‌లో బ్రిక్స్ సదస్సుకు హాజరు

### 2 నుంచి ఘనా తదితర దేశాల్లో పర్యటన ఖరారు




**న్యూఢిల్లీ,జూన్ 30 :** ప్రధాని నరేంద్ర మోడీ ఎనిమిది రోజుల పాటు ఐదు దేశాల్లో పర్యటించనున్నారు. జులై 2 నుంచి ఘనా, ట్రినిడాడ్ అండ్ టొబాగో, అర్జెంటీనా, బ్రెజిల్, నమీబియాల్లో ఆయన పర్యటిస్తారని కేంద్ర విదేశాంగ శాఖలోని ఆర్థిక సంబంధాల కార్యదర్శి వెల్లడించారు. ఐదు దేశాల పర్యటనలో భాగంగా తొలుత జూలై 2, 3 తేదీల్లో ఘనాలో పర్యటిస్తారని తెలిపారు. బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశాల్లో పాల్గొనేందుకు బ్రెజిల్ వెళ్తున్న ప్రధాని.. ఈ నేపథ్యంలో గ్లోబల్ సౌత్‌లోని పలు కీలక దేశాలతో భారత్ సంబంధాలను విస్తరించడమే లక్ష్యంగా తన పర్యటన కొనసాగించనున్నారు. దీంతో గత 11 ఏళ్లలో మోదీ అత్యంత సుదీర్ఘమైన దౌత్య పర్యటనల్లో ఇదీ ఒకటి కానుంది. ఈ సందర్భంగా ఘనా అధ్యక్షుడితో ప్రధాని మోదీ ద్వైపాక్షిక చర్చలు జరుపుతారన్నారు. ఇరు దేశాల ద్వైపాక్షిక భాగస్వామ్యాన్ని సమీక్షించి.. ఆర్థిక, ఇంధన, రక్షణ సహకారంపై భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు ఉన్న అవకాశాలపై నేతలిద్దరూ చర్చించే అవకాశం ఉన్నట్లు తెలిపారు. జులై 9 వరకు కొనసాగే ఎనిమిది రోజుల పర్యటనలో ప్రధాని రెండు ఖండాలను కవర్ చేయనున్నారు. మోదీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఒకేసారి ఐదు దేశాల్లో పర్యటించడం ఇది రెండోసారి. 2016లో ఆయన అమెరికా, మెక్సికో, స్విట్జర్లాండ్, ఆఎ÷-గానిస్థాన్, ఖతార్‌లో ఒకేసారి పర్యటించారు. అలాగే, 2015 జులైలో ఆయన ఎనిమిది రోజుల పాటు ఆరు దేశాల్లో పర్యటించారు. ఆ సమయంలో రష్యాతో పాటు మధ్య ఆసియా దేశాల్లో మోదీ పర్యటన కొనసాగింది. ఇకపోతే.. ఈసారి జరగనున్న సుదీర్ఘ పర్యటనలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ తొలుత జులై 2, 3 తేదీల్లో ఘనాలో పర్యటిస్తారు. దాదాపు మూడు దశాబ్దాల తర్వాత ఘనాలో భారత ప్రధాని పర్యటించడం ఇదే ప్రథమం. ఈ పర్యటన సందర్భంగా మోదీ.. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక భాగస్వామ్యాన్ని సమీక్షించనున్నారు. ఆర్థిక, ఇంధన, రక్షణ సహకారం తదితర అంశాలపై ఆ దేశాధ్యక్షుడితో చర్చిస్తారని విదేశాంగ శాఖ తెలిపింది. అనంతరం ప్రధాని ట్రినిడాడ్ అండ్ టొబాగొలలో జులై 3, 4 తేదీల్లో పర్యటించనున్నారు. 1999 తర్వాత ఈ దేశంలో భారత ప్రధాని పర్యటించడం ఇదే తొలిసారి. అనంతరం జులై 4న అ÷-జగ్గ÷ంటీనాకు వెళ్లనున్న ప్రధాని మోదీ.. 5వ తేదీ వరకు అక్కడే పర్యటిస్తారు. రక్షణ, వ్యవసాయం, మైనింగ్, చమురు, గ్యాస్, పునరుత్పాదక ఇంధనం, వాణిజ్యం, పెట్టుబడులు వంటి కీలక రంగాల్లో ఇరు దేశాల భాగస్వామ్యాన్ని మరింత పెంపొందించే అంశంపై అర్జెంటీనా అధ్యక్షుడు జేవియర్ మిలేతో విస్తృత చర్చలు జరుపుతారు. ప్రధాని ద్వైపాక్షిక పర్యటన భారత్, అ÷-జగ్గ÷ంటీనా మధ్య బహుముఖ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింతగా బలోపేతం చేస్తుందని విదేశాంగ శాఖ ఓ ప్రకటనలో పేర్కొంది. అనంతరం బ్రెజిల్‌లో 5నుంచి 8వ తేదీ వరకు ప్రధాని మోదీ పర్యటిస్తారు. బ్రెజిల్‌లోని రియో వేదికగా జరగనున్న 17వ బ్రిక్స్ సదస్సులో పాల్గొని ప్రపంచంలో పలు అంశాలపై అభిప్రాయాలను పంచుకోనున్నారు. ప్రపంచ పాలనా సంస్కరణలు, శాంతి భద్రతలు, కృత్రిమ మేధస్సును బాధ్యతాయుతంగా ఉపయోగించడం, వాతావరణం, ప్రపంచ ఆరోగ్యం, ఆర్థిక అంశాలతో పాటు పలు కీలక అంశాలను ప్రస్తావించే వకాశం ఉంది. అలాగే, ఈ సదస్సు నేపథ్యంలోనే పలువురు దేశాధినేతలతో ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహించే అవకాశం ఉంది. అనంతరం 9న నమీబియాకు వెళ్లి.. ద్వైపాక్షిక చర్చలు జరపనున్నారు. నమీబియా పార్లమెంటులోనూ ప్రధాని ప్రసంగించే అవకాశం ఉన్నట్లు సమాచారం.

ప్రభాత
నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
మంగళవారం 1 జూలై 2025
హైదరాబాద్







# దైవం డాక్టర్ రూపేణా!

**వైద్యులను కనిపించే దేవుళ్లు అంటారు**

**నేడు 'జాతీయ వైద్యుల దినోత్సవం'**

"కన్ను తెరిస్తే జననం.. కన్నుమూస్తే మరణం.. రెప్పపాటే ఈ జీవితం.." అంటారు పెద్దలు.!అయినా.. మనిషి ఆయుష్షు వందేండ్లుగా నిర్ణయిస్తే.. పుట్టక మొదలు చనిపోయేవరకు మనిషి ఎదుర్కొనే మానసిక, శారీరక ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు.'దినదిన గండం నూరేళ్ళు ఆయుష్షు..' గా..ఆ ప్రాణాలను కాపాడేది మాత్రం వైద్యం.. అందుకే వైద్యులను.'కనిపించే దేవుళ్లుగా భావిస్తూ..'వైద్యోనారాయణో హరి..' కీర్తిస్తుంటారు.! అలాంటి 'దేవుడి లాంటి డాక్టర్ ను గుర్తుచేసుకునేందుకు ప్రతీ యేటా 'జూలై-1'న ..'జాతీయ వైద్యుల దినోత్సవం'ను జరుపుకుంటారు. అందుకే వైద్యం చేసేవారిని సాక్షాత్తు నారాయణుడితో పోలుస్తారు. ప్రాణ దాతగా గౌరవిస్తారు. మృత్యుఒడిలోకి చేరే వారికి సైతం వైద్యులు ప్రాణం పోస్తారు. ఆధునిక వైద్యశాస్త్రంలో జరుగుతున్న నూతన ఆవిష్కరణలతో వైద్యులు ఎన్నో అద్భుతాలు చేస్తున్నారు. వైద్యం వ్యాపారమయంగా మారిపోయిన ఈ రోజుల్లో కూడా ఆదర్శప్రాయమైన డాక్టర్లు ఉన్నారు. నేడు 'జాతీయ వైద్యుల దినోత్సవం' సందర్భంగా..'నేటి సాక్షి' అందిస్తోన్న ప్రత్యేక కథనం.!


- నేటి సాక్షి, కోరుట్ల (రాధారపు నర్సయ్య):

## డాక్టర్ బీసీ రాయ్ గౌరవార్థం



జూలై 1న 'జాతీయ వైద్యుల దినోత్సవం'గా జరుపుకుంటారు. 'ఈ-డాక్టర్స్-డే' మొదట 1991లో నిర్వహించారు. అప్పటి నుంచి యేటా జాతీయ వైద్యుల దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. పశ్చిమ బెంగాల్ రెండో ముఖ్యమంత్రిగా పనిచేసిన ప్రసిద్ధ వైద్యుడు డాక్టర్ బిధన్ చంద్రరాయ్‌కు గౌరవం ఇచ్చేందుకు ఈ ప్రత్యేక దినోత్సవాన్ని జూలై 1న జరుపుకుంటారు. ఆయన 1 జూలై, 1882న జన్మించి, 1 జూలై 1962న మ-రణించారు. బీసీ రాయ్ వైద్య రంగంలో అనేక సంస్కరణలు చేపట్టి 1943లో మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు అధ్యక్షుడిగా వ్యవహరించారు. వైద్యుల లక్షణం, నిబద్ధత, త్యాగనిరతి అనే పదాలకు ఆయన నిలువెత్తు నిదర్శనం. ప్రభుత్వం ఆయన అందించిన సేవలకు గుర్తుగా..'భారతరత్న' ఇచ్చి గౌరవించింది. వైద్యుల దినోత్సవాన్ని దేశంలోనే కాకుండా వివిధ దేశాల్లో వేర్వేరు తేదీల్లో జరుపుకుంటారు. వైద్యులకు గ్రీటింగ్ కార్డులు పంపడం, చనిపోయిన వైద్యుల సమాధులపై పూలు ఉంచుతారు.

## 'డాక్టర్స్-డే'కూ ఓ చరిత్ర..



మొదటి వైద్యుల దినోత్సవం మార్చి 28, 1933లో జార్జియాలోని విండర్‌లో నిర్వహించారు. ఈ మొదటి ఆచారంలో వైద్యులు, వారి భార్యలకు కార్డులు పంపడం, డాక్టర్‌లాంగ్‌తో సహా మరణించిన వైద్యుల సమాధులపై పుష్పాలు ఉంచడం, డాక్టర్ అండ్ శ్రీమతి విలియం టీ.రాండోల్ఫ్ ఇంట్లో అధికారిక విందు వంటివి ఉన్నాయి. బారో కౌంటి అలయన్స్ వైద్యులకు నివాళి అర్పించేందుకు శ్రీమతి ఆల్మండ్ తీర్మానాన్ని ఆమోదించిన తర్వాత, ఈ ప్రణాళికను 1933లో బారో కౌంటీ అలయన్స్ అధ్యక్షురాలు విండర్‌కు చెందిన శ్రీమతి ఈఆర్ హారిస్ జార్జియా స్టేట్ మెడికల్ అలయన్స్‌కు సమర్పించారు. మే 10, 1934న జార్జియాలోని అగస్థాలో జరిగిన వార్షిక రాష్ట్ర సమావేశంలో తీర్మానం ఆమోదించారు. సెయింట్ లూయిస్, మిస్సోరి, నవంబర్ 19-22, 1935లో జరిగిన 29వ వార్షిక సమావేశంలో సదరన్ మెడికల్ అసోసియేషన్ ఉమెన్స్ అలయన్స్‌కు ఈ తీర్మానాన్ని అలయన్స్ ప్రెసిడెంట్ శ్రీమతి జే.బోనార్ వైట్ ప్రవేశపెట్టారు. అప్పటి నుంచి, వైద్యుల దినోత్సవం సదరన్ మెడికల్ అసోసియేషన్ అలయన్స్‌లో అంతర్భాగంగా, పర్యాయపదంగా మారింది.

## ప్లస్ చిహ్నంగా ఎందుకు?



ఆసుపత్రులకు ప్లస్ గుర్తు ఎందుకు ఉంటుంది? ఆసుపత్రులలో ప్లస్ గుర్తు గురించి ఆశ్చర్యపోతున్న ప్రజలందరికీ, వాస్తవానికి ఇది ప్లస్ గుర్తు కాదు, ఇది క్రాస్ సింబల్. క్రాస్ సింబల్ రెడ్ క్రాస్ సంకేతం, ఇది వైద్య సేవల రంగంలో పనిచేస్తున్న స్వచ్ఛంద సంస్థ. ఈ సంస్థను 161 సంవత్సరాల క్రితం 1863లో హెన్రీ డ్యునాంట్ స్థాపించారు. ఈ సంకేతం సాధారణంగా హాస్పిటల్, నర్సింగ్ హోమ్‌లు, క్లినిక్‌లు, డిస్పెన్సరీ, అంబులెన్స్‌లు మొదలైన వాటిలో ప్లస్ సైన్ అని కూడా పిలువబడే ఆసుపత్రులలో కనిపిస్తుంది. ఇస్లామిక్ దేశాలలో రెడ్ క్రాస్ ఎరుపు చంద్రవంకతో భర్తీ చేయబడింది. ఇది ప్రపంచంలో అత్యంత గుర్తింపు పొందిన చిహ్నాలలో ఒకటి. రెడ్ క్రాస్ చిహ్నం ఏదైనా ప్రథమ చికిత్స లేదా వైద్య సంకేతం కాదు.

## Rx గుర్తు ఎందుకు.?



ప్రిస్క్రిప్షన్ అని సూచించడానికి సంక్షిప్త మార్గంగా ఉపయోగించబడుతుంది. అదనంగా, ప్రిస్క్రిప్షన్ అనేది లైసెన్స్ పొందిన ఆరోగ్య సంరక్షణ వైద్య నిపుణుడిచే సూచించబడిన విధంగా తీసుకోవలసిన మందుల చీటీ కోసం వాడబడే ఉత్తర్వు గా సూచిస్తుంది.

## పంటి కింద రాయి.!

'అనాది కాలం' నుండి నేటి 'ఆధునిక కాలం' వరకు 'వైద్యం' ఎంతెంత పరిణితి చెందుతుందో.. కొందరు వైద్యులు మాత్రం 'ధనార్జనే' ధ్యేయంగా 'పేదరోగుల' రక్తం తాగుతున్నారని చెప్పకతప్పదు.'ఇళు ..ఒళ్లు.గుళ్ల..రోగం తగ్గడం కల్ల..'డాక్టర్స్ సేవలను గుర్తు చేసుకోవడం అవసరమే అయినా.. దేవుళ్లు గా భావించి 'ఆసుపత్రికి వచ్చే పేషెంట్ల ఆస్తులమ్ముకునే వరకు దోచుకోవడం అనేది ప్రముఖ వైద్యులు..ఈ 'డాక్టర్స్-డే' రోజు ఆత్మ పరిశీలన చేసుకున్న డాక్టర్ లందరికీ 'హ్యాపీ డాక్టర్స్-డే'..!!



## డాక్టర్ బీసీ రాయ్ వర్ధంతి రోజే..

పశ్చిమ బెంగాల్ రెండవ ముఖ్యమంత్రి డాక్టర్ బిధాన్ చంద్ర రాయ్‌ను గౌరవించుకోడానికి దేశం మొత్తం 'జాతీయ వైద్యుల దినోత్సవా'న్ని జరుపుకునేందుకు జూలై 1.న 'డాక్టర్స్ డే'గా జరుపుకుంటున్నారు. అతను జూలై 1, 1882న జన్మించాడు. 1962లో అదే తేదీన మరణించాడు. బిధాన్ చంద్ర రాయ్ బీహార్‌లోని బంకిపూర్‌లో బెంగాలీ కాయస్థ కుటుంబంలో జన్మించాడు. అతని తండ్రి ప్రకాష్ చంద్రరాయ్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేశారు. బిధాన్ చంద్ర రాయ్ కలకత్తా నుండి తన మెడికల్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి, లండన్‌లో 'ఎంఆర్సీపీ'.. మరియు 'ఎఫ్ఆర్సీఎస్' డిగ్రీలు పూర్తి చేసిన తర్వాత 1911లో భారతదేశానికి తిరిగి వచ్చారు. అతను అదే సంవత్సరంలో భారతదేశంలో వైద్యుడిగా తన జీవితాన్ని ప్రారంభించాడు. డాక్టర్ రాయ్ తరచుగా ఆధునిక పశ్చిమ బెంగాల్ నిర్మాతగా సూచించబడతారు. దుర్గాపూర్, కళ్యాణి, బిధాన్‌నగర్, అశోక్‌నగర్ మరియు హబ్రా అనే ఐదు ప్రముఖ నగరాలకు పునాది వేశాడు. ఫిబ్రవరి 4, 1961న, అతని సేవలకు గుర్తింపుగా గొప్ప భారతీయ పౌర పురస్కారం, భారతరత్నతో సత్కరించబడ్డాడు. అతను 1948 నుండి మరణించే వరకు పశ్చిమ బెంగాల్ రెండవ ముఖ్యమంత్రిగా కూడా పనిచేశాడు. జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇండియా పోస్ట్ 50 పైసా స్టాంపును విడుదల చేసింది. ఇది బిధాన్ చంద్ర రాయ్ చిత్రపటాన్ని చూపిస్తుంది.

## 'సుశ్రుతుడే' తొలి వైద్యుడు

ఆయుర్వేద శాస్త్రానికి 'సుశ్రుతుడు' గుండెకాయ అయితే 'చరకుడు' వెన్నెముక వంటివాడు. భారతీయ ఆయుర్వేదానికి అనితరసాధ్యమైన పరిపూర్ణత సాధించి పెట్టిన చరకుడు క్రీ.పూ.8 వ శతాబ్దానికి చెందినవారు. మన పురాణాలలో "చరకులు" అంటే సంచరిస్తూ వైద్యం చేసేవారుగా చెప్పబడింది. చరకుడు తన శిష్యవైద్యులతో గ్రామాలు తిరుగుతూ అక్కడి ప్రజలకు అవసరమైన వైద్యసేవలు అందించేవాడని అధ్యయనాలు చెబుతున్నాయి. కొన్ని సంవత్సారాల తర్వాత రోగులకి వైద్యం అవసరం కోసం 'క్షవరం' అవసరమైనది, ఆ తరువాత కాలములో కొంతమంది "చరకులు" కాస్తా "క్షురకులు"గా మార్పు చెందారంటారు. చరకుడు కాశ్మీరానికి సంబంధించినవాడుగా శాస్త్రాల్లో చెప్పబడింది.





## మొదటి మహిళా వైద్యురాలు ఆనందీబాయి జోషీ

ఆమె పూర్తి పేరు ఆనంది గోపాల్ జోషీ. పాశ్చాత్య వైద్యురాలిగా అర్హత సాధించిన మొదటి భారతీయ మహిళ. ఆమె మొదటి మహారాష్ట్ర మహిళ కూడా. విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించడానికి. మార్చి 1886లో ఉమెన్స్ మెడికల్ కాలేజ్ ఆఫ్ పెన్సిల్వేనియా నుండి ఆమె మెడికల్ డిగ్రీని అందుకున్నప్పుడు, ఆమె వయసు ఇరవై ఒక్కటే. ఆమె భారతదేశానికి తిరిగి వచ్చిన తర్వాత, ఒక సంవత్సరం తర్వాత పూణేలో మరణించింది, ఆమె కంటే ఒక నెల తక్కువ. ఇరవై రెండవ పుట్టినరోజు.



ప్రభాత
నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా...




# కలవరపెడుతున్న వర్షాభావ పరిస్థితులు

## నదుల అనుసంధానంపై కానరాని చిత్తశుద్ధి... పర్యావరణ పరిరక్షణలో పాలకుల నిర్లక్ష్యం



**న్యూఢిల్లీ, జూన్ 30:** వర్షాభావ పరిస్థితులు పదేళ్లకోసారి తప్పవని నిపుణులు అంటున్నారు. నైరుతి ప్రవేశించినా నేటికీ వర్షం జాడలేదు. అడపాదడపా అక్కడక్కడా పడుతున్న వర్షం లెక్కల్లోకి రాదు. వర్షాలు ముఖం చాటేస్తే జలాశయాలు వట్టిపోతాయి. లక్షలాది మంది రైతులు వర్షాలు కురిసి కాలం కలసివచ్చినా నష్టపోతున్నారు. వర్షాలు పడని సంవత్సరంలో పంటలు ఎండిపోయి నష్టపోతున్నారు. కాలం అయినా గాని, కరువు అయినా గాని రైతుకు మిగిలేది అప్పులే. నిపుణుల సలహాతో వ్యవసాయరంగాన్ని పారిశ్రామిక రంగంగా అభివృద్ధి చేయగలిగితే దేశం ఆర్థికంగా బలోపేతం కాగలదు. గతంలో లాగా వాగులు వంకలు పొంగే పరిస్థితి లేదు. వర్షాల తీరు ఇలాగే ఉంటే నీటి కష్టాలు తప్పేలా లేవు. ఇలాంటి సందర్భాల్లోనే ప్రత్యామ్నాయాలు ఆలోచన చేయాలి. పాలకులకు దూరదృష్టి అవసరం. నదీజలాలలను ఏటా వృధాగా సముద్రంలోకి వదలాల్సిన దుస్థితి నుంచి బయటపడాలి. వాటిని సద్వినియోగం చేసుకునే ప్రయత్నం చేయాలి. నదీ జలాలలను దేశం మొత్తానికి అందేలా...ప్రణాళికలు రూపొందించాలి. నదుల అనుసంధానంపై చర్చించాలి. దీనిపై సమగ్ర నివేదికలు రూపొందించాలి. నిపుణలను నియమించి గంగా,యమున,బ్రహ్మపుత్ర నదులను అనుసంధానించే ప్రక్రియ చేపట్టాలి. ఈ దశలో నీటి సంరక్షణతో పాటు, రైతు సంక్షేమానికి చర్యలు తీసుకునే ప్రణాళికలు ముందుకు సాగాలి. మోడీ తొలినాళ్లలో నదుల అనుసంధానం గురించి మాట్లాడారు. కానీ ఇప్పుడా మాట ఎత్తడం లేదు. ఇకపోతే వర్షాల ద్వారా మనం పాఠాలు నేర్చుకోవాలి. వరదలను నివారించి, నీటిని నిల్వ చేసుకునే పద్ధతలను అవలంబించాలి. దేశవ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు వాగులు వంకలు పొంగుతున్న సమయంలో వాటిని జలాశయాల్లోకి మళ్లించేలా ప్రణాళికలు చేసుకోవాలి. ఉన్నకొద్దిపాటు ప్రాజెక్టుల నుంచి నీరు విడుదల చేయడంతో మళ్లీ సముద్రంలోకి నీరు చేరుతోంది. ముందస్తు ప్రణాళికలు లేకపోవడంతో దేశంలో నీటి యాజమాన్యం సరిగా లేదని ఏటా కురుస్తున్న వర్షాలు స్పష్టం చేస్తున్నాయి. దీనికితోడు అనేక జలాశయాల్లో పూడిక పేరుకుని పోతోంది. ఏటేటా వర్షాలతో ఒండ్రు చేరుతోందని నిపుణులు చెబుతున్నారు. గతంలో వరదలకు ఉత్తరాది, దక్షిణాది అన్న తేడా లేకుండా అనేక నదులు ఉప్పొంగాయి. చివరకు మళ్లీ నీరు సముద్రానికి చేరింది. ఈ దుస్థితి పోవాలంటే నీటి యాజమాన్యం అవసరం. ఇప్పటికైనా పాలకులు జాతీయ జలవిధానం రూపొందించాల్సి ఉంది. అలాగే వ్యవసాయం పై కూడా జీతాయ విధానంతో ముందుకు సాగాలి. వ్యవసాయాన్ని లాభసాటి చేసేలా, దిగుబడులు పెంచుకునేలా రైతులను ప్రోత్సహిచేలా చూసుకోవాలి. వివిధ రాష్ట్రాల్లో చెరువులను కబ్జాకోరులు మింగిన పాపానికి ఏటా కురుస్తున్న వర్షాలకు నగరాలు, పట్టణాలు, గ్రామాలు నీట మునిగిపోతున్నాయి. ఇదంతా పాలకుల పాపం కాక మరోటి కాదు. ఈ క్రమంలో గొలుసుకట్టు చెరువులను రక్షించుకోవాలి. పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకుని కనీసం ఇప్పటి నుంచయినా నీటి అవసరాలను గుర్తించి పొదుపు చేయడం అలవాటు చేసుకోవాలి. వర్షపునీటిని ఒడిసి పట్టుకుని ముందుకు సాగేలా ప్రణాళికలు చేసుకోవాలి. ఇది రాష్ట్రానికి, దేశానికి కూడా వర్తించేలా ఉండాలి. దేశ జనాభా పెరుగుతున్న క్రమంలో మన వ్యవసాయాన్ని బలోపేతం చేసుకునే దిశగా ఆలోచనలు చేయాలి. వ్యవసాయ ఉత్పత్తులను పెంచి విదేశాలకు ఎగుమతి చేసే విధంగా సన్నద్ధం కావాలి. ఆర్థికమాంద్యం ముంచుకొస్తున్న వేళ కేంద్రం ఇప్పటి నుంచే చర్యలు తీసుకుంటే ఓ పదేళ్లకు కాని ఆచారణలోకి రాదు. వ్యవసాయరంగం పురోగమిస్తే, ధాన్యం దిగుబడులు తగ్గితే తప్ప భారత ఆర్థికరంగం పురోగ మించదు. ఇప్పటికే వరిధాన్యం ఇబ్బడి ముబ్బడిగా పండించడం వల్ల గోదాముల్లో మగ్గి పోతోంది. వాటిని వాడుకునే విధంగా కార్యక్రమాలు అమలు చేసుకోవాలి. అదేపనిగా వరి పండించకుండా ఇతర పంటలపైనా ప్రోత్సాహం కల్పించాలి. వంటనూనెల కోసం విదేశాలపై ఆధారపడకుండా దేశీయంగా నూనెగింజల ఉత్పత్తులను పెంచుకోవాల్సి ఉంది. ప్రధానంగా అనేకరకాల పప్పు ధాన్యాలు, వంట నూనెల దిగుమతులను పూర్తిగా నిషేధించుకుని, దేశీయంగా పండించుకునేలా వ్యవసాయాన్ని ప్రోత్సహిం చాలి. కనీసం ఓ పదేళ్ల పాటు వ్యవసాయరంగ ఉత్పత్తులపై దృష్టి సారిస్తే భారతదేశం ఆర్థకంగా మళ్లీ పుంజుకోగలదు. ఆధునిక వ్యవసాయం దిశగా పురోగమించాలి. రోజురోజుకూ నిరుద్యోగం పెరిగడంతో.. ప్రజలు ఉపాధి కోసం ఎదురు చూస్తున్నారు. వారిని వ్యవసాయం వైపు మళ్లించేలా పథకాలు చేపట్టాలి. తక్షణ ఉపాధికి ఇదొక్కటే ప్రత్యామ్నాయం కాగలదు. దీంతో ఆహార ఉత్పత్తులు కూడా పెరగ గలవు. కరువులు వచ్చినా, అధికంగా వర్షాలు కురిసినా రైతుల దుర్భర పరిస్థితులలో ఎలాంటి మార్పూ కనిపించడం లేదు. మరోవైపు ప్రతి సంవత్సరం వేలాది మంది రైతులు పట్టణాలకు వలస వెళ్లి దినసరి కూలీలుగా మారు తున్నారు. చిన్నాచితక వ్యాపారాలతో తోపుడు బళ్లు నడుపుతున్నారు. వ్యవసాయ భూమి లేని కూలీలు కౌలుకు తీసుకొని నష్టాలపాలయి బ్రతుకునీడ్చ లేక,అవమానం భరించలేక, చివరికి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఇప్పుడు అనేకమంది మళ్లీ వ్యవసాయం వైపు మళ్లుతున్నారు. వారి శక్తి సామర్థ్యాలను ఉపయోగించుకునేలా చేయాలి. ఈ క్రమంలో విదేశాలకు భారీగా ఎగుమతి చేసేలా పంటలు పండించగలగాలి. దీంతో మనకు విదేశీమారకం కూడా ఆదా కాగలదు. అలా పంటలు పండించే సత్తా మన రైతాంగానికి ఉందని గుర్తుంచుకోవాలి. మన రైతులనే ప్రోత్సహించి మన పంటలనే కాపాడుకునేలా రైతాంగ విధానాలు వస్తే తప్ప వారు బతికి బట్ట కట్టేలా లేరు. రైతుల సమస్యలను పట్టించుకునే దిశగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కీలక నిర్ణయాలు తీసుకోవాలి. ఏటా ఒక విధానంగా గాకుండా, రుణ మాఫీలు అవసరం లేని విధంగా రైతులు స్వయం సమృద్ధిగా ఎదిగేలా చేయాలి. రైతుల సమస్యలు రాజకీయ పక్షాలకు ప్రచార కార్యక్రమంగానే మిగిలిపోయాయి. పాలకపక్షం అయినా, ప్రతిపక్షం అయినా రైతుల సమస్యలను పరిష్కరిం చడానికి చిత్తశుద్ధితో ఆలోచించడం లేదు.



# 'చింతపండు' ఘటనలో ఉద్యోగులపై 'కొరడా'

## నలుగురు ఉద్యోగులు సస్పెండ్, ఇద్దరు సూపరింటెండెంట్లకు చార్జిమెమోలు

## మే 28న యాదగిరిగుట్ట దేవస్థానంలో 'చింతపండు' చోరీ



యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్: యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో జరిగిన 'చింతపండు' చోరీ ఘటనలో ఆలయ ఉద్యోగులపై దేవస్థానం కొరడా ఝులిపించింది. విచారణ కోసం నియమించిన 'ఫైవ్ మెన్', 'హైలెవల్' కమిటీలు ఇచ్చిన నివేదికల ఆధారంగా ఈవో వెంకటరావు చర్యలకు ఉపక్రమించారు. విధుల్లో నిర్లక్ష్యం కారణంగా చింతపండు ఘటనకు కారణమైన నలుగురు ఉద్యోగులను సస్పెండ్ చేయడమే కాకుండా మరో ఇద్దరు సూపరింటెండెంట్లకు చార్జిమెమోలు జారీ చేశారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా చింతపండు చోరీ ఘటనకు కారకులైన ఉద్యోగులపై చర్యలు తీసుకుంటూ ఆలయ ఈవో వెంకటరావు సోమవారం ఆర్డర్స్ జారీ చేశారు. ప్రసాద తయారీ కేంద్రం ఇంఛార్జ్ అయిన సీనియర్ అసిస్టెంట్ పి.నవీన్, ముగ్గురు సహాయ పాచకులు టి.వాసు, ఎస్బీ.సంతోష్, ఎస్. కృష్ణమాచార్యులుపై సస్పెన్షన్ వేటు పడింది. అదేవిధంగా రికార్డులను ఎప్పటికప్పుడు పరిశీలించకుండా నిర్లక్ష్యం వహించి చోరీ ఘటన జరగడానికి పరోక్షంగా సహకరించిన ఆలయ సూపరింటెండెంట్లు ఎ. సత్యనారాయణ శర్మ, వాసం వెంకటేష్ కు చార్జిమెమోలు జారీ చేశారు.

**అసలేం జరిగింది..**

కొండపైన ప్రసాద విక్రయ శాలలో మే 28న చింతపండు చోరికి పాల్పడుతూ ఇద్దరు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు పట్టుబడ్డారు. దీంతో అసలు దోషులను తేల్చడం కోసం మే 30న ఆలయ ఈవో వెంకటరావు ఆలయ ఉద్యోగులతో 'ఫైవ్ మెన్' కమిటీ వేశారు. ఈ కమిటీ ఇచ్చిన రిపోర్టులో ఏమీ తేలకపోవడంతో.. జూన్ 12న ఆలయానికి సంబంధం లేని నలుగురు ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్లు, ఒక రీజినల్ జాయింట్ కమిషనర్ తో కలిపి ఈవో వెంకటరావు 'హైలెవల్' కమిటీ ఏర్పాటు చేశారు. ఈ కమిటీ జూన్ 16 న ఎంక్వైరీ షురూ చేసి 29న నివేదిక సమర్పించింది. హైలెవల్ కమిటీ ఇచ్చిన రిపోర్టు ఆధారంగా ఈవో వెంకటరావు ఉద్యోగులపై చర్యలు చేపట్టారు. ప్రసాద తయారీ కేంద్రం ఇంఛార్జ్ నవీన్ తో పాటు ప్రసాద తయారీ కేంద్రంలో పనిచేసే ముగ్గురు సహాయ పాచకులు వాసు, సంతోష్, కృష్ణమాచార్యులును ఈవో సస్పెండ్ చేశారు. అదేవిధంగా ప్రసాద తయారీ కేంద్రంలో స్టాక్ కు సంబంధించిన రిజిష్టర్లను ఎప్పటికప్పుడు పరిశీలించకుండా నిర్లక్ష్యం వహించిన ఇద్దరు సూపరింటెండెంట్లు సత్యనారాయణ శర్మ, వాసం వెంకటేష్ లను సంజాయిషీ కోరుతూ చార్జిమెమోలు జారీ చేశారు.

**ఉన్నతాధికారులపై చర్యలు నిల్.?**

చింతపండు చోరీ ఘటనలో నలుగురు కిందిస్థాయి ఉద్యోగుల సస్పెన్షన్, ఇద్దరు సూపరింటెండెంట్లకు చార్జిమెమోలు ఇచ్చిన ఈవో.. ఉన్నతాధికారులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల భక్తులు, స్థానికులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ప్రసాద తయారీ కేంద్రంలో పనిచేసే కిందిస్థాయి ఉద్యోగులపై చర్యలు చేపట్టిన ఈవో.. సంబంధిత శాఖ ఉన్నతాధికారులపై ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నిస్తున్నారు. ప్రసాద తయారీ కేంద్రం చూసే ఉన్నతాధికారుల అండదండలు లేకుండా కిందిస్థాయి ఉద్యోగులు చింతపండు చోరీ ఘటనకు పాల్పడే సాహసం చేయబోరని, ఉన్నతాధికారులను కాపాడడం కోసమే కిందిస్థాయి ఉద్యోగులను సస్పెండ్ చేసి చేతులు దులుపుకున్నారని ఆరోపిస్తున్నారు. 'ఫైవ్ మెన్' కమిటీ, 'హైలెవల్' కమిటీ నివేదికలను బహిర్గతం చేయకుండా చర్యలు చేపట్టడం పట్ల అనుమానాలు ఉన్నాయని, వెంటనే ఈ రెండు కమిటీలు ఇచ్చిన నివేదికలను బహిర్గతం చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

# నిత్యాన్నప్రసాద వితరణకు రూ.25 లక్షల విరాళం



యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్: యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహింపబడుతున్న నిత్యాన్నప్రసాద వితరణకు ఓ భక్తుడు రూ.25 లక్షల విరాళం అందజేశారు. హైదరాబాద్ కొండాపూర్ కు చెందిన భూపతిరాజు సూర్యనారాయణ రాజు తన మనవడు అనంత్ ఇషాన్ పేరు మీద అన్నప్రసాద వితరణకు రూ.25 లక్షలు విరాళంగా సమర్పించారు. సోమవారం యాదగిరిగుట్ట ఆలయానికి వచ్చిన ఆయన.. విరాళానికి సంబంధించిన చెక్కును ప్రధానాయ ముఖ మండపంలోని స్వామివారి ఉత్సవమూర్తుల పాదాల చెంత పెట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఈవో క్యాంప్ ఆఫీసులో ఆలయ ఈవో వెంకటరావు చేతుల మీదుగా ఆలయానికి విరాళం చెక్కును అందజేశారు. తర్వాత ఫ్యామిలీతో కలిసి దాత గర్భగుడిలో స్వయంభూ నారసింహుడిని దర్శించుకుని తరించారు. ఆలయ అర్చకులు ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామివారి దర్శనం కల్పించారు. ఆశీర్వచన మండపంలో అర్చకులు వేదాశీర్వచనం చేసి లడ్డూప్రసాదం, స్వామివారి శేషవస్త్రాలు అందజేశారు.

# ఉమ్మడి పౌరస్మృతిపై కానరాని కదలిక

## ఈ పార్లమెంట్ సమావేశాల్లో చర్చిస్తారా

## మరోమారు ప్రజల్లో మొదలైన చర్చ

**న్యూఢిల్లీ, జూన్ 30:** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఉమ్మడి పౌర స్మృతి బిల్లును తీసుకుని రాగలదా అన్నచర్చ సాగుతోంది. దీనిపై ఏకాభిప్రాయం మాత్రం రాదని విపక్షాల తీరును బట్టి తెలుస్తోంది. విపక్షాలు కూడా ఈ విషయంలో తీవ్ర వ్యతిరేకతను వ్యక్తం చేస్తున్నాయి. అనంతరం దీనిని పార్లమెంటరీ స్థాయీ సంఘానికి నివేదించడం ద్వారా ముందుకు తీసుకుని రావాన్న ప్రయత్నాలు సాగడం లేదు. ఇప్పటికే దీనిపై అనేక రాజకీయ పక్షాలు విమర్శల దాడిని పెంచాయి. అయితే గత సార్వత్రిక ఎన్నికలకు ముందే దీనిని తీసుకుని వస్తారని అనుకున్నారు. పార్లమెంటు వర్షాకాల సమావేశాలు జూలైలో ప్రారంభం కాబోతున్నాయి. ఉమ్మడి పౌరస్మృతి బిల్లును ఈ సమావేశాల్లోనే పార్లమెంటుకు సమర్పించి, అనంతరం దానిని పార్లమెంటరీ స్థాయీ సంఘానికి నివేదించే అవకాశం ఉందని అంటున్నారు. సిబ్బంది, ప్రజా సమస్యలు, న్యాయ వ్యవస్థకు సంబంధించిన పార్లమెంటరీ స్థాయీ సంఘం షెడ్యూలు ప్రకారం, లా కమిషన్, లీగల్ అ÷ర్స్, న్యాయ మంత్రిత్వ శాఖలలోని లెజిస్లేటివ్ డిపార్ట్‌మెంట్స్ ప్రతినిధుల అభిప్రాయాలను స్వీకరిస్తుంది. దేశంలోని అన్ని వర్గాలవారికి, ప్రతి ఒక్కరికీ ఒకే చట్టం అమలు కావాలని గతంలో మోడీ పదేపదే చెప్పారు. ఈ సున్నితమైన అంశంపై ముస్లింలను కొందరు రెచ్చగొడుతున్నారని ఆరోపించారు. యూసీసీని తీసుకురావాలని సుప్రీంకోర్టు కూడా చెప్పిందని తెలిపారు. ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతున్న వారు మాత్రం దీనిని వ్యతిరేకిస్తున్నారన్నారు. ఒక దేశం రెండు రకాల వ్యవస్థలను ఎలా అమలు చేయగలదని ప్రశ్నించారు. బీజేపీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీల్లో యూసీసీ కూడా ఉన్న సంగతి తెలిసిందే. భారత రాజ్యాంగంలోని అధికరణ 44 కూడా ఉమ్మడి పౌర స్మృతిని తీసుకురావాలని చెప్తోంది. మోదీ వ్యాఖ్యలతో గత రెండుమూడేళ్లుగా యూసీసీపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోంది.కాంగ్రెస్ సహా కొన్ని ప్రతిపక్ష పార్టీలు దీనిని వ్యతిరేకిస్తున్నాయి. దేశంలో నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, మణిపూర్ హింసాకాండ వంటి సమస్యలు ఉన్నాయని, ఈ సమస్యల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే మోదీ యూసీసీ అంశాన్ని లేవనెత్తుతున్నారని దుయ్యబడుతున్నాయి. ఉమ్మడి పౌర స్మృతి అమల్లోకి వస్తే వివాహం, విడాకులు, దత్తత, వారసత్వం వంటి అంశాల్లో దేశంలోని ప్రజలందరికీ ఒకే రకమైన నిబంధనలు వర్తిస్తాయి. ప్రస్తుతం హిందువులు, క్రైస్త్రవులు, ముస్లింలు, సిక్కులకు వేర్వేరు వ్యక్తిగత చట్టాలు అమలవుతున్నాయి. హిందూ చట్టాల ప్రకారం తల్లిదండ్రుల ఆస్తిలో వారసత్వ హక్కులు పురుషులతో సమానంగా మహిళలకు కూడా ఉన్నాయి. క్రైస్త్రవులకు వర్తించే చట్టం ప్రకారం క్రైస్త్రవ మహిళలకు ముందుగా నిర్ణయించిన వాటా మాత్రమే లభిస్తుంది. పిల్లలు, ఇతర బంధువులు ఉండటాన్ని బట్టి ఈ వాటా ఉంటుంది. పారశీక మతానికి చెందిన మహిళ తన భర్త మరణించినట్లయితే, తన పిల్లలతో సమాన వాటాను పొందవచ్చు. ముస్లిం మహిళలకు తమ తండ్రి ఆస్తిలో పురుషులకు లభించే వాటాలో సగం లభిస్తుంది. అంతేకుండా చట్టాలు సమానంగా ఉంటాయి. అయితే దీనిని తీసుకుని రావడం ఎంతవరకు విజయం సాధిస్తుందన్నదే ప్రశ్న.

# కెసిఆర్ డైరెక్షన్‌లో బిజెపి అధ్యక్షుడి ఎన్నిక

## స్థానిక ఎన్నికల్లో టానిక్ ఎక్కించే యత్నం

## ప్రభుత్వ విప్ బిర్ల ఐలయ్య సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్, జూన్ 30:** బీజేపీ అధ్యక్షుడి ఎంపికపై బీఆర్ఎస్, బీజేపీ మైత్రి మరోసారి బయట పడిందంటూ ప్రభుత్వ విప్ బిర్ల ఐలయ్య తీవ్ర ఆరోపణలు చేశారు. రాష్ట్ర రాజకీయాల్లో కొత్త వివాదానికి తెరలేపుతూ ఐలయ్య సంచలన వ్యాఖ్యలు చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సూచనల మేరకే బీజేపీ కొత్త అధ్యక్షుడి ఎంపిక జరిగిందని ఆయన మండిపడ్డారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ బీజేపీకి 'అవయవ దానం' చేసిందని వ్యాఖ్యానించారు. తాజాగా రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా రామచందర్ రావు లాంటి బలహీన వ్యక్తిని నియమించడం కూడా, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు సాయం చేసే వ్యూహం భాగమని తెలిపారు. ఈ పక్రియ మొత్తం కేసీఆర్ డైరెక్షన్‌లో జరిగిందని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు బీసీ వర్గాలను కించపరిచే విధంగా వ్యవహరిస్తున్నాయని బిర్ల ఐలయ్య విమర్శించారు. గతంలో ఎన్నికల ముందు బండి సంజయ్‌ను బీజేపీ అధ్యక్ష పదవి నుండి తప్పించడమూ, ఇప్పుడు మళ్లీ బీసీలకు కాకుండా అగ్రవర్ణాల నేతకు పదవి కట్టబెట్టడమూ దానికి ఉదాహరణలని అన్నారు. కేటీఆర్, హరీష్ రావు లు ఢిల్లీలో అర్ధరాత్రి బీజేపీ నేతలతో సమావేశాలు జరిపి అగ్రవర్ణాల నేతను అధ్యక్షుడిగా నియమించేలా లాబీ చేసినట్లు బిర్ల ఐలయ్య ఆరోపించారు. ఈ చర్యలన్నీ బీజేపీ?బీఆర్ఎస్ మధ్య ఒప్పందాన్ని బలపరుస్తున్నాయని పేర్కొన్నారు. ఇక రాష్ట్ర బీజేపీ పార్టీలోని కీలక వ్యక్తి రాజసింగ్ కూడా బీజేపీకి రాజీనామా చేయడాన్ని బిర్ల ఐలయ్య ప్రస్తావించారు. ఇది బీజేపీ పార్టీ ఆత్మ స్థితిగతులపై ప్రజలకు సంకేతం ఇచ్చే విషయమని వ్యాఖ్యానించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ప్రాణం పోసేందుకు బీజేపీ ప్రయత్నిస్తుందని పేర్కున్నారు.

ప్రభాత
నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా...
మంగళవారం 1 జూలై 2025 హైదరాబాద్


# ఎడ్జ్‌బాస్టన్ టెస్ట్‌కు సాయి సుదర్శన్ దూరం!!



టెండూల్కర్-ఆండర్సన్ ట్రోఫీ భారత్ వర్సెస్ ఇంగ్లాండ్ మధ్య జరుగుతోంది. ఈ సిరీస్‌లోని మొదటి మ్యాచ్‌లో ఆతిథ్య జట్టు ఇంగ్లాండ్ గెలిచింది. ఆ తర్వాత ఇంగ్లీష్ జట్టు సిరీస్‌లో 1-0తో ఆధిక్యంలో ఉంది. లీడ్స్‌లో జరిగిన మొదటి మ్యాచ్‌లో సాయి సుదర్శన్ టీమ్ ఇండియా తరపున అరంగేట్రం చేశాడు. కానీ, రెండు ఇన్నింగ్స్‌లలోనూ అతను విఫలమైంది. ఆ తర్వాత రెండవ మ్యాచ్ ఎడ్జ్‌బాస్టన్‌లో జరగనుంది.ఎడ్జ్‌బాస్టన్‌లో జరిగే ఈ మ్యాచ్‌లో సాయి సుదర్శన్‌ను తొలగించే అవకాశం ఉంది. యువ బ్యాట్స్‌మన్ స్థానంలో మాజీ క్రికెటర్ కొడుకుకు ఆదే అవకాశం లభించవచ్చు. ఎడ్జ్‌బాస్టన్‌లో ఇప్పటివరకు టీమ్ ఇండియా ఒక్క టెస్ట్ మ్యాచ్ కూడా గెలవలేదు. ఇటువంటి పరిస్థితిలో, ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ తన ప్రత్యేక ఆటగాడికి అవకాశం ఇవ్వడం ద్వారా చరిత్రను మార్చడానికి ప్రయత్నించవచ్చు. భారత్, ఇంగ్లాండ్ మధ్య 5 మ్యాచ్‌ల సిరీస్ జరుగుతోంది. ఈ సిరీస్‌లోని మొదటి మ్యాచ్‌లో భారత జట్టు 5 వికెట్ల తేడాతో ఓడిపోయింది. ఇప్పుడు భారత జట్టు ఎడ్జ్‌బాస్టన్‌లో ఆడటానికి సిద్ధంగా ఉంది. భారత జట్టు ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ సాయి సుదర్శన్‌కు ప్లేయింగ్-11 నుంచి తప్పించే ఛాన్స్ ఉంది. సాయి సుదర్శన్ తన తొలి మ్యాచ్‌లో ప్రత్యేకంగా ఏమీ చేయలేకపోయాడు. లీడ్స్ మైదానంలో జరిగిన మొదటి ఇన్నింగ్స్‌లో నాల్గవ బంతికి అతను సున్నా వద్ద ఔటయ్యాడు. రెండవ ఇన్నింగ్స్‌లో కూడా అతను 48 బంతుల్లో 30 పరుగులు మాత్రమే చేశాడు. ఈ ఇన్నింగ్స్‌లో సాయి 4 ఫోర్లు కొట్టాడు. అతనికి నంబర్-3 స్థానంలో బ్యాటింగ్ చేసే అవకాశం లభించింది. కానీ త్వరగా అవుట్ కావడంతో, జట్టుపై ఒత్తిడి పెరిగింది. దీని కారణంగా సాయి సుదర్శన్‌ను ఎడ్జ్‌బాస్టన్‌లో ప్లేయింగ్-11 నుంచి తొలగించవచ్చని చెప్పవచ్చు. ఇంగ్లాండ్ లయన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఓపెనర్ సాయి సుదర్శన్ స్థానంలో ఇండియా ఎ కెప్టెన్‌గా ఉన్న అభిమన్యు ఈశ్వరన్‌కు గౌతమ్ గంభీర్ అవకాశం ఇవ్వవచ్చు. ఇంగ్లాండ్ లయన్స్‌తో జరిగిన రెండు మ్యాచ్‌ల్లో అభిమన్యు ఈశ్వరన్ రెండు హాఫ్ సెంచరీలు సాధించాడు. ఇంగ్లాండ్ లయన్స్‌తో జరిగిన రెండవ అనధికారిక మ్యాచ్‌లో, ప్రతికూల పరిస్థితుల్లో 92 బంతుల్లో 80 పరుగులు చేశాడు.కానీ, ఆ తర్వాత అతను డెహ్రాడూన్‌లో భూమిని కొని క్రికెట్ స్టేడియం నిర్మించాడు. దానికి తన కొడుకు పేరు మీద అభిమన్యు క్రికెట్ అకాడమీ అని పేరు పెట్టాడు. ఒక ఇంటర్వ్యూలో, అభిమన్యు ఈశ్వరన్ తండ్రి, "నేను డెహ్రాడూన్‌లో వార్తాపత్రికలు పంపిణీ చేసేవాడిని, ఐస్ క్రీం అమ్మేవాడిని. నేను %జూ% డిగ్రీ పూర్తి చేసినప్పుడు, క్రీడకు ఏదైనా తిరిగి ఇవ్వాలనుకున్నాను. దేవుడు నాకు క్రికెట్ ఆడే కొడుకును ఇవ్వడం నా అదృష్టం" అని చెప్పుకొచ్చాడు. గత కొన్ని సిరీస్‌లకు అభిమన్యు ఈశ్వరన్‌కు టెస్ట్ జట్టులో అవకాశం లభించింది. కానీ, అతనికి అరంగేట్రం చేసే అవకాశం రాలేదు. లీడ్స్ టెస్ట్‌లో అభిమన్యు కంటే ముందు సాయి సుదర్శన్‌కు అవకాశం ఇచ్చినందుకు కెప్టెన్ గిల్, ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ సోషల్ మీడియాలో చాలా ట్రోల్ అయ్యాడు. కానీ, ఇప్పుడు అతనికి ఎడ్జ్‌బాస్టన్‌లో అవకాశం లభించే అవకాశం ఉంది.ప్రస్తుతం ఇంగ్లాండ్ పర్యటనకు ఎంపికైన జట్టులో, అభిమన్యు ఈశ్వరన్ అత్యధిక ఫస్ట్ క్లాస్ సెంచరీలు సాధించాడు. అతను 103 మ్యాచ్‌ల్లో 7841 పరుగులు చేశాడు. ఈ సమయంలో, అతను 27 సెంచరీలు, 31 హాఫ్ సెంచరీలు చేశాడు. అతని సగటు 48.70. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో కరుణ్ నాయర్ 24 సెంచరీలు సాధించగా, కేఎల్ రాహుల్ 19 సెంచరీలు, సాయి సుదర్శన్ 7 సెంచరీలు సాధించారు.

ఎడ్జ్‌బాస్టన్ టెస్ట్ బరిలో నిలిచే టీమిండియా ప్రాబబుల్ ప్లేయింగ్ 11:

కేఎల్ రాహుల్, యశస్వీ జైస్వాల్, అభిమన్యు ఈశ్వరన్, కరుణ్ నాయర్, శుభమన్ గిల్ (కెప్టెన్), రిషబ్ పంత్ (వైస్ కెప్టెన్/వికెట్ కీపర్), రవీంద్ర జడేజా, శార్దూల్ ఠాకూర్,

# కోహ్లీ రికార్డుపై కన్నేసిన పంత్..



ఇంగ్లాండ్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లో, రిషబ్ పంత్ వరుసగా రెండు సెంచరీలు సాధించి అద్భుతమైన ఆటను కనబరిచాడు. 5 మ్యాచ్‌ల సిరీస్‌లోని మొదటి మ్యాచ్‌లో అద్వితీయ స్కోరు సాధించిన తర్వాత, ఇప్పుడు మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ రికార్డును బద్దలు కొట్టే అవకాశం అతనికి ఉంది. ఇంగ్లాండ్‌తో జరిగిన రెండో మ్యాచ్‌లో రిషబ్ పంత్ సెంచరీ సాధిస్తే కోహ్లీ రికార్డు బ్రేక్ అవుతుంది. ఇంగ్లండ్‌పై అత్యధిక సెంచరీలు చేసిన టెస్ట్ రికార్డు ప్రమాదంలో ఉంది. భారత టెస్ట్ వైస్ కెప్టెన్ రిషబ్ పంత్ విరాట్ కోహ్లీ పెద్ద రికార్డును దృష్టిలో ఉంచుకుని ఎడ్జ్‌బాస్టన్ టెస్ట్‌లోకి అడుగుపెడతాడు. లీడ్స్ టెస్ట్‌లో రెండు ఇన్నింగ్స్‌లలో సెంచరీలు సాధించిన తర్వాత, రెండవ మ్యాచ్‌లో కూడా అతని నుండి ఇలాంటి ఆట ఆశించబడుతుంది. అయితే, ఈ సెంచరీ ఇన్నింగ్స్ భారత జట్టుకు విజయాన్ని అందించలేకపోయింది. 371 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించిన ఆతిథ్య ఇంగ్లాండ్ గెలిచింది. ఇంగ్లాండ్‌పై టెస్టుల్లో భారతదేశం తరపున అత్యధిక సెంచరీలు (ఐదు) చేసిన రెండవ ఆటగాడిగా కోహ్లీ ఉన్నాడు. పంత్ ఇంగ్లాండ్ పై ఐదు టెస్ట్ సెంచరీలు కూడా చేశాడు. ఎడ్జ్‌బాస్టన్‌లో పంత్ మరో సెంచరీ చేస్తే, అతను కోహ్లీని మించిపోతాడు. 5 మ్యాచ్‌ల సిరీస్‌కు భారత జట్టు ఎంపిక కావడానికి ముందే విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. ఇప్పుడు అతను ఈ ఫార్మాట్‌లో ఆడటం కనిపించదు. ఇంగ్లాండ్‌పై టెస్టుల్లో అత్యధిక సెంచరీలు చేసిన భారత ఆటగాళ్లలో అతను మహ్మద్ అజారుద్దీన్‌తో చేరతాడు. అదే సమయంలో, టీమ్ ఇండియా కొత్త టెస్ట్ కెప్టెన్ శుభ్‌మాన్ గిల్ కూడా ప్రత్యేక రికార్డును సాధించడానికి దగ్గరగా ఉన్నాడు. అతను మరో సెంచరీ సాధిస్తే, ఇంగ్లాండ్ గడ్డపై భారత కెప్టెన్‌గా అత్యధిక సెంచరీలు సాధించిన ఆటగాళ్లలో అతను చేర్చబడతాడు. గిల్ తన పేరు మీద రెండు టెస్ట్ సెంచరీలు కలిగి ఉంటాడు. కోహ్లీ మరియు మహ్మద్ అజారుద్దీన్ తర్వాత ఇంగ్లాండ్‌లో రెండు సెంచరీలు సాధించిన భారత కెప్టెన్ అవుతాడు.తొలి టెస్టులో టీమిండియా రెగ్యులర్ స్పిన్నర్ లేకుండానే బరిలోకి దిగింది. అయితే రెండో టెస్టులో మాత్రం ప్రధాన స్పిన్నర్ కుల్దీప్ యాదవ్‌కు అవకాశం ఇస్తారని సమాచారం. అందులోనూ ఎడ్జ్ బాస్టన్ పిచ్‌పై టర్న్ లభిస్తుంది. దాంతో కుల్దీప్ యాదవ్ రాణించే అవకాశం ఉంది. అతడితో పాటు అర్ష్‌దీప్ సింగ్‌ను కూడా తుది జట్టులోకి తీసుకునే అవకాశం ఉందని సమాచారం. అయితే అర్ష్‌దీప్ సింగ్ ను బుమ్రా స్థానంలో తీసుకుంటారా? లేదంటే మరో ప్లేయర్‌ను తప్పించి తీసుకుంటారా? అనేది తెలియాల్సి ఉంది. బుమ్రాకు రెండో టెస్టు నుంచి విశ్రాంతి కల్పిస్తారని జోరుగా ప్రచారం జరుగుతుంది. అయితే అతడు నెట్స్‌లో బౌలింగ్ ప్రాక్టీస్ చేశాడు. ఇక పిచ్ విషయానికి వస్తే.. నాలుగో ఇన్నింగ్స్ కష్టంగా ఉంటుంది. టాస్ గెలిచిన జట్టు బ్యాటింగ్ ఎంచుకునే అవకాశం ఉంటుంది. ఇక్కడ నాలుగు ఇన్నింగ్స్‌ల సగటును చూస్తే.. తొలి ఇన్నింగ్స్‌లో 310 పరుగులు.. రెండో ఇన్నింగ్స్ లో 280 పరుగులు.. మూడో ఇన్నింగ్స్‌లో 230 నుంచి 250 పరుగులు.. నాలుగో ఇన్నింగ్స్‌లో 170 నుంచి 200 పరుగుల మధ్య ఉంది.

# మరో రికార్డును బద్దలు కొట్టనున్న యశస్వి జైస్వాల్



జూలై 2 నుంచి బర్మింగ్‌హామ్‌లోని ఎడ్జ్‌బాస్టన్ వేదికగా భారత్, ఇంగ్లాండ్ జట్ల మధ్య రెండవ టెస్ట్ ప్రారంభం కానుంది. శుభ్‌మన్ గిల్ సారథ్యంలోని జట్టు టెస్ట్ సిరీస్‌లో 0-1తో వెనుకంజలో ఉంది. తప్పులను నుంచి నేర్చుకుని, జట్టు రెండవ టెస్ట్‌లో విజయంతో కమ్ బ్యాక్ చేయాలని భావిస్తోంది. మొదటి టెస్ట్‌లో సెంచరీ సాధించిన యశస్వి జైస్వాల్ ప్రపంచ రికార్డు సృష్టించే దిశగా అడుగులు వేస్తున్నాడు.లీడ్స్ లో జరిగిన తొలి టెస్టు మొదటి ఇన్నింగ్స్‌లో యశస్వి జైస్వాల్ 101 పరుగులు చేశాడు. కానీ రెండో ఇన్నింగ్స్‌లో కేవలం 4 పరుగులు చేసి అవుటయ్యాడు. కానీ మంచి ఫామ్‌లో కనిపిస్తున్నాడు. ఇదే ఊపులో పాకిస్తాన్ మాజీ బ్యాటర్ షాహిద్ అఫ్రిది ప్రపంచ రికార్డును బద్దలు కొట్టడానికి సిద్ధంగా ఉన్నాడు. టెస్టు క్రికెట్లో అత్యంత వేగంగా 50 సిక్సర్లు బాదిన రికార్డు పాకిస్తాన్ మాజీ కెప్టెన్ షాహిద్ అఫ్రిది పేరిట ఉంది. అతడు 46 ఇన్నింగ్స్‌లలో టెస్ట్ క్రికెట్‌లో 50 సిక్సర్లు బాదేశాడు. యశస్వి జైస్వాల్ విషయానికి వస్తే, భారత టెస్ట్ క్రికెట్‌లో 38 ఇన్నింగ్స్‌లలో 40 సిక్సర్లు కొట్టాడు. అతను 10 సిక్సర్లు కొడితే విధ్వంసకర బ్యాటర్ అఫ్రిది ప్రపంచ రికార్డును బద్ధలుకొట్టి సరికొత్త లిఖించుకోవచ్చు.యశస్వి జైస్వాల్ టెస్ట్ రికార్డు ఇంగ్లండ్‌పై బాగానే ఉంది. అతను ఇప్పటివరకు 11 ఇన్నింగ్స్‌లలో 27 సిక్సర్లు కొట్టాడు. అతను ఒకే జట్టుపై అత్యధిక సిక్సర్లు కొట్టాడు. అతను రెండవ టెస్ట్‌లో కూడా 10 సిక్సర్లు కొట్టకపోయినా, అఫ్రిది రికార్డును బద్దలు కొట్టడానికి అవకాశం ఉంది. అఫ్రిది రికార్డును బద్దలు కొట్టాలంటే జైస్వాల్ తరువాత 7 ఇన్నింగ్స్‌లలో 10 సిక్సర్లు కొడితే సరి.టెస్ట్ క్రికెట్‌లో అత్యంత వేగంగా 50 సిక్సర్లు కొట్టిన రెండవ బ్యాటర్‌గా భారత మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ ఉన్నాడు. ఇటీవల టెస్ట్ క్రికెట్ నుండి హిట్ మ్యాన్ రిటైర్మెంట్ తీసుకున్నాడు. అతను 51 ఇన్నింగ్స్‌లలో 50 టెస్టు సిక్సర్లను చేరుకున్నాడు. మాజీ కెప్టెన్ రోహిత్‌ను యశస్వీ జైస్వాల్ దాటేయడం దాదాపు ఖాయంగా కనిపిస్తోంది. జైస్వాల్ ఇప్పటివరకు టెస్టుల్లో 20 మ్యాచ్‌లలో 38 ఇన్నింగ్స్‌లలో 1903 పరుగులు చేశాడు. ఈ టెస్టులో రాణిస్తే అతను 2000 టెస్ట్ పరుగులు పూర్తి చేసుకుంటాడు. టెస్టుల్లో జైస్వాల్ ఇప్పటివరకు 5 సెంచరీలు, 10 అర్ధ సెంచరీలు సాధించాడు.భారత్ ఇంతకు ముందు ఎడ్జ్‌బాస్టన్ మైదానంలో 8 టెస్టులు ఆడగా, అందులో ఇంగ్లండ్ 7 గెలిచింది. 1 మ్యాచ్ డ్రాగా ముగిసింది. శుభ్‌మన్ గిల్ అండ్ టీమ్ ఈ టెస్ట్‌ను గెలిస్తే, ఈ స్టేడియంలో భారత్‌కు ఇదే తొలి విజయం కానుంది. తొలి టెస్టులో భారత్ నుంచి 5 శతకాలు నమోదైనా.. లోయర్ ఆర్డర్ అంతగా రాణించకపోవడం, కరుణ్ నాయర్, జడేజా బ్యాటింగ్ లో స్కోరు చేయకపోవడం జట్టుకు మైనస్ అయ్యాయి. బౌలింగ్ అటాక్ అంత స్ట్రాంగ్ గా కనిపించడం లేదు. జస్ప్రిత్ బుమ్రా పర్వాలేదనిపిస్తున్నాడు. రెండో టెస్టులో భారీ మార్పులతో టీమిండియా బరిలోకి దిగే అవకాశం కనిపిస్తోంది.

# డీపీఎల్ రెండో సీజన్ కోసం సన్నాహాలు

## అరంగేట్రం చేయనున్న కోహ్లీ, సెహ్వాగ్ వారసులు



ఢిల్లీ ప్రీమియర్ లీగ్ 2024లో ప్రారంభమైంది. ఇప్పుడు రెండో సీజన్ కోసం సన్నాహాలు ప్రారంభమయ్యాయి. ఢిల్లీ ప్రీమియర్ లీగ్ 2025 వేలం శనివారం, జులై 5న జరగనుంది. ఢిల్లీ ప్రీమియర్ లీగ్ వేలం జాబితా చాలా ఆసక్తికరంగా ఉంది. వేలం జాబితాలో విరాట్ కోహ్లీ అన్న కొడుకు పేరు కూడా ఉంది. అంతే కాకుండా దిగ్గజ క్రికెటర్ వీరేంద్ర సెహ్వాగ్ కొడుకులు కూడా వేలం కోసం రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. వీరేంద్ర సెహ్వాగ్ కొడుకు, విరాట్ కోహ్లీ అన్న కొడుకు పేరు కూడా ఆర్యవీర్ కావడం చాలా ఆసక్తికరమైన విషయం. 15 ఏళ్ల ఆర్యవీర్ కోహ్లీ.. విరాట్ కోహ్లీ అన్నయ్య వికాస్ కోహ్లీ కొడుకు. ఆర్యవీర్ ఒక లెగ్ స్పిన్ బౌలర్. ఆర్యవీర్ కోహ్లీ విరాట్ కోహ్లీ చిన్ననాటి కోచ్ రాజ్‌కుమార్ శర్మ ఆధ్వర్యంలో వెస్ట్ ఢిల్లీ క్రికెట్ అకాడమీలో శిక్షణ పొందుతున్నాడు. ఆర్యవీర్ కోహ్లీని వేలం జాబితాలోని కేటగిరీ సీలో ఉంచారు. గత సీజన్‌లో ఆర్యవీర్ కోహ్లీ ఢిల్లీ అండర్-16 జట్టు కోసం నామినేట్ చేయబడింది. ఢిల్లీ క్రికెట్‌లో నామినేట్ అయిన ఆటగాళ్లు 30 మందితో కూడిన తుది జట్టులో స్థానం సంపాదించిన వారు. అదే విధంగా వీరేంద్ర సెహ్వాగ్ 17 ఏళ్ల కొడుకు ఆర్యవీర్ సెహ్వాగ్ కూడా వేలం జాబితాలో ఉన్నాడు. అతడిని కేటగిరీ బీలో ఉంచారు. ఆర్యవీర్ సెహ్వాగ్ ఢిల్లీ అండర్-19 జట్టు తరపున ఆడాడు. ఆర్యవీర్ సెహ్వాగ్ మేఘాలయపై 297 పరుగుల అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. వీరేంద్ర సెహ్వాగ్ చిన్న కొడుకు వేదాంత్ సెహ్వాగ్‌ను కూడా కేటగిరీ బీలో ఉంచారు. వేదాంత్ ఢిల్లీ తరపున అండర్-16 క్రికెట్ ఆడాడు.ఈ సారి ఢిల్లీ ప్రీమియర్ లీగ్‌లో మొత్తం 8 జట్లు పాల్గొననున్నాయి. గత సీజన్‌తో పోలిస్తే ఈ సారి ఢిల్లీ ప్రీమియర్ లీగ్‌లో 2 కొత్త జట్లు ప్రవేశించనున్నాయి. ఈ 8 జట్ల పేర్లు ఈస్ట్ ఢిల్లీ రైడర్స్, నార్త్ ఢిల్లీ స్ట్రైకర్స్, వెస్ట్ ఢిల్లీ లయన్స్, సౌత్ ఢిల్లీ సూపర్ స్టార్స్, పురానీ ఢిల్లీ 6, సెంట్రల్ ఢిల్లీ కింగ్స్.. 2 కొత్త జట్ల పేర్లు అవుటర్ ఢిల్లీ, న్యూ ఢిల్లీగా ఉన్నాయి.



# ఒకే ఫార్మాట్‌కు వీడ్కోలు పలికా..

2024 టీ20 ప్రపంచ కప్ గెలిచి జూన్ 29 నాటికి భారత్ ఏడాది పూర్తి చేసుకుంది. బార్బడోస్‌లో జరిగిన ఫైనల్‌లో దక్షిణాఫ్రికాను ఓడించి, 17ఏళ్ల తర్వాత టీ20 ప్రపంచ కప్‌ను గెలుచుకుంది. భారత జట్టు ప్రస్తుతం టెస్ట్ సిరీస్ కోసం ఇంగ్లాండ్ పర్యటనలో ఉన్న సంగతి తెలిసిందే. ఇంగ్లాండ్ పర్యటనలో ఉన్న భారత ఆటగాళ్లు ఈ సందర్భాన్ని కేక్ కట్ చేసి హ్యాపీగా సెలబ్రేట్ చేసుకున్నారు. ఈ విజయ వార్షికోత్సవ వేడుకలో రిషబ్ పంత్ రవీంద్ర జడేజా రిటైర్మెంట్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఇప్పుడది నెట్టింట్లో వైరల్ గా మారింది. ఈ వేడుక వీడియోను బీసీసీఐ సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఈ వీడియో ప్రకారం.. అందులో రెండు కేకులు ఆర్డర్ చేశారు. 1 నిమిషం 10 సెకన్ల వీడియోలో, టీ20 విజేత కెప్టెన్ రోహిత్ శర్మ అక్కడ లేకపోవడంతో మొదట్లో ఏ ఆటగాడు కేక్ కట్ చేయడానికి ముందుకు రాకపోవడాన్ని మనం చూడవచ్చు. అప్పుడు టోర్నమెంట్‌లో అత్యధికంగా 17 వికెట్లు తీసిన అర్ష్‌దీప్ సింగ్ ముందుకు వచ్చాడు. కానీ బుమ్రా ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ అని గుర్తు చేసిన వెంటనే, బుమ్రా, సిరాజ్ కలిసి కేక్ కట్ చేశారు. దీని తర్వాత ఆటగాళ్లందరూ ఒకరికొకరు కేక్ తినిపించుకుంటూ సందడి చేశారు. అంతేకాదు బౌలింగ్ కోచ్ టి దిలీప్‌కు తినిపించారు. అయితే ఈ వీడియోలోని ఒక ఫన్నీ సన్నివేశం చోటుచేసుకుంది. బుమ్రా, పంత్ జడేజాకు కేక్ తినిపించి హ్యాపీ రిటైర్మెంట్ అని చెప్పారు. దానికి జడేజా నవ్వుతూ తాను ఒకే ఫార్మాట్ కు వీడ్కోలు పలికానంటూ స్పష్టం చేశారు. ప్రపంచ కప్ గెలిచిన తర్వాత, జడేజా, రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ 20 ఫార్మాట్ నుండి రిటైర్ అయ్యారు. రోహిత్ , కోహ్లీ ఇప్పుడు టెస్ట్ క్రికెట్ నుండి కూడా రిటైర్ అయిన సంగతి తెలిసిందే. అయితే తాను ఒకే ఫార్మాట్ నుండి రిటైర్ అయ్యానని పంత్ చేసిన ప్రకటనకు జడేజా నవ్వుతూ సమాధానం ఇచ్చారు. ఈ ముగ్గురితో పాటు భారత జట్టు కోచ్ రాహుల్ ద్రవిడ్ కూడా టీం ఇండియా పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. మొత్తానికి ఈ ఫన్నీ వీడియో కాస్త నెట్టింట్లో వైరల్ అవుతోంది. కాగా భారత్-ఇంగ్లాండ్ మధ్య జరుగుతున్న ఐదు టెస్ట్‌ల సిరీస్‌లో రెండో మ్యాచ్ జూలై 2 నుండి ఎడ్జ్‌బాస్టన్‌లో జరగనుంది. తొలి మ్యాచ్‌లో ఓడిపోయిన తర్వాత భారత్ 0-1తో వెనుకబడి ఉంది. రెండో టెస్ట్‌ను గెలవడం ద్వారా సిరీస్‌ను సమం చేయడానికి ప్రయత్నిస్తుంది.



# కేశవ్ మహరాజ్ డబుల్ సెంచరీ

ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో 628 వికెట్లు తీసిన సౌతాఫ్రికా స్టార్ స్పిన్నర్ కేశవ్ మహరాజ్ అరుదైన ఘనతను సాధించాడు. టెస్ట్ ఫార్మాట్‌లో 200 వికెట్లు తీసి ఔరా అనిపించాడు. ఈ ఘనత సాధించిన దక్షిణాఫ్రికా తరపున తొలి బౌలర్‌గా నిలిచాడు. దక్షిణాఫ్రికా, జింబాబ్వే మధ్య జరిగిన తొలి టెస్టులో ఈ స్పిన్నర్ చరిత్ర సృష్టించాడు. తొలి ఇన్నింగ్స్‌లో 418/9 పరుగులు చేసి ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసిన దక్షిణాఫ్రికా, అద్భుతమైన బౌలింగ్ ద్వారా రెండో రోజు జింబాబ్వేను 251 పరుగులకు ఆలౌట్ చేసి 167 పరుగుల భారీ ఆధిక్యాన్ని సంపాదించింది. టెంబా బావుమా గాయపడటంతో దక్షిణాఫ్రికా కెప్టెన్‌గా కేశవ్ మహారాజ్ ఉన్నాడు. తొలి ఇన్నింగ్స్‌లో 3 వికెట్లు తీసి మహారాజ్ పెద్ద రికార్డు సృష్టించాడు. వియాన్ ముల్డర్ నాలుగు వికెట్లు తీసి జింబాబ్వే పతనాన్ని శాసించాడు. అరంగేట్రం చేసిన కోడి యూసుఫ్, కేశవ్ మహారాజ్ చెరో 3 వికెట్లు పడగొట్టారు. ఈ వికెట్లతో, కేశవ్ మహారాజ్ టెస్ట్ క్రికెట్‌లో డబుల్ సెంచరీ వికెట్లు పూర్తి చేశాడు. అతను టెస్టుల్లో 200 వికెట్లు పూర్తి చేశాడు. దక్షిణాఫ్రికా తరపున ఈ ఘనత సాధించిన దేశం నుండి మొదటి స్పిన్నర్ అయ్యాడు. మహారాజ్ 16.4 ఓవర్లలో 70 పరుగులకు 3 వికెట్లు పడగొట్టాడు. దక్షిణాఫ్రికా తరపున టెస్ట్ చరిత్రలో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా ఇప్పటికే నిలిచాడు. కేశవ్ మహరాజ్ హనుమాన్ భక్తుడు. వికెట్ తీసిన ప్రతిసారి అతడు దేవుడిని మొక్కడం ఆనవాయితీ. 2016లో ఆస్ట్రేలియాతో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో మహారాజ్ తన అరంగేట్రం చేశాడు. అప్పటి నుండి ఈ ఫార్మాట్‌లో క్రమం తప్పకుండా ఆడుతున్నాడు. ఫస్ట్-క్లాస్ క్రికెట్‌లో చాలా కాలం పాటు కష్టపడి పనిచేసిన తర్వాత, అతనికి జాతీయ జట్టులో అవకాశం లభించింది. ఈ ఫార్మాట్‌లో అతడు 628 వికెట్లు సాధించాడు. దక్షిణాఫ్రికా అత్యుత్తమ స్పిన్నర్. వికెట్ల పరంగా దక్షిణాఫ్రికాకు చెందిన రెండవ అత్యంత విజయవంతమైన స్పిన్నర్ హ్యూ టేఫీల్డ్. ఈ జాబితాలో పాల్ ఆడమ్స్ మూడవ స్థానంలో ఉన్నారు. పాల్ హారిస్, నిక్కీ బోజే నాలుగు, ఐదవ స్థానంలో ఉన్నారు.

నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..





# అదిరిపోయేలా హరిహర వీరమల్లు ట్రైలర్

### కింగ్‌డమ్ మూవీ చూసాక చెప్పంది హైట్ క్రియేట్ చేసిన నిర్మాత నాగవంశీ





పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తొలిసారి నటిస్తున్న పిరియాడిక్ యాక్షన్ డ్రామా 'హరి హర వీరమల్లు' సినిమాపై ప్రేక్షకుల్లో భారీ ఆసక్తి నెలకొంది. తొలుత జూన్ 12న విడుదల కావాల్సిన ఈ చిత్రం, కొన్ని కారణాల వల్ల జూలై 24కు వాయిదా పడింది. అయితే ఈ లోపు అభిమానుల్లో ఉత్సాహం పెంచేందుకు జూలై 3న ట్రైలర్‌ని విడుదల చేయనున్నట్టు చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది.అయితే ఈ ట్రైలర్‌పై నిర్మాత నాగవంశీ సోషల్ మీడియా వేదికగా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.మీరు ఏమి ఊహిస్తున్నారో నాకు తెలియదు? కానీ జూలై 3న రండి. మీకో పెద్ద సర్‌ప్రైజ్ ఉంది!హరిహర వీరమల్లు ట్రైలర్ అసాధారణంగా ఉంటుంది. మీరు గతంలో ఎప్పుడు పవన్‌ని చూడని విధంగా చూస్తారు. అంతేకాదు దానిని ఫీల్ అవుతూనే దానిని గురించి చర్చిస్తారంటూ హైప్ క్రియేట్ చేశారు. ఈ వ్యాఖ్యలతో ఫ్యాన్స్ లో ట్రైలర్‌పై అంచనాలు ఆకాశాన్ని అంటుతున్నాయి. పవన్ కళ్యాణ్ యాక్షన్, డైలాగ్ డెలివరీ, స్క్రీన్ ప్రెజెన్స్ ఎలా ఉంటుందో చూడాలని వారు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ చిత్రం రెండు భాగాలుగా రూపొందుతోంది. పవన్ కళ్యాణ్ ఇందులో ఓ పోరాట యోధుడి పాత్రలో కనిపించనున్నారు. నిధి అగర్వాల్ హీరోయిన్‌గా నటిస్తుండగా, మ్యూజిక్ డైరెక్టర్ గా ఎం.ఎం. కీరవాణీ సంగీతాన్ని అందిస్తున్నారు. షూటింగ్, పోస్ట్ ప్రొడక్షన్ పనులు దాదాపు పూర్తయిన ఈ సినిమా జూలై 24న ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ కానుంది. పీరియాడిక్ బ్యాక్‌డ్రాప్, గ్రాండ్ యాక్షన్ ఎలిమెంట్స్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమా, తెలుగు ప్రేక్షకులకే కాకుండా పాన్ ఇండియా స్థాయిలో ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించనుంది. మరోవైపు నిర్మాత నాగ వంశీ తాజాగా విజయ్ దేవరకొండ నటిస్తున్న 'కింగ్‌డమ్' సినిమా గురించి కూడా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా పై సోషల్ మీడియాలో ట్రోల్స్ వస్తున్న విషయం తెలిసిందే. దీనిపై నాగ వంశీ స్పందిస్తూ..'కింగ్‌డమ్‌కు సంబంధించి ఏ పోస్ట్ చేసినా ట్రోల్స్ వస్తున్నాయనేది నిజం. కాకపోతే నన్ను నమ్మండి? సినిమా విడుదలయ్యాక, వెండితెరపై అద్భుతం చూపించేందుకు మా టీమ్ ఎంతో కష్టపడుతోంది. ఈ మూవీ చూసిన తర్వాత మీరు ఫీల్ అయ్యే అనుభవం అసాధారణంగా ఉంటుంది అని తెలిపారు.

# మిల్కీ బ్యూటీ మెరుపులు తగ్గలేదు




మిల్కీ బ్యూటీ తమన్నా ఇండస్ట్రీలో అడుగు పెట్టి దాదాపుగా రెండు దశాబ్దాలు అవుతోంది. ఈమె మొదటి తెలుగు సినిమా శ్రీ విడుదల అయ్యి 20 ఏళ్లు కావస్తుంది. ఈమె వయసు సైతం అదే స్థాయిలో పెరుగుతూ వచ్చింది. అయినా కూడా అందం మాత్రం తగ్గడం లేదు. వయసుతో పాటు అందం తగ్గుతుంది అంటారు. కానీ మిల్కీ బ్యూటీకి అలా జరగలేదు. వయసు పెరిగినా కొద్ది మిల్కీ బ్యూటీ అందం పెరుగుతుందా ఏంటి అన్నట్లుగా ఈమె బ్యూటీ ఉందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. సోషల్ మీడియాలో తమన్నా అందాల ఆరబోత ఫోటోలు ఎప్పటికప్పుడు వైరల్ అవుతూ ఉంటాయి. మరోసారి ఈ అమ్మడి అందాల ఫోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఇండస్ట్రీలో ఈమె జోరు తగ్గినప్పటికీ ఇన్‌స్టాగ్రామ్‌లో మాత్రం తగ్గడం లేదు. సౌత్ హీరోయిన్స్‌లో అతి కొద్ది మందికే సాధ్యం అయిన ఇన్‌స్టా ఫాలోవర్స్‌ను ఈమె సొంతం చేసుకుంది. దాదాపుగా 30 మిలియన్‌ల ఫాలోవర్స్‌ను కలిగి ఉన్న ఈ అమ్మడు రెగ్యులర్‌గా అందమైన ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. తాజాగా ఈమె ఒక పార్టీకి హాజరు అయింది. ఆ పార్టీకి సంబంధించిన ఫోటోలను షేర్ చేసింది. ఆ ఫోటోల్లో ఈ అమ్మడి అందం ఏమాత్రం తగ్గలేదని, తమన్నా మెరుపులు ముందు ముందు మరింతగా ఉండబోతున్నాయి అన్నట్లుగా చెప్పకనే చెబుతున్నట్లు ఉన్నాయి అంటూ నెట్టింట కామెంట్స్ వస్తున్నాయి. ప్రస్తుతం ఈ అమ్మడి ఫోటోలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. క్లీవేజ్ షో తో ఈ అమ్మడు చేసిన సర్‌ప్రైజ్‌కి అంతా కూడా వావ్ అంటున్నారు. ఇలాంటి అందాల ఆరబోత ఫోటోలు గతంలో చాలా చూశాం. అయితే తమన్నా ఇండస్ట్రీలో జోరు తగ్గడంతో అందం తగ్గిందని కొందరు చేస్తున్న విమర్శలకు ఈ ఫోటోలు సమాధానం అన్నట్లుగా ఉన్నాయని అభిమానులు కామెంట్ చేస్తున్నారు. క్లీ వేజ్ షో ఫోటోలతో తమన్నా చూపు తిప్పుకోనివ్వడం లేదు. ఈ స్థాయిలో అందాల ఆరబోత కేవలం తమన్నాకే సాధ్యం. ఇండస్ట్రీలో అడుగు పెట్టి రెండు దశాబ్దాలు అవుతున్నా ఇంతగా అందంగా కనిపించడం చాలా అరుదుగా చూస్తూ ఉంటాం. తమన్నా ముందు ముందు మరిన్ని పెద్ద సినిమాల్లో నటించాలని అభిమానులు కోరుకుంటున్నారు.



# బీచ్‌లో సిస్టర్స్ రచ్చ రచ్చ

టాలీవుడ్ స్టార్ హీరోయిన్స్‌లో కాజల్ అగర్వాల్ ఒకరు అనడంలో సందేహం లేదు. సుదీర్ఘ కాలంగా కాజల్ అగర్వాల్ టాలీవుడ్‌లో కొనసాగుతోంది. గత రెండు మూడు సంవత్సరాలుగా కాజల్ సినిమాలు తగ్గాయి, కానీ ఆమెకు ఉన్న క్రేజ్ మాత్రం తగ్గలేదు. పెళ్లి చేసుకుని, తల్లి అయిన తర్వాత కూడా ముందులా నటించేందుకు సిద్ధంగా ఉన్నప్పటికీ టాలీవుడ్‌లో ఆమెకు మునుపటి మాదిరిగా సినిమా ఆఫర్లు రావడం లేదు. తెలుగు సినిమా ఇండస్ట్రీలో ఈ అమ్మడికి ఉన్న గౌరవం గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. హీరోయి-న్‌గా కాజల్ చేసిన ఎన్నో సినిమాలు సూపర్ డూపర్ హిట్‌గా నిలిచాయి. కేవలం టాలీవుడ్‌లోనే కాకుండా ఇతర భాషల్లోనూ నటించి మెప్పించిన ముద్దుగుమ్మ కాజల్ అగర్వాల్ అనే విషయం తెల్సిందే. ఇటీవల మంచు విష్ణు హీరోగా వచ్చిన 'కన్నప్ప' సినిమాలోనూ అత్యంత కీలకమైన పార్వతిదేవి పాత్రలో కాజల్ అగర్వాల్ నటించి మెప్పించింది. ఈ మధ్య కాలంలో లీడ్ రోల్స్ కాకుండా ఇలా గెస్ట్ అప్పియరెన్స్ ఇస్తూ వస్తున్న కాజల్ అగర్వాల్ ఛాన్స్ లభిస్తే లేడీ ఓరియంటెడ్ సినిమాల్లో నటించేందుకు, యాక్షన్ సీన్స్ కు కూడా రెడీ అన్నట్లుగా చెప్పుకొచ్చింది. హీరోయిన్‌గా సుదీర్ఘ కాలంగా కొనసాగుతున్న కాజల్ అగర్వాల్ ఇప్పటికీ అదే అందం, అదే ఫిజిక్‌తో చూపు తిప్పుకోనివ్వడం లేదు. తాజాగా మరోసారి కాజల్ అగర్వాల్ ఫోటోలు ఇన్‌స్టాలో వైరల్ అవుతున్నాయి. ఈసారి ఆమె సిస్టర్ నిషా అగర్వాల్‌తో ఉన్న ఫోటోలు కావడంతో పాటు బీచ్‌లో బికినీలో ఉండటంతో మరింతగా చూపు ఆకర్షిస్తున్నాయి.ల కాజల్ అగర్వాల్ పుట్టిన రోజు సందర్భంగా ట్రిప్‌కు వెళ్లినట్లు తెలుస్తోంది. ఆ ట్రిప్‌లో తీసుకున్న ఫోటోలను అప్పుడప్పుడు షేర్ చేస్తూ వస్తుంది. తాజాగా నిషా అగర్వాల్ షేర్ చేసిన ఫోటోలు వైరల్ అయ్యాయి. కాజల్ అగర్వాల్‌కి బీచ్‌లో కూర్చుని ముద్దు పెట్టడం అందరి దృష్టిని ఆకర్షించింది. ఇద్దరు సిస్టర్స్ బీచ్‌లో బికినీలో ఉన్నారు. సాధారణంగానే ముద్దుగుమ్మలు బీచ్‌లో బికినీలో ఉంటే చూపు తిప్పడం కష్టం. అలాంటిది ఇద్దరు సిస్టర్స్ బికినీలో ఉండటంతో చూపు తిప్పలేక పోతున్నాం అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. కాజల్ అగర్వాల్ మాత్రమే కాకుండా నిషా అగర్వాల్ కూడా చాలా అందంగా ఉందని నెట్టింట కామెంట్స్ వినిపిస్తున్నాయి.

# జూలై 11న మిరపకాయ్ రీ రిలీజ్



మాస్ మహారాజ రవితేజ మళ్లీ తన అభిమానులకు ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్ మూవీని అందించేందుకు రెడీ అయ్యాడు. రవితేజ నటించిన 'మిరపకాయ్' మూవీ గురించి అందరికీ తెలిసిందే. ఈ సినిమాను దర్శకుడు హరీష్ శంకర్ తెరకెక్కించగా, ఈ సినిమాలో రవితేజ యాక్టింగ్‌కు ప్రేక్షకులు ఫిదా అయ్యారు. ఇప్పుడు ఈ సినిమాను రీ-రిలీజ్ చేసేందుకు చిత్ర యూనిట్ రెడీ అవుతోంది. జులై 11న 'మిరపకాయ్' చిత్రాన్ని రీ-రిలీజ్ చేస్తున్నట్లు మేకర్స్ అనౌన్స్ చేశారు. హనుమాన్ మీడియా ఈ సినిమాను రీ రిలీజ్ చేస్తున్నారు, ఈ సినిమాలో అందాల భామ రిచా గంగోపాధ్యాయ్, దీక్షా సేత్ హీరోయిన్లుగా నటించగా, రమేష్ పుప్పల ఈ చిత్రాన్ని ప్రొడ్యూస్ చేశారు. థమన్ ఈ సినిమాకు సంగీతాన్ని అందించారు. 'మిరపకాయ్' మూవీ రీ-రిలీజ్ కోసం అభిమానులు ఎంతగానో ఎదురు చూస్తున్నారు. అయితే ఈ సినిమాలో హీరోయిన్స్‌తో పాటు ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నది మరో క్యారెక్టర్.. రిచా గంగోపాధ్యాయ్ ఫ్రెండ్ పాత్రలో కనిపించిన స్నిగ్ధ. నటనా శైలితో పాటు తన ప్రత్యేకమైన వాయిస్‌తో ప్రేక్షకులను ఆకట్టుకున్న స్నిగ్ధ, అప్పట్లో బాగా పాపులర్ అయ్యింది. తాజాగా 'మిరపకాయ్' రీ-రిస్ట్ ప్రకటన వెలువడిన నేపథ్యంలో, స్నిగ్ధ సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. 'మాస్ రాజా రవితేజ కుమ్మేసిన బ్లాక్‌బస్టర్ 'మిరపకాయ్' మళ్లీ థియేటర్లలోకి వస్తోంది. తప్పకుండా చూడండి!' అంటూ ఆమె ఓ పోస్ట్ కూడా చేసింది. అయితే ఆమె పూర్తిగా గుర్తుపట్టలేనంతగా మారిపోయింది.



# అల్లరి నరేశ్ ఆల్కహాల్ మూవీ

టాలీవుడ్‌లో మంచి టాలెంట్ ఉన్న ఆర్టిస్ట్‌లో అల్లరి నరేష్ కూడా ఒకరు. నటన పరంగా ప్రాణం పెట్టి ప్రేక్షకులకి మంచి వినోదం పంచేందుకు ఎంతో ప్రయత్నిస్తుంటారు. తన నటనతో ఎంత నవ్వించగలడో అంతే రీతిలో ఏడిపించగలడు ఈ అల్లరోడు. ఒకప్పుడు కామెడీ సినిమాలే చేసిన అల్లరి నరేష్ ఇప్పుడు జానర్ మార్చి సాలిడ్ కంటెంట్ ఉన్న సినిమాలు చేస్తున్నాడు. ఇప్పుడు అల్లరి నరేష్ తన 63వ సినిమాతో బిజీగా ఉండగా, ఈ మూవీకి సంబంధించి క్రేజీ అప్‌డేట్ ఇచ్చారు మేకర్స్. అల్లరి నరేష్ తన కెరీర్‌లో సెకండ్ ఇన్నింగ్స్‌ను విభిన్న కథలతో విజయవంతంగా ముందుకు నడిపిస్తున్నాడు. నటనతో ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నారు. తాజాగా ఆయన మెహర్ తేజ్ దర్శకత్వంలో ఓ నూతన చిత్రంలో నటిస్తున్నారు. ఇది అల్లరి నరేష్ కెరీర్‌లో 63వ చిత్రంగా రూపుదిద్దుకుంటోంది. ఈ రోజు అల్లరి నరేష్ పుట్టినరోజు సందర్భంగా, సినిమా యూనిట్ టైటిల్ మరియు ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదల చేసింది. ఈ సినిమాకు 'ఆల్కహాల్' అనే ఆసక్తికరమైన టైటిల్‌ను ఖరారు చేశారు. ఈ పోస్టర్‌లో నరేష్ ఆల్కహాలిజం లో మునిగి పోయినట్టుగా కనిపిస్తున్నారు. ఇది ఒక భ్రమ, వాస్తవికత మధ్య నడిచే కథ అని అర్థమవుతోంది. ఈ సినిమాను శ్రీకర స్టూడియోస్ సమ-ర్పణలో, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్తో కలిసి సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై సూర్యదేవర నాగవంశీ మరియు సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. రుహాని శర్మ ఈ చిత్రంలో కథానాయికగా నటిస్తుండగా, గిబ్రాన్ సంగీతాన్ని అందిస్తున్నారు. వివిధ భావోద్వేగాలతో నిండి ఉండే ఈ సినిమా, అల్లరి నరేష్‌కి మరో హిట్‌గా నిలవనుందని సినీ వర్గాలు ఆశిస్తున్నారు.ఇక ఈ రోజు అల్లరి నరేష్ బర్త్ డే కాగా, ఆయనకి సోషల్ మీడియాలో అభిమానుల నుండే కాక సినీ ప్రముఖుల నుండి కూడా పెద్ద ఎత్తున శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి.

Printed, Published and Owned by **SHAIK FAREED,** and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 6-1-303, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: **SHAIK FAREED. RNI NO : TGTEL/25/A0100** Email: netisakshinews@gmail.com. Phone No: **9119949944, 966605221**

# రోడ్డు ప్రమాదమే ఆ కుటుంబానికి శాపంలా మారింది

- బావిలో దూకి తండ్రి ఆత్మహత్య..
- రెండున్నర ఏళ్ల క్రితం రోడ్డు ప్రమాదంలో కొడుకు మృతి..
- రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలపాలైన కూతురు ఆరోగ్య పరిస్థితి ఆందోళన

**నేటి సాక్షి పాలేరు, జూన్ 30 :** దురదృష్ట వశాత్తూ జరిగిన ఓ రోడ్డు ప్రమాదం ఒక కుటుంబాన్ని చిన్నాభిన్నం చేసింది. ఇప్పుడు ఆ కుటుంబ విషాద గాథ పలువురినీ కంట తడి పెట్టిస్తుంది.. రెండేళ్ల క్రితం 365 బిబి జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదం వారి కుటుంబానికి పెద్ద శాపంగా మారి నిండు ప్రాణాలను బలికొన్నది.. వివరాలు ఇలా ఉన్నాయి.. కూసుమంచి మండలం ధర్మతండ గ్రామానికి చెందిన జర్పుల పరశురాం(35) ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు.. కొంత కాలం క్రితం కొడుకు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం , అదే రోడ్డు ప్రమాదంలో కూతురుకి తీవ్రంగా గాయాలు అయ్యాయి.. వెరసి తాహతుకు మించి అప్పులు చేయడం.. కూతురు ఆరోగ్యంపై ఆందోళనతో ఉన్న పరశురాం ఆదివారం రాత్రి సమయంలో బావిలో దూకి



ఆత్మహత్యకు పాల్పడ్డాడు .. మృతునికి భార్య, ఒక కొడుకు, కూతురు ఉండగా.. రెండున్నర ఏళ్ళక్రితం ఖమ్మం పట్టణంలో ఎంసెట్ ఎంట్రన్స్ ఎగ్జామ్స్ రాసి తిరిగి వస్తుండగా జీళ్ళచెరువు గ్రామ సమీపాన జాతీయ రహదారిపై కారు ,బైక్ ఢీకొన్న ఘటనలో పరశురాం కొడుకు అక్కడికి అక్కడే మృతి చెందగా ,కూతురు తీవ్రగాయాలపాలై పరిస్థితి విషయంగా ఉండడంతో చికిత్స నిమిత్తం హైద్రాబాద్ లోని యశోద హాస్పిటల్ కి తరలించారు.. అప్పటి నుండి కూతురు వైద్య ఖర్చులకు 30 లక్షలకు పైగా అయ్యాయి.. విషయం తెలుసుకున్న అనేక మంది దాతలు సహాయం చేసినప్పటికి ఇంకా కూతురు ఆరోగ్యం కుదుటపడకపోవడం ప్రతి నెల 50 వేల వరకు వైద్యానికి ఖర్చు అవ్వడం మరోవైపు అప్పుల బాధలు ఎక్కువవడంతో ఆదివారం మనస్తాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడ్డాడు.. పరశురాం మరణ వార్తతో సొంత ఊరులో విషాద ఛాయలు అలుముకున్నాయి.. మండల ప్రజలు వారికి కుటుంబ గాధను సోషల్ మీడియాలో చర్చించుకుంటూ తమ బాధను వ్యక్తం చేస్తున్నారు.. ఏదైనా ఒక కుటుంబం రోడ్డుమీద పడింది

**ప్రభుత్వంమే ఆదుకోవాలని ..**

బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడిన జర్పుల పరశురాం కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉండాలని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు.. అసలుకే నిరుపేద కుటుంబం రెక్కాడితే గాని డొక్కాడని ఆ కుటుంబంలో ఇంటి పెద్ద దిక్కుగా ఉన్న పరశురాం ఆత్మహత్యతో భార్య ,కూతురు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు.. మరోవైపు మృతుని కూతురు ఆరోగ్యం పరిస్థితి ఆందోళనగానే ఉండడం వైద్య ఖర్చులకు రూపాయ లేని పరిస్థితిని అర్థం చేసుకొని ప్రభుత్వం స్పందించి వారి కుటుంబానికి అండగా నిలబడాలని కోరుతున్నారు...

# శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలి

- పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారి సేవలు స్ఫూర్తివంతం.
- పేట జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్

**నేటి సాక్షి, నారాయణ పేట, జూన్ 30 :** విధి నిర్వహణలో అందరి మన్ననలు అందుకొని పదవీ విరమణ పొందుతున్న ఎస్.ఐ కే.బాలబ్రహ్మం ని శాలువా, పులమాలలతో ఘనంగా సత్కరించిన జిల్లా ఎస్పీ. సోమవారం రోజు జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో పదవి విరమణ పొందిన కోస్గి ఎస్సై -2 బాల బ్రహ్మం గారిని కుటుంబ సభ్యులను ఎస్పీ శ్రీ యోగేష్ గౌతం ఐపీఎస్ ఘనంగా సత్కరించారు. 1985 బ్యాచ్ కి చెందిన ఎస్సై బాల బ్రహ్మం పోలీస్ శాఖలో కానిస్టేబుల్ నుండి వివిధ హొదాల్లో 10 పోలీస్ స్టేషన్లలో 40 సంవత్సరాల సర్వీస్ పూర్తిచేసుకుని పదవి విరమణ పొందుతున్నందున ఎస్సై నీ కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ.. పదవి విరమణ పొందుతున్న ఎస్సై బాలబ్రహ్మం పోలీస్ శాఖలో ఎన్నో రకాల త్యాగాలతో పాటు కుటుంబ సభ్యులకు దూరంగా ఉంటూ ప్రజలకు సేవలందించడం ఎంతో గర్వకారణమన్నారు. ప్రతి ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పదని అన్నారు.



విజయవంతంగా సర్వీస్ పూర్తి చేసిన అధికారుల సేవలను ఈ సందర్భంగా గుర్తు చేస్తూ వారి అనుభవం, సేవలు భవిష్యత్ తరాలకు ఎంతో స్ఫూర్తివంతంగా నిలుస్తాయని చెప్పారు. సుధీర్ఘకాంగా విధులు నిర్వహించి పదవీవిరమణ చేసిన మీ సేవలను మరువమని, పదవీవిరమణ చేసిన మీరు కుటుంబంలో ఎలాంటి సమస్య వచ్చిన తనను సంప్రదించ వచ్చని పోలీసు రిటైర్ మెంట్ కేవలం తన వృత్తికే, కాని తన వ్యక్తిత్వానికి కాదు అని అన్నారు. పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావిజీవితం ఆయు రారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షినారు. పోలీస్ శాఖలో ఫిట్నెస్ ముఖ్యమని 40 ఏళ్ల సర్వీస్ పూర్తి చేసి ఇంకా పూర్తిగా ఫిట్ గా ఉన్నందున ఎస్సైని ఎస్పీ గారు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కోస్గి సీఐ సైదులు, శివశంకర్, కుటుంబ సభ్యులు భార్య శ్యామలమ్మ, పిల్లలు మమత, నరేందర్, నందకిషోర్ మరియు ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నిర్మూలనకై విద్యార్థులు కృషి చేయాలి

## జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఐపీఎస్

**నేటి సాక్షి, కొమరం భీమ్ ఆసిఫాబాద్ ప్రతినిధి జూన్ 30 :** మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణ నిర్మూలనకై ప్రభుత్వ జూనియర్ కళాశాల కాగజ్ నగర్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ శ్రీ కాంతిలాల్ పాటిల్ ఐపిఎస్ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణ నిర్మూలనకై ఈ రోజు కాగజ్ నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఐపీఎస్ గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ.. మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా నిర్మూలనకై ప్రజలు, యువత, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని, ఎస్పీ గారు అన్నారు. మాదకద్రవ్యాల దుర్వినియోగం వలన కలిగే చెడు పరిణామాలను గుర్తించాలని, గంజాయి, డ్రగ్స్ బారినపడి యువత జీవితాలు కోల్పోతున్నారని అన్నారు. యువత మంచి లక్ష్యాలను పెట్టుకొని వాటిని సాకారం చేసే దిశగా అడుగులు వేయలే కానీ డ్రగ్స్ కు బానిసలుగా మారకూడదన్నారు. యువత అభ్యున్నతికి అవరోధంగా నిలుస్తున్నా గంజాయి, డ్రగ్ వంటి మాదకద్రవ్యాలను సమాజం నుండి సమూలంగా నిర్మూలించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. జిల్లాలో ఎక్కడైనా గంజాయి వంటి ఇతర మాదకద్రవ్యాలను విక్రయించినా, అక్రమ రవాణా చేసినా, వినియోగించినట్లు గుర్తించినట్లైతే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1908 లేదా 8712670551నంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించవలసిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డా. రవిచంద్ర, కాగజనగర్ టౌన్ సీఐ



ప్రేమ్ కుమార్ , ఎస్.ఐ లు సుధాకర్, సురేష్, కళాశాల యాజమాన్యం, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు. మాదకద్రవ్యాల నిర్మూలన కొరకు జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు ఈరోజు నిర్వహించిన కార్యక్రమాలు. పాఠశాల కళాశాలలో విద్యార్థులకు, వివిధ గ్రామాల్లో ప్రజలకు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలపై ఆయా పోలీస్ స్టేషన్స్ లో సబ్ ఇన్స్పెక్టర్స్, సర్కిల్స్ పరిధిలో సర్కిల్ ఇన్స్పెక్టర్స్, జిల్లావ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎస్పీ గారు తెలిపారు. ఆసిఫాబాద్ డివిజన్ లో ఈ రోజు నిర్వహించిన కార్యక్రమాలు 1. ఆసిఫాబాద్ - సెయింట్ జోన్స్ పాఠశాల 2. వాంకిడి - జెడ్పిహెచ్ఎస్, ఇందాని 3. కేరామెరి - ఆశ్రమ పాఠశాల, జరీ 4. జైనూర్ - ప్రభుత్వ జూనియర్ కళాశాల జైనూర్, రాసిమెట్ట, బూసిమెట్ట గ్రామ ప్రజలకు. 5. సిర్పూర్ యు- పంగిడి బాయ్స్ హాస్టల్, పంగిడి, బాబ్జిపేట్ గ్రామ ప్రజలకు. 6. లింగాపూర్- ఎంపీయూపీఎస్ మామిడిపల్లి 7. రెబ్బెన - టి జి ఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ జూనియర్ కాలేజ్ 8. తిర్యాని - ఆశ్రమ పాఠశాల రొంపల్లి కాగజ్నగర్ డివిజన్లో ఈరోజు అవగాహన కార్యక్రమాలు 1. కాగజ్ నగర్ టౌన్ - ప్రభుత్వ జూనియర్ కళాశాల కాగజ్నగర్ 2. కాగజ్నగర్ రూరల్ - మైనార్టీ బాయ్స్ రెసిడెన్షియల్ స్కూల్,బలగల 3. ఇస్ గాం - జెడ్ పి హెచ్ ఎస్ గన్నారం, దుర్గా నగర్, గన్నారం ప్రజలకు. 4. దహేగాం - జడ్పీహెచ్ఎస్ చిన్న రాస్పల్లి 5. పెంచికల్పేట్ - కేజీబీవీ 6. కౌటాల - జెడ్పిహెచ్ఎస్ గుండాయిపేట్ 7. సిర్పూర్ టి- జెడ్పిహెచ్ఎస్ సిర్పూర్ టి, చింతకుంట గ్రామ ప్రజలకు. 8. చింతల మానేపల్లి - దిందా ప్రాథమిక పాఠశాల, గూడెం, దిందా గ్రామాల ప్రజలకు. 9. బెజ్జూర్ - ఆశ్రమ పాఠశాల సోమిని పైన తెలిపిన పాఠశాల లేదా కళాశాలలో మాదకద్రవ్యాల దుర్వినియోగం వలన కలిగి నష్టాల గురించి విద్యార్థులకు ఎస్సైలు సీఐల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఎవరైనా చెడు వ్యసనాలకు లేదా డ్రగ్స్ కి అలవాటు పడితే వెంటనే 1908 లేదా 8712670551 నెంబర్ కి సంప్రదించాలని ఎస్పీ గారు తెలిపారు.

# కందుకూర్ రైతులకు జొన్నల బ్యాగ్స్ పంపిణీ

## మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణా నాయక్, సిహెచ్.యాదయ్య

**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో మహేశ్వరం మార్కెట్ కమిటీ కార్యాలయము దగ్గర కందుకూరు మండల రైతులకు జొన్నలు బ్యాగ్స్ 4 కిలోల కిట్స్ అధిక నాణ్యత గల, జన్యుపరంగా స్వచ్ఛమైన విత్తనాలు,ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ నాయక్, వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య, ఏడిఏ ఎం. సుధారాణి కందుకూరు మండల వ్యవసాయ అధికారి వై. లావణ్య ఏఈఓ శ్రీహరి,మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ శివగల యాదయ్య, వెంకట్ రెడ్డి, అల్లే బిక్షపతి, ప్రశాంత్ కుమార్, సురేందర్, జావిద్, యుగేందర్ గౌడ్, పుష్ప దర్శన్, తదితరులు పాల్గొన్నారు




# కనబడుటలేదు....



**నేటిసాక్షి నారాయణపేట, జూన్ 30 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో నా కూతురు హారిక కనుబడుటలేదని బాలిక తండ్రి తెలిపారు. స్థానిక విలేఖర్లతో ఆయన మాట్లాడుతూ గద్వాల్ జిల్లా , ఐజా మండలం, ఉప్పల గ్రామానికి చెందిన జి.హారిక తండ్రి జి.హనుమంతు వయసు 11 సంవత్సరాలు తేదీ 29-6-2025 ఉదయం 11గంటలకు మహాత్మా గాంధీ జ్యోతిబా పూలె మరికల్ పాఠశాల కు చెందిన హారిక ను తన తండ్రి హనుమంతు ఉప్పల గ్రామం నుంచి మరికల్ పాఠశాలకు తీసుకుని వెళ్లారు, అక్కడ నుంచి ఆ అమ్మాయి తప్పించుకుని వెళ్లి పోయింది. అక్కడ ఎంత వెతికిన కనబడుట లేదని ఆయన తెలిపారు.

# శివాలయాన్ని సందర్శించిన భీష్మ ఫౌండేషన్ చైర్మన్



**నేటి సాక్షి,నారాయణపేట, జూన్ 30 :** నారాయణపేట జిల్లా లోని నిడుగుర్తి గ్రామంలోని పురాతన శివాలయాన్ని సోమవారం భీష్మ ఫౌండేషన్ సభ్యులు, గ్రామస్తులు, దేవాలయ నిర్వాహకులతో కలిసి సందర్శించిన భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి దేవాలయంలో పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అంతకుముందు గ్రామంలో దేవాలయ సందర్శనకు విచ్చేసిన రాజ్ కుమార్ రెడ్డి గారికి డప్పు వాయిద్యాలు, మేళతాళాలతో దారి పొడువున ఘన స్వాగతం పలికారు. నిర్మాణంలో ఉన్న దేవాలయం గురించి నిర్వాహకులు, గ్రామస్తులు రాజ్ కుమార్ రెడ్డి గారికి వివరించారు.

# 'జన ప్రతిధ్వని వేదిక' మహిళ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలిగా ..

**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :**



'జన ప్రతిధ్వని వేదిక' (ఎన్జీఓ) స్వచ్ఛంద సంస్థ అనుబంధ కమిటీలోని మహిళ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలిగా మధురిమ నియామకం అయ్యారు. సోమవారం రోజున సంస్థ రాష్ట్ర అధ్యక్షులు బాస మహేష్..మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలిగా కోరుట్ల పట్టణానికి చెందిన గాండ్ల మధురిమ ను నియమిస్తూ నియామక పత్రం జారీ చేశారు. వీరి నియామకం వెంటనే అమలులోకి వస్తుందని మహేష్ నియామక పత్రంలో పేర్కొన్నారు. ఈ నియామకం సందర్భంగా మధురిమ మాట్లాడుతూ..తనపై నమ్మకంతో పెట్టిన బాధ్యతకు న్యాయం చేయుటకు రాష్ట్రములో మహిళలకు జరుగుతున్న అన్యాయాల పై ఎప్పటికప్పుడు చట్టపరమైన సలహాలు సూచనలు తీసుకుంటూ బాధితులకు అండగా నిలవడంతో పాటు రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు జన ప్రతిధ్వని వేదక (ఎన్జీఓ) స్వచ్ఛంద సంస్థ బలోపేతానికి ఆశయాల సాధనకు ఎల్లవేళలా కృషి చేస్తానని మధురిమ తెలిపారు.

# బదిలీపై వెళ్లిన కోర్ట్ సూపరింటెండెంట్



**నేటి సాక్షి, కోరుట్ల టౌన్ (గణేష్ గొల్లపల్లి) :** కోరుట్ల కోర్ట్‌లో సూపరింటెండెంట్‌గా విశిష్ట సేవలందించిన మంజుల కు సాధారణ బదిలీలో భాగంగా II ADJ కోర్ట్, జగిత్యాలకు బదిలీ అయ్యారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని కోరుట్ల బార్ అసోసియేషన్ తరఫున సూపరింటెండెంట్ మంజుల ను బార్ అసోసియేషన్ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు బైరి విజయ్ కుమార్ , ప్రధాన కార్యదర్శి కొంపల్లి సురేష్, ఖజానాదారు చింతకింది ప్రేమ్, క్రీడల కార్యదర్శి సుతారి నవీన్, సీనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ చాప వందన, జూనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ రాసాభక్తుల రాజ శేఖర్, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

ప్రభాత నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలుగా..



# అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వండి

## ధర్మసమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ గువ్వల శివరాజ్



**నేటి సాక్షి,నారాయణపేట జూన్ 30 :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల అర్హుల ఎంపిక విషయంలో జిల్లా వ్యాప్తంగా తీవ్రమైన అవకతవకలు జరిగాయి కేవలం కాంగ్రెస్ కార్యకర్తలను మాత్రమే అర్హులుగా గుర్తించి ఎంపిక చేయడం జరిగింది. కావున జిల్లా కలెక్టర్ గారు ప్రత్యేకమైన చొరవ తీసుకొని అధికారులతో స్వయంగా ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక జాబితాను పున: పరిశీలించి వాస్తవంగా ఇల్లు లేని నిరుపేదలకు అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయవలసిందిగా ధర్మ సమాజ్ పార్టీ నారాయణపేట జిల్లా నాయకులు వినతి పత్రం ఇవ్వడం జరిగింది చేయడం జరిగింది ఈ సందర్భంగా ధర్మ సమాజం పార్టీ నారాయణపేట జిల్లా కన్వీ నర్ గువ్వల శివరాజ్ మాట్లాడుతూ మన దేశానికి స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు అవుతుంది నారాయణపేట జిల్లాల్లోని చాలా గ్రామాలలో చాలా కుటుంబాలకు ఉండటానికి ఇల్లు లేదు అందుకని జిల్లా కలెక్టర్ గారు ప్రత్యేకమైన చొరవ తీసుకొని మండల గ్రామ అధికారులతో చర్చించి ఇంతవరకే ఎంపిక చేసిన ఇందిరమ్మ ఇళ్ల జాబితాను పున: పరిశీలించి ఇల్లులేని వారికీ పూరి గుడిసెలో నివసిస్తున్నటువంటి కుటుంబాలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయగలరని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు పోర్ల దేవిడ్ మహారాజ్,బలిజ వీరేష్, ఈశ్వర్,అశోక్ మహారాజ్, నరసింహ మహారాజ్ అంజి,పరశురాం, అరుణ్,అంజి, ఎస్ నరసింహ మహారాజ్, తదితరులు పాల్గొన్నారు.

# పదవి విరమణ సన్మాన మహోత్సవం



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని బడంగ్ పేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ ఉపాధ్యాయులుగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహించిన బుస్సు వెంకట నారాయణ రెడ్డి ఉద్యోగ విరమణ సన్మాన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయులుగా ఉద్యోగ విరమణ చేపడుతున్న నారాయణ రెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేశారు. నేటి బాలలే రేపటి పౌరులు అని నానుడి ఉండేది అటువంటి బాలలను రేపటి తరాలకు ఆదర్శప్రాయంగా ఉండేందుకు వారికి విద్యా బుద్ధులతో పాటు క్రమ శిక్షణ నేర్పడంలో అందరి కన్నా ఉపాధ్యాయులుగా పాత్ర కీలకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు పెద్దబావి సుదర్శన్ రెడ్డి, నాయకులు రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, గట్టు బాలకృష్ణ, బొల్లపల్లి కుమార్, ఉపాధ్యాయులు జగదీశ్వర్ రెడ్డి, వెంకట రమణ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, రాజశేఖర్, సంగీత, పరమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షుడు ఆకస్మిక మృతి

## పరామర్శించిన కాంగ్రెస్ జిల్లా నాయకులు



**నేటి సాక్షి, నారాయణపేట, జూన్ 30:** నారాయణపేట జిల్లా లోని మరికల్ మండల కేంద్రానికి చెందిన ఆర్యవైశ్య సంఘం పూరి బసవరాజ్(97) అనారోగ్యంతో ఆకస్మికంగా మృతి చెందారు. సోమవారం నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు సుజేంద్ర శెట్టి,ఎస్. సూర్య మోహన్ రెడ్డి, మండల నాయకులు బసవరాజ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. సూర్య మోహన్ రెడ్డి వెంట గొల్ల కృష్ణయ్య, మరికల్ మండల అధ్యక్షులు బేలగొంది వీరన్న, పట్టణ అధ్యక్షుడు హరీష్ కుమార్, మరికల్ మాజీ ఎంపీటీసీ సీమ గోపాల్, నాయకులు చెన్నయ్య, బొంత మొగులయ్య, రాఘవేంద్ర, రామకృష్ణ, రామకృష్ణారెడ్డి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా జగన్నాథ రథయాత్ర


## ప్రత్యేక పూజలు నిర్వహించిన భీష్మ ఫౌండేషన్ చైర్మన్ రాజ్ కుమార్ రెడ్డి



**నేటి సాక్షి,నారాయణపేట, జూన్ 30 :** శ్రీ శ్రీ హరేరామ హరికృష్ణ మందిరం ఆధ్వర్యంలో నారాయణపేట పట్టణంలోని శ్రీ బాలాజీ దేవాలయం వద్ద సోమవారం శ్రీ పూరి జగన్నాథ్ స్వామి రథయాత్ర మహోత్సవాన్ని భక్తుల జయజయధ్వానాల మధ్య ఘనంగా నిర్వహించారు. రథయాత్ర మహోత్సవానికి భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి.. ఫౌండేషన్ సభ్యులతో కలిసి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం జరిగిన రథయాత్రలో పాల్గొని రథాన్ని లాగారు. రథయాత్ర మహోత్సవం సందర్భంగా రథయాత్ర జరుగుతున్న ప్రాంతాన్ని భక్తులతో కలిసి ఊడ్చి భక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల్లో భక్తిభావాన్ని నింపేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, మధు-సూదన్ రెడ్డి, గోపాల్ గౌడ్, హన్మంతు ముదిరాజ్, నర్సింహనాయుడు, మిస్కిన్ సంతోష్, నందుకుమార్, నాగురావు, చామకూర నగేష్, వై.సంతోష్, అశోక్, నిర్వాహకులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

## పోలీసు, రెవిన్యూ అధికారులు



**నేటి సాక్షి,నారాయణపేట, జూన్ 30 :** పేట జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు ప్రతి నెల చివరి తేదిన పౌర హక్కుల దినోత్సవం (సివిల్ రైట్స్ డే) నిర్వహించడం జరుగుతుంది అని నారాయణపేట జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీస్, రెవెన్యూ అధికారులు కొన్ని గ్రామాలను సందర్శించి ప్రతి నెల చివర పౌర హక్కుల దినోత్సవం నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు. కొన్ని సంవత్సరముల క్రితం కుల వివక్ష ఉండేది అని ప్రస్తుతం అంతగా లేనప్పటికీ అక్కడక్కడ గ్రామాలలో ఉన్న అసమానతలను అంటరానితనాన్ని,కుల వివక్షను నిర్మూలించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని దానికి కృషి చేయాలని అన్నారు. కుల నిర్మూలనకు, ఎస్సీ ఎస్టీ కులాల వారిని చైతన్య పరుచుటకు, వారిని అభివృద్ధి వైపు నడిపించుటకు పోలీస్ శాఖ గ్రామాలలో రెవెన్యూ శాఖ అధికారుల సమన్వయంతో పౌరహక్కుల రక్షణ దినోత్సవం నిర్వహించడం జరుగుతుంది అని అన్ని కులాలకు చెందిన వారిని గ్రామాలలో సమావేశం నిర్వహించి చట్టాలను అమలు చేయు విధానం గురించి అవగాహన కల్పించి వారిలో చైతన్యం తీసుకురావడం కుల వివక్ష నిర్మూలనపై అవగాహన కల్పించడం వల్ల అందరికి అవగాహన చైతన్యం ఉంటుందని అన్నారు. పౌర హక్కుల దినం నిర్వహించడం గ్రామాల్లో ఇంకా కుల వివక్ష అంటరానితనము దళితుల భూవివాదాలు మహిళలపై అత్యాచారాలు నిరోధించడం జరుగుతుం దన్నారు.కులం పేరుతో ఎవరినైనా దూషిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని, అంటరానితనం నేరమన్నారు. కులమతాల్లో తేడా లేకుండా అందరూ కలిసికట్టుగా ఐకమత్యంగా ఉండాలని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు, రెవెన్యూ అధికారులు గ్రామ ప్రజలు మొదలగు వారు పాల్గొన్నారు.

# మహాన్యూస్ పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

## బీసీ నేత ధనుంజయ నాయుడు డిమాండ్



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** మహా న్యూస్ ప్రధాన కార్యాలయంపై ఇటీవల దాడి చేసిన బిఆర్ఎస్ గుండాలను కఠినంగా శిక్షించాలని, బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనంజయ నాయుడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలోని బీసీ భవన్ లో బీసీ హక్కుల సాధన సమితి ముఖ్య నాయకులతో సోమవారం ధనుంజయ నాయుడు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఫోన్ ట్యాపింగ్ లో విస్తు పోయే విషయాలు బయటపెట్టిన మహా న్యూస్..ఫోన్ టాపింగ్ కథనాలను జీర్ణించుకోలేక మహా న్యూస్ పై బిఆర్ఎస్ దాడి చేయడం సిగ్గు చేటు అన్నారు, ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభంపై దాడులు ఆందోళనకరని, బీసీ సంఘాల పక్షాన ఈ దాడిని ఖండిస్తున్నట్లు తెలిపారు. కలానికి సంకెళ్లు వేయాలనే బిఆర్ఎస్ కుట్ర బహిర్గతం అయిందని, ఈ దాడి బిఆర్ఎస్ నాయకుల ఆగడాలకు నిదర్శనం అని,మహా న్యూస్ కార్యాలయ సిబ్బందిపై దారుణంగా దాడికి పాల్పడిన బిఆర్ఎస్ నాయకులు వెంటనే అరెస్ట్ చేయాలని, పత్రికా స్వేచ్ఛకు భంగం కలిగించేలా మీడియా సంస్థల ఆస్తుల ధ్వంసం చేయడం సరైన విధానం కాదని, వాస్తవ కథనాలు ప్రచారం చేశారని తట్టుకోలేకనే దాడికి తెగబడ్డ బిఆర్ఎస్ అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో బీసీ హక్కుల సాధన సమితి నియోజకవర్గ నాయకులు చేగొండి మురళి యాదవ్, జ్వాల వెంకటేశ్వర్లు, దాసరాజు జయరాజు తదితరులు ఉన్నారు.

# బాలికల విద్యను భ్రష్టు పట్టిస్తున్న కూటమి ప్రభుత్వం

## వైయస్ఆర్ విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఓబుల్ రెడ్డి



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** గ్రామీణ ప్రాంతాల్లో బాలికలకు ఉన్నత విద్య అందకుండ వ్యూహాత్మక కుట్ర చేస్తున్నారు ఇందులో భాగంగా హైస్కూల్ ప్లేస్ (ఇంటర్ కాలేజీ విద్య)కు ఏసరు పెట్టిన కూటమి ప్రభుత్వం విటిలో పని చేస్తున్న దాదాపు 1000 మంది స్కూల్ అసిస్టెంట్లు బదిలి తిరిగి ఆయా ఖాళీలను అడ్మిషన్ల అనంతరం కూడా భర్తీ చేయాలని విద్యాశాఖ పాఠాలు చెప్పే వారు లేక పోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పలితంగా పిల్లలంతా ప్రైవేట్ కార్పొరేట్ కాలేజిలకు వెళ్లేలా స్కెచ్ గత వైయస్ జగన్ ప్రభుత్వంలో మండలానికి ఒక హైస్కూల్ ప్లస్ ఏర్పాటు మండలానికి రెండు జూనియర్ కాలేజీలు ఉండాలి అనే ఉద్దేశంతో 2022 లో రెండు విడతలో 504 హైస్కూల్ ప్లస్లను ఏర్పాటు చేశారు అయితే వైయస్ జగన్ పై అక్కసుతో నాటి ప్రభుత్వంలోని విద్యా సంస్కరణలను ఒక్కకటిగా రద్దు చేస్తుంన్నారు అని విమర్శించారు చంద్రగిరి నియోజకవర్గం విద్యార్థి విభాగం అధ్యక్షులు చెంగల్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యావ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైందనడానికి ఏపీఈసెట్ అడ్మిషన్లే పెద్ద ఉదాహరణ ఈసెట్ రిజల్ట్స్ వచ్చి దాదాపు 45 రోజులు అవుతున్నా ఇప్పటికీ కౌన్సిలింగ్ ప్రారంభం కాలేదు మరోవైపు ఈరోజు నుంచి ఇంజినీరింగ్ విద్యార్థులకు క్లాసులు ప్రారంభం అవుతున్నాయి ఇంజినీరింగ్ రెండో ఏడాదిలో అడ్మిషన్లకోసం 34వేల మంది పాలిటెక్నిక్ విద్యార్థులు ఈసెట్ పరీక్షలు రాస్తే అందులో 31,922 మంది ఉత్తీర్ణత సాధించారు గతనెల మే 15న ఫలితాలు వెలువడినా ఇప్పటికీ కౌన్సెలింగ్ ప్రక్రియపై షెడ్యూల్ విడుదలచేయకపోవడం ఆ అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభం కాకపోవడం విద్యావ్యవస్థలో నెలకొన్న దారుణ పరిస్థితులకు మరో నిదర్శనం విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారికి రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేయడం మీద ఉన్న శ్రద్ధ విద్యాశాఖ పైన ఉండాలి అని నారా లోకేష్ గారిని డిమాండ్ చేస్తున్నము. ఈ కార్యాక్రమం లో వైయస్ఆర్ విద్యార్థి , యువజన సంఘాల నాయకులు యశ్వత్ రెడ్డి, హరీష్, సాయిరాయల్, శేషారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# కాళేశ్వరం ప్రాజెక్ట్ అవినీతి రాబోయే అసెంబ్లీలో బయట పెడతా

- కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు
- కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు
- ముత్యంపేట సుగర్ ఫ్యాక్టరీని త్వరగా పున ప్రారంభించాలి :మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**నేటి సాక్షి, కోరుట్ల అర్బన్ (కోరుట్ల అర్బన్ ) :** కోరుట్ల పట్టణ జిఎస్ గార్డెన్ లో శనివారం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు ల ఆధ్వర్యంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్సీ ఎస్టీ మైనార్టీ వికలాంగుల ట్రాన్స్ జెండర్స్ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ విచ్చేశారు ఈ సందర్భంగా ఆయన కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే బలమని కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటామన్నారు కాంగ్రెస్ పార్టీ 9 రోజుల్లోనే 2 లక్షల 48 వేల 550 మంది రైతులకు రైతు భరోసా కింద 243 కోట్ల 33 లక్షల రూపాయలు రైతు ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు మాజీ మంత్రి హరీష్ రావు ఇటీవల కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడి ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని మాట్లాడం విడ్డూరంగా ఉందని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల వివదిలోనే 49 వేల ఉద్యోగాలు కల్పించడం జరిగిందన్నారు కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై అసెంబ్లీలో చర్చకు రమ్మంటే కేసీఆర్ కేటీఆర్ హరీష్ రావులు ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు నిజంగా మీరు తప్పు చేయకుంటే చర్చకు రావాలి కదా అని ప్రశ్నించారు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ కు సంబంధించిన నిధులను కూడా కాళేశ్వరం ప్రాజెక్టుకు మళ్ళించడం జరిగిందని దానిపై తాను మంత్రి అయ్యాక ఇటీవల హైదరాబాదులో ఆయా శాఖల అధికారులతో రివ్యూ నిర్వహించడం జరిగిందని దానిలో జరిగిన అవినీతిపై త్వరలోనే జరగబోయే అసెంబ్లీలో బయటపెడతానన్నారు స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తల కృషి చేయాలన్నారు తాను కూడా ఒక సామాన్య కార్యకర్త స్థాయి నుండి నేడు ఈ స్థాయిలో ఉన్నానని కేవలం అది కాంగ్రెస్ పార్టీలోనే సాధ్యమన్నారు కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పని చేసే కార్యకర్తలకు తప్పకుండా గుర్తింపు ఉంటుందన్నారు ఇటీవల తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ తో జరిగిన సమావేశంలో పార్టీ కోసం కష్టపడే వారికి తప్పకుండా సముచిత స్థానం కల్పిస్తామని చెప్పడం జరిగిందన్నారు కావున కార్యకర్తలు కష్టపడి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా కృషి చేయాలన్నారు రాష్ట్రంలో 28 శాతం బడ్జెట్ తన వద్ద ఉన్న శాఖలో ఉందన్నారు కావున ప్రతి శనివారం ఆదివారం జిల్లాలో అందుబాటులో ఉండి ప్రజల కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు ఎవరికి ఏ ఇబ్బంది ఉన్నా నేరుగా తన వద్దకు రావాలని సమస్య పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానన్నారు అనంతరం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు కూడా మీ ద్వారానే పంపిణీ జరిగే విధంగా అధికారులను ఆదేశించారని కోరారు గత బిఆర్ఎస్ ప్రభుత్వం పూడూరు ఖాదీ బోర్డు భూములను టిఆర్ఎస్ పార్టీకి చెందిన కార్యకర్తలకు నాయకులకు అమ్మడం జరిగిందని దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక ప్రత్యేక నిఘా విభాగాన్ని ఏర్పాటు చేసి దాని ద్వారా ఎంక్వయిరీ జరుగుతుందని త్వరలోనే దోషులకు శిక్ష పడడం ఖాయమన్నారు రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని నియోజకవర్గంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్ని మెజార్టీ స్థానాలు సంపాదించుకుంటే అంత నిధులు నియోజకవర్గానికి వస్తాయని నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకోవచ్చన్నారు నియోజకవర్గంలోని ప్రతి మండలానికి సబ్ ప్లాన్ నిధులు అధిక మొత్తంలో మంజూరు చేయాలని కోరారు అనంతరం జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గంలో ఏకైక రైతు ఆధారిత పరిశ్రమ అయినటువంటి ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీని త్వరగా పున ప్రారంభించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు గత ప్రభుత్వంలో ముత్యంపేట సుగర్ ఫ్యాక్టరీ పున నిర్మాణం కోసం తాను నల్ల బ్యాడ్జీని ధరించడం జరిగిందని ప్రతి నెల 22వ తేదీన నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుండి షుగర్ ఫ్యాక్టరీ వరకు పాదయాత్ర నిర్వహించడం జరిగిందన్నారు కావున ముత్యంపేట సుగర్ ఫ్యాక్టరీ పునఃప్రారంభం తర్వాతే తాను ధరించిన నల్ల బ్యాడ్జీని తొలగిస్తానన్నారు ఖాదీ బోర్డుకు సంబంధించిన కిసాన్ నగర్ పూడూరు భూముల్లో జరిగిన అవినీతి జరిగిందని దీనిపై పూర్తి విచారణ చేపట్టాలని కోరారు గత ఎమ్మెల్యే కాళేశ్వరం ప్రాజెక్టులో 100 కోట్ల కమిషన్ తీసుకున్నారన్నారు మెట్పల్లి పట్టణంలో గల ఖాదీ బోర్డు కు సంబంధించిన భూముల్లో షట్టర్లు పెట్రోల్ బంకులు ఉన్నాయని వాటి ద్వారా ఎంత ఆదాయం వస్తుంది అనేది ఇప్పటి వరకు ఎవరికీ తెలియదన్నారు గత ప్రభుత్వాలు మాటలకే కానీ చేతల్లో లేవని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఉచిత బస్సు 200 యూనిట్ల విద్యుత్ 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ గత పది సంవత్సరాలు టిఆర్ఎస్ ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రేషన్ కార్డులు మంజూరు చేయడమే కాకుండా రేషన్ దుకాణాల ద్వారా పేదలు కూడా కడుపునిండా తినాలని సంకల్పంతో రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు కావున కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకొని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలిపే లక్ష్యంగా కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో పాటు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు కొమిరెడ్డి విజయ్ ఆజాద్ కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# హెూంగార్డ్స్ కి రేయిన్ కోట్స్ అందజేసిన జిల్లా ఎస్పీ



**నేటి సాక్షి, కొమురం భీమాసిఫాబాద్ ప్రతినిధి జూన్ 30 :** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో పని చేస్తున్న హెూం గార్డుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని డిజిపి కార్యాలయం నుండి వచ్చిన ఉలెన్ జాకెట్స్ & రెయిన్ కోట్స్ ఈరోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఐపీఎస్ గారు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ. జిల్లాలో విధులు నిర్వహిస్తున్న హెూమ్ గార్డ్స్ పోలీసు శాఖలో అంతర్గత భాగమని, పోలీసులతో పాటే నిరంతరం తమ సేవలను అందిస్తున్నారని, ప్రతి పోలీస్ స్టేషన్లో పోలీసు సిబ్బందితో బాటు విధులు నిర్వహిస్తున్నారని, క్లిష్ట పరిస్థితులలో కూడా వివిధ బందోబస్తు విధుల్లో చాలా సమర్ధవంతంగా విధులు నిర్వహిస్తు న్నారన్నారు. హెూమ్ గార్డ్స్ అధికారులు, సిబ్బంది ఎవరికైన సమస్యలు ఉంటే నేరుగా తనని సంప్రదించవచ్చని, రాష్ట్ర పోలీస్ శాఖ సిబ్బంది కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. నిరంతరం ఎండనకా, వాననకా రాత్రింబ వళ్ళు కష్టపడి పని చేసే సిబ్బందికి అత్యవసర సమయాలలో ఉలెన్ జాకెట్స్ & రెయిన్ కోట్స్ ఎంతగానో ఉపయోగ పడతాయన్నారు. విధి నిర్వహణ సమయంలో అప్రమత్తంగా ఉండాలని, క్రమశిక్షణ కలిగిన పోలీస్ శాఖలో పనిచేస్తూ నిబంధనలు ఉల్లంఘిస్తే భవిష్యత్తులో శాఖ పరమైన ఇబ్బందులు ఎదుర వుతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో హెూమ్ గార్డ్స్ ఇంచార్జ్ ఆర్.ఐ విద్యాసాగర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాణా ప్రతాప్, హెూమ్ హార్డ్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి



## జల్ పల్లి ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ అధ్యక్షునిగా యంజాల దేవేందర్ మాదిగ

**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం జల్ పల్లి మహాజన నేత మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ నూతన కమిటీల పునర్నిర్మాణ ప్రక్రియలో భాగంగా జులై 7 ఎంఆర్పిఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవాన్ని పండగ వాతావరణంలా గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించడం కోసం జలపల్లి గ్రామంలో మాదిగల చైతన్య సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ సీనియర్ నాయకులు ఎమ్మార్పీఎస్ బాలాపూర్ మండల్ ఇంచార్జ్ బోర్ర రవి మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మస్కూరి సుధాకర్ మాదిగ ముఖ్య అతిథిగా పాల్గొని జరిగింది.ఎమ్మార్పీఎస్ ఉద్యమ చరిత్రను, కమిటీ అవశ్యకతను, ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు, మాదిగల కర్తవ్యాన్ని వివరిస్తూ జులై 7న గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా గద్దె నిర్మాణం చేసుకొని ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలు నిర్వహించాలని, అన్ని కులాల ప్రజల్ని ఆహ్వానించి పండగ వాతావరణంలా ఘనంగా జరపాలని తెలుపుతూ జాతి ప్రజల్ని చైతన్యం చేయడం జరిగింది.

జల్ పల్లి ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ

అధ్యక్షులు :: యంజాల దేవేందర్ మాదిగ, ఉపాధ్యక్షులు :: జామ బాలకృష్ణ మాదిగ,ప్రధాన కార్యదర్శి :: యంజాల రోహిత్ మాదిగ కార్యదర్శి :: గద్దల సంజయ్ మాదిగ,అధికార ప్రతినిధి: మాదిగ కోశాధికారి: దోర్నాల గణేష్ మాదిగ ఆర్గనైజర్ . ఏంజెల సన్నీ మాదిగ దోర్నాల వంశీ మాదిగ ఏంజాల రవి మాదిగ యాంచాల వెంకటేష్ మాది సలహాదారుడు: గద్దల రవీందర్ మాదిగ గుడ్డల మహేందర్ మాదిగ కంచ మహేందర్ మాదిగ గుండ్రపల్లి దానయ్య మాదిగ యాంజల జనార్దన్ మాదిగ రామ్చరణ్ నరసింహ మాదిగ యాంజల రామారావు మాదిగ తదితరులు పాల్గొన్నారు

# అచ్చె మురళి సేవలు అమోఘం



**నేటి సాక్షి (కరీంనగర్) :** ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ ఇల్లందకుంట మండల శాఖ అధ్యక్షులు అచ్చె మురళి ఉద్యోగ విరమణ సన్మానోత్సవ సభకు ముఖ్య అతిథులుగా హాజరైన పి.ఆర్.టి.యు టి.యస్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అయిలేని కరుణాకర్ రెడ్డి గారు మాట్లాడుతూ ఇల్లందకుంట మండల శాఖ అధ్యక్షులు అచ్చె మురళి గారు గత 36 సంవత్సరాలుగా విద్యారంగానికి ఎనలేని సేవలు చేశారని సంఘ బాధ్యులుగా మండల శాఖ అధ్యక్షులుగా వ్యవహరిస్తూ ఉపాధ్యాయ లోకానికి అనేక సేవలు అందించారని కొనియాడారు.ఉద్యోగ విరమణ అనంతర శేష జీవితం ఆయురారోగ్యాలతో ఉండాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా శాఖ అసోసియేట్ అధ్యక్షులు పాకాల ప్రభాకర్ రెడ్డి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు తిప్పని వెంకట్రాజం జమ్మికుంట మండల శాఖ అధ్యక్షులు పంజాల కృష్ణమూర్తి మాజీ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కొక్కుల కేదారీశ్వర్,యాలం రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు

కన్నుల పండువగా శ్రీ శ్రీ శ్రీ జగన్నాథ రథయాత్ర

# గల్లంతయిన మత్స్య కార్మికుడు



**నేటిసాక్షి,గన్నేరువరం,(బుర్ర అంజయ్య గౌడ్):** లోయర్ మానేరు డ్యామ్ లో ఆదివారం చేపలు పట్టడానికి వెళ్లిన గన్నేరువరం మండలంలోని మైలారం గ్రామానికి చెందిన మత్స్య కార్మికుడు గువ్వ రవి గల్లంతయ్యాడు. అతని మృతదేహం సోమవారం లభ్యమైంది. మృతదేహాన్ని మత్స్య కార్మికులు తెప్పపై ఒడ్డుకు తరలించారు. మృతదేహం లభ్యం తో కుటుంబ సభ్యుల రోదనలతో శోకసముద్రంలో మునిగిపోయారు.

# ఆర్టీసీ కండక్టర్ పదవి విరమణ



**నేటి సాక్షి, కోరుట్ల అర్బన్ (వీఆర్ ధర్మేంద్ర ) :** స్థానిక కోరుట్ల ఆర్టీసీ డిపోలో 32 సంవత్సరాల సుదీర్ఘకాలం సంస్థకు సేవలు అందించి ఈరోజుతో పదవీ విరమణ చేస్తున్న CITU-SWF కోరుట్ల డిపో కార్యదర్శి నర్సయ్య గారి పదవి విరమణ కార్యక్రమం డిపోలో ఘనంగా జరిగింది. దీనికి డిపో మేనేజర్, వివిధ స్థాయిల ఆర్టీసీ అధికారుల సహా CITU% జగిత్యాల జిల్లా మాజీ కార్యదర్శి తిరుపతి నాయక్ గారు, SWF ఉమ్మడి జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, సహాయ కార్యదర్శి ములుగూరి. రాజయ్య, జిల్లా కమిటీ సభ్యులు విశ్వేశ్వర్ మరియు జగిత్యాల డిపో సెక్రటరీ ప్రసాద్, కోశాధికారి స్వామి హాజరైనారు. నర్సయ్య గారు తన సుదీర్ఘ ఉద్యోగ అనుభవంలో ఎదుర్కొన్న ఒడిదుడుకులు , పోరాట స్ఫూర్తితో కుటుంబాన్ని ఉద్యోగాన్ని సమన్వయం చేస్తూ పదవి విరమణ వరకు కూడా ఆరోగ్యంగా ఉండడాన్ని పలువురు కొనియాడారు. శేష జీవితాన్ని విశ్రాంతి కోసం కాకుండా ఓపిక ఉన్నంత వరకు హక్కుల కోసం పోరాటం చేస్తానని వారు సభాముఖంగా తెలియజేశారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శ



**నేటి సాక్షి, బెజ్జంకి :** బెజ్జంకి మండలంలోని పోతారం (రెడ్డికుంట పల్లి) గ్రామానికి చెందిన మానాల రవి మాతృమూర్తి మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపిన గౌరవ మానకొండూరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు డా. రసమయి బాలకిషన్.వీరితో మండల అధ్యక్షులు పాకాల మహిపాల్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు లింగాల లక్ష్మణ్, గాగీల్లాపూర్ మాజీ ఎంపీటీసీ కోమీరే మల్లేశం, కర్రావుల మల్లేశం, జెట్టి అర్జున్ తదితరులు కలరు.

# నేటి సాక్షి

TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..

12

మంగళవారం
1 జూలై 2025


## శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో ఆరోగ్యంగా గడపాలి

**జిల్లా ఎస్పీ శ్రీ కాంతిలాల్ పాటిల్ ఐపిఎస్**



**నేటి సాక్షి కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి జూన్ 30 :** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఎస్సై దుర్గం రాజయ్య యొక్క పదవి విరమణ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ శ్రీ కాంతిలాల్ పాటిల్ ఐపిఎస్ గారు ఈరోజు ఘనంగా నిర్వహించారు. పదవి విరమణ పొందుతున్న ఎస్సై రాజయ్య గారిని జిల్లా పోలీస్ సంఘం ఆధ్వర్యంలో ఈరోజు వీడ్కోలు కార్యక్రమం లో ఎస్పీ గారు శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ ఎస్ఐ రాజయ్య గారు 1989 లో పోలీసు శాఖలో సివిల్ పోలీసు కానిస్టేబుల్ నియామకమై, గడిచిన 35 సంవత్సరాల సర్వీస్ లో వారికి అప్పగించిన విధులను సక్రమంగా నిర్వహిస్తూ అధికారుల మన్ననలు పొందారని అన్నారు. సర్వీస్ మెంత్తంలో ఎలాంటి రిమార్క్ లేకుండా 2012 లో హెడ్ కానిస్టేబుల్, 2017 లో ఏ.ఎస్.ఐ, 2024 సంవత్సరంలో సబ్-ఇన్స్పెక్టర్ గా పదోన్నతి పొందారని అన్నారు. పోలీసు శాఖకు అందించిన సేవలు మరువలేనివని రాజయ్య గారి సేవలను కొనియాడారు. రిటైర్మెంట్ అనంతరం పోలీసు శాఖ నుండి రావలసిన అన్నిరకాల రిటైర్మెంట్ బెన్ఫిట్స్ సకాలంలో అందే విధంగా చూస్తామన్నారు. రిటైర్మెంట్ అనంతరం ఆయురా రోగ్యాలతో ఉండాలని, మిగిలిన శేష జీవితం అతని కుటుంబంతో సంతోషంగా గడపాలని కోరు కుంటున్నాను అన్నారు. మీరు రిటైర్మెంట్ అయినప్పటికీ పోలీసు కుటుంబంలో సభ్యులేనని పోలీస్ శాఖ తరపున మీకు, మీ కుటుంబాలకు ఎల్లవేళలా సహాయ, సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ సంఘం అధ్యక్షులు విజయ శంకర్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాణాప్రతాప్, ఆర్.ఐ అంజన్న, ఎస్ఐ రాజయ్య గారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పౌర హక్కుల దినోత్సవం

**అవగాహన కల్పించిన అధికారులు**




**నేటి సాక్షి, బెజ్జంకి:** బెజ్జంకి మండల పరిధిలోని పోతారం గ్రామంలో సోమవారం పౌర హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక ప్రజలతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ఐ తిరుపతి రెడ్డి మాట్లాడుతూ, ప్రతి పౌరుడికి చట్టబద్ధమైన హక్కులు ఉన్నట్టే, వారికి సమానంగా బాధ్యతలు కూడా ఉన్నాయి. చట్టపరమైన క్రమశిక్షణతో కూడిన జీవనశైలి, నైతిక విలువలు ఉంటేనే సమాజం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ సందర్భంగా పౌర హక్కుల ప్రాముఖ్యత, వాటి పరిరక్షణ కు అవసరమైన జాగ్రత్తలపై ప్రజలకు స్పష్టమైన అవగాహన కల్పించారు. అధికారులను గౌరవించడం, చట్టాలను పాటించడం వంటి అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ గోపాల్, గ్రామ కార్యదర్శి, గ్రామస్థులు, యువత పెద్దఎత్తున పాల్గొన్నారు.

## వలస కార్మికుల సమాచారంపై దృష్టి

**ఎస్సై బి తిరుపతి రెడ్డి**




**నేటి సాక్షి, బెజ్జంకి:** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలకేంద్రంలో ఇతర రాష్ట్రాల నుండి వచ్చి జీవనోపాధి కోసం స్థిరపడిన వలస కూలీల కుటుంబాలతో ఎస్సై కమ్యూనిటీ పోలీసింగ్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశాన్ని స్థానిక పోలీస్ స్టేషన్ అధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై బద్దిపడగ తిరుపతి రెడ్డి వలసకూలీలతో ముఖాముఖీగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. వారు నివసించే ప్రాంతాల్లో చట్టసమ్మతమైన పత్రాలు ఉండాలనే సూచనలు చేశారు. అజ్ఞాత వ్యక్తులపై ఎలాంటి అనుమానాస్పద కార్యకలాపాలు గుర్తించినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. అలాగే భద్రత, మాదకద్రవ్యాల నిర్మూలన, సైబర్ మోసాలపై ప్రజల్లో అవగాహన పెంచేలా సూచనలు చేశారు. పిల్లలకు విద్య అవసరం, బాల కార్మికత్వాన్ని నివారించాలన్న సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, వలసకూలీలు, స్థానిక యువత, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులకు కంది విత్తనాల పంపిణీ



**నేటి సాక్షి, నారాయణపేట, జూన్ 30 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ రైతు వేదిక నందు జాతీయ ఆహార భద్రతా పథకంలో భాగంగా ఎల్ ఆర్ జి-52, ఎల్ ఆర్ జి 105, పి ఆర్ జి-176 కంది విత్తనాలు, విత్తన శుద్ధి కోసం రైజోబియం కల్చర్ ఇవ్వడం జరిగింది. కంది రకాల గురించి రైతులకు విపులంగా వివరించడం జరిగింది. కంది లో డిబ్లింగ్ పద్ధతి గురించి కూడా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రెహమాన్ పిఎసిఎస్ ధన్వాడ, ప్రెసిడెంట్ వెంకటరామిరెడ్డి మరియు మండల వ్యవసాయ విస్తరణ అధికారి పరుశురాం మండల నాయకులు సూర్యమోహన్రెడ్డి జి కృష్ణయ్య పలు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి పరామర్శ



**నేటిసాక్షి (కె గంగాధర్)పెగడపల్లి :** పెగడపల్లి మండలం నామాపూర్ గ్రామానికి చెందిన గొడుగు మల్లేశం ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ వారి వెంట మాజీ సర్పంచ్ కరుణాకర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ సంతోష్, తిరుపతి, మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## వనపర్తి డీఈఓ పై చర్యలు తీసుకోవాలి

**తెలంగాణ సామాజిక విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మీసాల లక్ష్మీనివాసు**



**నేటి సాక్షి ప్రతినిధి, మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** వనపర్తి జిల్లాలో ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ప్రైవేట్ పాఠశాలలు విధివిధానాలు పాటించకపోవడంపై తెలంగాణ సామాజిక విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు ఈరోజు స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నవీన్ నికోలస్ (ఐఏఎస్)ని కలిశారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మీసాల లక్ష్మీనివాసు మాట్లాడుతూ: %-%వనపర్తి జిల్లా డీఈఓ విద్యాశాఖ నిబంధనలను పాటించకపోతున్నారన్నారు. ముఖ్యంగా పాఠశాల ముందు స్థలంలో టెక్నో టాలెంట్ గ్రామర్ అనే ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం విద్యార్థులను నిర్మాణం పూర్తికాని భవనంలో చదివిస్తుండటంతో పాటు, ఖరీదైన పుస్తకాలు అమ్మించడం కొనసాగుతోందని ఆరోపించారు. ఈ అంశాలపై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా డీఈఓ స్పందించకపోవడం దురదృష్టకరమన్నారు. సమావేశంలో డైరెక్టర్ స్పందిస్తూ %-% పూర్తి సమాచారం జిల్లా కలెక్టర్ నుంచి పొందిన తరువాత, తప్పకుండా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి మానాజీ పేట్ రమేష్ గౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బెస్త యాదగిరి, రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా

**సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ గౌడ్**



**నేటిసాక్షి, గన్నేరువరం, (బుర్ర అంజయ్య గౌడ్) :** గన్నేరువరం మండల కేంద్రంలో ప్రజా సమస్యలపై ఈ రోజు భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం సినియర్ అసిస్టెంట్ శ్రీనాథ్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ హాజరయ్యారు. ధర్నా కార్యక్రమంలో ప్రజా సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ 11 అంశాలతో వినతి పత్రం అందజేశారు. 1)అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలి ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్లు కట్టని వారిని వెంటనే రద్దు చేసి అర్హులైన వారికి ఇవ్వాలి 2)రుణమాఫీ కానీ రైతులకు వెంటనే రుణమాఫీ వర్తింపచేయాలి 3)మండల కేంద్రంలో నిర్మించినటువంటి డబల్ బెడ్ రూములు పేదలకు పంచాలి. 4)మండల ప్రభుత్వ కార్యాలయలకు పక్క భవనాలు నిర్మించాలి. 5) మన మండలానికి చెందిన గురుకుల పాఠశాలను మన మండలానికి తీసుకురావాలి మండల కేంద్రంలో ఏర్పాటు చేయాలి 6) రోడ్డు పక్కన ఉన్న బావులకు లకు సైడ్ వాల్ నిర్మించాలి ప్రమాదాలు జరగకుండా చూడాలి. 7) గుండ్లపల్లి ,జంగపల్లి, గన్నేరువరం లో మత్తడిపై కల్వర్ట్ లు నిర్మించాలి. 8)( ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పనులు వెంటనే ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తేవాలి. 9)మండల కేంద్రానికి కాలేజీ ఏర్పాటు చేయాలి. 10) బ్రిడ్జి ప్రజాభిప్రాయం మేరకు ఏర్పాటు చేయాలి. 11) డబుల్ రోడ్డు పనులు వెంటనే ప్రారంభం చేయాలి. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి చోక్కల్ల శ్రీశైలం, మండల సహాయ కార్యదర్శి కూన మల్లయ్య, పిప్పల్ల కనుకయ్య, జిల్లా నాయకులు కాంతాల అంజిరెడ్డి, బోయిని కనకయ్య , యువజన నాయకుడు మోలుగురి ఆంజనేయులు, ఏఐఎస్ఎఫ్ మండల నాయకుడు ముల్కల పవన్, గ్రామ శాఖ కార్యదర్శులు బోయిని తిరుపతి ,బొమ్మ కంటి ఆంజనేయులుచారి, లింగం గణేష్, చెరుకు ఆంజనేయులు, బోయిని మల్లయ్య, ఎండి నయుం, చిటవేణి రాము , లక్ష్మణ్, న్యాత కొమరయ్య, జాలి గోపయ్య ,బోయిని మల్లయ్య, కూన సంపత్, దామా సంపత్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వర్షాకాలం వచ్చినా ప్రజల దాహార్తి తీర్చలేని రేవంత్ సర్కార్

**చెరువుల సుందరీకరణ పనులను పర్యవేక్షించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**



**నేటి సాక్షి ప్రతినిధి, మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లామహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కురుమల్గూడ గ్రామంలో చెరువు అభివృద్ధి పనులను మహేశ్వరం ఎమ్మెల్యే, సబితా ఇంద్రారెడ్డి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గతంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో ఈ చెరువు సుందరీకరణకు కోటి రూపాయల నిధులు మంజూరైనట్టు తెలిపారు. ప్రాజెక్ట్‌లో భాగంగా చేపట్టిన పనులను పరిశీలించిన ఎమ్మెల్యే, మిగిలిన పనులు కూడా వేగంగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని కాంట్రాక్టర్‌కు ఆదేశాలు జారీచేశారు. అంతేకాకుండా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో మిషన్ భగీరథ ట్యాంకులు కోట్ల రూపాయలు వేచించి నిర్మించిన ప్రారంభోత్సవానికి నోచుకోని ట్యాంకులు వేసవికాలం పోయి వర్షాకాలం వచ్చినా ట్యాంకులు ప్రారంభించారు ప్రజలకు మంచినీళ్లు అందించారు ఇకనైనా ట్యాంకులు ప్రారంభోత్సవం చేసి ప్రజల దాహార్తి తీర్చాలని రేవంత్ సర్కార్కు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ భద్ర ముని రోహిణి రమేష్, టేకుల భాస్కర్ రెడ్డి, పొన్న జంగయ్య, భాస్కర్, కే అశోక్, కీసరి భాస్కర్ రెడ్డి, కరీం, గడ్డం వెంకటరెడ్డి, మర్రి నరసింహారెడ్డి, మర్రి జగన్మోహన్ రెడ్డి, అంకం కుమార్ గౌడ్, కోటగిరి జంగయ్య, పన్నాల కృష్ణారెడ్డి, నరేష్ చారి, తదితరులు పాల్గొన్నారు.

# సస్పెన్షన్ పై స్పందించిన రావి శ్రీనివాస్

**కాగజ్ నగర్ పట్టణంలో తన నివాసంలో సోమవారం పత్రికా సమావేశంలో మాట్లాడుతూ...**



**నేటి సాక్షి కొమరం భీమా ప్రతినిధి జూన్ 30:** మీ సస్పెన్షన్తో నాకు ఒరిగేది ఏమీ లేదు నేను నిత్యం కార్యకర్తలను కాపాడుకుంటూ ప్రజల పక్షాన పోరాడే వ్యక్తిని స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈ నియోజకవర్గ నుండి నేను ఇచ్చే బహుమతిని స్వీకరించడానికి ఎదురుచూడండి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గత ఇన్చార్జి మంత్రిగా వారిని నేడు ఎంతగా గుర్తు చేసుకుంటున్నారు తట్టుకోలేకనే వారి అహంకారానికి ఇది నిదర్శనం ఎంపీ మల్లు రవి. అధ్యక్షతన జరిగిన సమావేశంలో నిర్ణయం తీసుకుంటూ నన్ను సస్పెన్షన్ చేశారన్నట్టు వస్తున్న వార్తలకు స్పందిస్తూ.గత రెండు నెలల నుండి నన్ను సస్పెండ్ చేయాలని మంత్రి దనసరి అనసూయ పిసిసి అధ్యక్షులు, తెలంగాణ ఇంచార్జ్ గారి వద్ద నుండి తీవ్రమైన ఒత్తిడీలు తీసుకొచ్చి కేవలం ఆమె అహంకారమే ఈరోజు నా సస్పెన్షన్ కి నిదర్శనం అంటూ ఏరోజు నా సొంత కోసం స్వలాభం తనను ఏమీ అడగలేదు ఎంపీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీల ప్రకారం కార్యకర్తలకు ఈ ప్రాంతంలో అభివృద్ధికి నోచుకోమని ప్రాధాయపడ్డ తప్ప 63,000 పైచిలుకు ఓట్లు సాధించిన ఆనాడు కోనేరు కోనప్ప గారు నేను వద్దు అని 17 వేల ఓట్లు తీసుకొచ్చిన దండే విఠల్ నీ వెంట వేసుకొని వర్గపూరులు సృష్టిస్తున్నారని మేము మీడియా ముఖంగా , పార్టీ పెద్దల దృష్టికి తీసుకెళ్లాం తప్ప నేను చేసిన తప్పేంటి.కార్యకర్త తల్లి చావు బతుకుల్లో ఉ ఒదన్నంగా వారి ఆదుకోండి అంటూ నిమ్స్ ఆసుపత్రిలో ఒక బెడ్ కూడా ఇవ్వడానికి సహకరించకపోగా దానిని ప్రశ్నిస్తే అది కోపం నాపై నమ్మకంతో నాపై సస్పెన్షన్ ఉన్న ప్రజల కోసం పోరాడే నాయకుడిగా నన్ను గుర్తించి ముఖ్యమంత్రి నాకు టికెట్ ఇవ్వడం జరిగింది అంటూ గుర్తు చేస్తూ మీ సస్పెన్షన్తో నాకు ఒరిగేది ఏమీ లేదు. రానున్న ఎన్నికల్లో నేను ఇచ్చే బహుమతిని స్వీకరించడానికి ఎదురు చూస్తూ ఉండాలంటూ తెలిపిన రావి శ్రీనివాస్

# అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు-అదనపు కలెక్టర్

**అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు అదనపు కలెక్టర్ రెవిన్యూ ఎం డేవిడ్**



**నేటి సాక్షి కొమరం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి జూన్ 30:** రైతులకు ఎరువులు, విత్తనాలు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం.డేవిడ్ అన్నారు. సోమవారం జిల్లాలోని పెంచికల్ పేట మండల కేంద్రంలోని కృష్ణ, వెంకట సాయి విత్తనాలు, ఎరుగుల దుకాణాలలో కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా తో కలిసి ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించి ఫర్టిలైజర్ దుకాణాలలో ఎరువులు, విత్తనాల స్టాకు, రిజిస్టర్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదరపు కలెక్టర్ మాట్లాడు తూ రైతులకు ప్రభుత్వ గుర్తింపు కలిగిన ఎరువులు, విత్తనాలు నిర్దేశించిన ధరలకు మాత్రమే విక్రయించాలని, అది కథలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. దుకాణం ముందు స్టాకు నిల్వ, ధరల పట్టిక వివరాలు తప్పనిసరిగా ప్రదర్శించాలని, ప్రభుత్వం నిర్ణయించిన ధరల ప్రకారం యూరియా, డి.ఎ.పి., ఇతర మందులు, విత్తనాలను మాత్రమే విక్రయించాలని తెలిపారు. జిల్లాలో వ్యవసాయ సాగుకు అవసరమైన యూరియా, డి.ఎ.పి. కొరత లేకుండా వ్యవసాయ శాఖ అధికారులు పర్యవేక్షించాలని, రైతుల వద్ద నుండి ఫిర్యాదు వస్తే తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని తెలిపారు. నకిలీ/ నిషేధిత విత్తనాలు, ఎరువుల విక్రయాలు జరిపితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. దుకాణాల నుండి ఎరువులు, విత్తనాలు కొనుగోలు చేసిన రైతులను చరవాణి ద్వారా సంప్రదించి కొనుగోలు ధరల వివరాలను తెలుసు కున్నారు.ఈ కార్యక్రమం లో కాగజ్ నగర్ డివిజన్ వ్యవసాయ సంచాలకులు మనోహర్, వ్యవసాయ శాఖ అధికారులు, తహసిల్దార్ తదితరులు పాల్గొన్నారు.

# జ్ఞానేశ్వర్ కు ఘన వీడ్కోలు,సత్కారంలో భాగమైన ఎమ్మెల్యే

**జ్ఞానేశ్వర్ కు ఘన వీడ్కోలు,సత్కారంలో భాగమైన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**




**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ రెడ్డిపల్లి జ్ఞానేశ్వర్ పదవి వీడ్కోలు సభ సామ యాదిరెడ్డి గార్డెన్లో అట్టహాసంగా నిర్వహించబడింది.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, జ్ఞానేశ్వర్ దంపతులను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి, జ్ఞాపికను బహూకరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జ్ఞానేశ్వర్ పరిపాలనలో మున్సిపల్ పరంగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు అమలయ్యాయి.ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో ఆయన ప్రత్యేకమైన దృష్టిని పెట్టారు"అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, దిండు భూపేష్ గౌడ్, అరకల భూపాల్ రెడ్డి, మేకల రవీందర్ రెడ్డి, సిద్దాల లావణ్య బీరప్ప, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, విజయ్, మదారి రమేష్, రాజ్ కుమార్, పల్లె జంగయ్య, సునీత బాలరాజ్, సుర్విలత, వీర రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్ లేక గర్భిణులు, బాలింతలకు కష్టాలు

- విద్యార్థులకు పాఠశాల భవనం లేక ఇబ్బందులు
- ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం

**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** జగిత్యాల జిల్లా బుగ్గారం మండలంలోని మద్దునూర్ గ్రామంలో విద్యార్థులకు పాఠశాల భవనం, కనీస మౌళిక సదుపాయాలు అందుబాటులో లేవని మరియు సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశమున్న ప్రస్తుత వర్షాకాలంలో గ్రామంలో ఒక్క ఆశా వర్కర్ కూడా అందుబాటులో లేరని మరియు అంగన్వాడీ టీచర్ ఆయా పోస్టులు సైతం ఖాళీగా ఉండి గ్రామంలోని బాలలు, గర్భిణులు, బాలింతలు ఇబ్బంది పడుతున్నారని కావున సంబంధిత అధికార యంత్రాంగం ప్రత్యేక చొరవచూపి ఈ ప్రధాన సమస్యలను త్వరగా పరిష్కరించి మద్దునూర్ గ్రామ అభివృద్ధికి కృషచేయాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ సోమవారం రోజున జగిత్యాల జిల్లా సమీకృత ప్రభుత్వ కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్) యందు జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ధర్మపురి ఎమ్మెల్యే, పెద్దపల్లి ఎంపీ, పట్టభద్రుల ఎమ్మెల్సీ పోటీచేసిన అభ్యర్థి మేకల అక్షయ్ కుమార్ వినతిపత్రం అందజేశారు.




# సిసిరోడ్ శంకుస్థాపన చేవెళ్ల ఎమ్మెల్యే

**గ్రామ మాజీ సర్పంచ్ ఇంద్ర లక్ష్మణ్**



**నేటి సాక్షి ప్రతినిధి, చేవెళ్ల (చిక్కిరి శ్రీకాంత్):** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం శంకర్ పల్లి మండల పరిధిలోని సంకేపల్లి గ్రామంలో 55 లక్షల రూపాయల వ్యయంతో బిటీ సిసి రోడ్ కు శంకుస్థాపన చేసిన చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. పరిష్కరిస్తానంటూ రాబోయే రోజుల్లో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలపై పోరాడుతూ రాష్ట్ర అభివృద్ధికై మంత్రివర్గంతో కృషి చేస్తామని అన్నారు. ఈ రోడ్లను నన్నత ప్రమాణాలతో నిర్మించి సరైన సమయానికి పోస్ట్ చేయాలని కాంటాక్ట్ ను ఆదేశించారు. చేవెళ్ల నియోజవర్గం అభివృద్ధికి నా కృషి ఎల్లవేళలా ఉంటుంది ప్రజల సమస్యగా భావించి ప్రజలకు ఓదోడు వాదోడుగా ఉంటానని అన్నారు.ప్రతి గ్రామంలో సిసి రోడ్లకు శంకుస్థాపన నాంది వేస్తామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నిరంతరం పార్టీ కోసం కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలోని కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు మాజీ సర్పంచ్ ఇందిరా లక్ష్మణ్, మాజీ ఎంపిటిసి సంజీవరెడ్డి, తదితరులు కాంగ్రెస్ పార్టీ గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు...

# జీవితాన్నే విద్యా సేవకు అంకితం చేసిన దంపతులకు ఘన వీడ్కోలు

**బి.వెంకటనారాయణ రెడ్డి దంపతులను సన్మానించిన ఎమ్మెల్యే సబితా.**



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి. శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో నిర్వహించిన ఉద్యోగ విరమణ కార్యక్రమంలో మాజీ మంత్రి,మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బి.వెంకటనారాయణ రెడ్డి దంపతులను శాలువాతో సత్కరించి, వారి సేవలను అభినందించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ స్వర్ణకంటి అర్జున్, పెద్దబావి ఆనంద్ రెడ్డి,పెద్దబావి శ్రీనివాసరెడ్డి, బోయపల్లి శేఖర్ రెడ్డి, భీమిడి జంగారెడ్డి, నరేందర్ రెడ్డి, మర్రి నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలకు రక్షణ కరువు



**నేటి సాక్షి-మేడిపెల్లి దుమాల అనీల్ జూన్ 30 :**మేడిపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాల రక్షణ కరువే అని చెప్పాలి నిన్నటి రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు పిల్లలు ఆడుకునే రెండు వాలీబాల్ పోల్స్ ను పీకి వేయడం జరిగింది స్కూల్ అవగానే సాయంత్రం మెయిన్ గేట్లకు తాళాలు వేసి వెళ్లడంతో ఉదయం వచ్చేసరికి పగలగొడుతున్నారు స్కూల్ ఆవరణలో ఖాళీ ఉన్న సీసాలు దర్శనమిస్తున్నాయి పోకిరిలకు అడ్డగా మారింది రెండు నెలల క్రితం వంటగది తాళాలు పగలగొట్టి రెండు సిలిండర్లు ఎత్తుకెళ్లిపోయారు స్కూల్ ఆవరణలో నిఘా నేత్రాల ఏర్పాటు చేయాలని స్కూల్ యాజమాన్యం గ్రామస్తులు కోరుతున్నారు

# భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర ఎన్నిక

**౨ మహేశ్వరం మండల్ బిజెపి అధ్యక్షులు టీ.యాదేశ్**



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం పెద్ద ఎత్తున తరలిరావాలని మండల్ అధ్యక్షులు యాదేశ్ పిలుపునిచ్చారు భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నికకు గాను రంగారెడ్డి జిల్లా మన్నెగూడ లోని వేద కన్వెన్షన్ హాల్లో రేపు ఉదయం 9 గంటలకు నిర్వహించబోయే సమావేశానికి మహేశ్వరం మండలం లోని బూత్ అధ్యక్షులు, మండల పదధికారులు , మాజీ ప్రజా ప్రతినిధులు, శక్తి కేంద్ర ఇన్చార్జులు మరియు బీజేపీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో వేద కన్వెన్షన్ హాల్ కి చేరుకొని ఈ యొక్క సమావేశం లో భాగస్వామ్యం కావాలని కోరుచున్నాము. తేదీ: 1-07-2025 మంగళవారం సమయం: ఉదయం 9:00గంటలకు వేదిక: వేద కన్వెన్షన్ హాల్, మన్నెగూడా యదేశ్ బీజేపీ మహేశ్వరం మండల అధ్యక్షులు

# నరసింహారెడ్డి మరణం తీరని లోటు



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అల్మాస్గూడ మధుర నగర్ లో నివాసం ఉండే పేరు మల్ల నరసింహ రెడ్డి మృతి చెందారు అన్న వార్త తెలుసుకున్న వెంటనే మాజీ మేయర్ చిరిగింత పారిజాత నరసింహారెడ్డి అక్కడికి చేరుకొని మృతదేహాని కి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చరించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమం లో నియోజ కవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి మరియు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది

## ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ కార్యక్రమం

**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి: ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** తెలంగాణ రాష్ట్రం ప్రతిష్టకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ఎటువంటి అవాంచకాలు జరగకుండా రేవంత్ రెడ్డి సర్కార్ నిరుపేదలకు అందిస్తున్న 6 వందల స్క్వేర్ ఫీట్లు లోపు ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం చెప్పడం జరిగింది ఇందుకుగాను లబ్ధిదారులు ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లు సంతోషం వ్యక్తం చేస్తూ జోరుగా నిర్మాణం చేపడుతున్నారు ముగ్గు పోసిన నాటినుండి బేస్మెంట్ కట్టే వరకు ఒక లక్ష రూపాయలు లబ్ధిదారుని ఖాతాలో జమ చేయడం జరుగుతుందని అనంతరం మళ్లీ గోడల దశలో లక్ష రూపాయలు అనంతరం స్లాబ్ దశలో రెండు లక్షలు ప్లాస్టర్ కు లక్ష రూపాయలు జమ చేయడం జరుగుతుందని తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే చెప్పడం జరిగింది తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశానుసారం గొల్లపల్లి మండలంలోని గుంజపడుగు గ్రామంలో సోమవారం రోజున ముగ్గు పోయడం జరిగింది గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో ఏ ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వలేదని మరి ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 19 నెలలోనే నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి ఆదుకున్నదని సంతోషం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో



గుంజపడుగు గ్రామ సెక్రెటరీ ప్రణవి మరియు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నిశాంత్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు పస్సాం నారాయణ హరికిరణ్ వెంకట్ రెడ్డి రంగు బుమయ్య మారం కుమార్ పురాణం లక్ష్మి రాజు గోపి కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

## శంషాబాద్ ఎయిర్పోర్టులో వాళ్ల హరీష్ రెడ్డి కి ఘనంగా స్వాగతం

**నేటి సాక్షి గోదావరిఖని (రమేష్) :** అమెరికా నుండి హైదరాబాద్ కు వచ్చిన ఎన్ఆర్ఐ, వీహెచ్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు వ్యాళ్ళ హరీష్ రెడ్డికి ఫౌండేషన్ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శంషాబాద్ ఎయిర్పోర్టులో తన ఫాలోవర్స్ తో వాళ్ళ హరీష్ రెడ్డి చిట్చాట్ చేశారు. కింది స్థాయి నుంచి వచ్చిన దళిత నాయకున్నీ అని చెప్పుకునే, మహంకాళి స్వామి ఎంతమంది దళితులకు ఈ 30 ఏళ్ల నుంచి రామగుండంలో ఎంత సహాయాన్ని అందించాడో తెలుపాలన్నారు. ముందు నా గురించి మాట్లాడాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రామగుండం నియోజకవర్గంలో ప్రజా వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతుందనీ, కేసులకు గాని ఈ బెదిరింపు చర్యలకు గాని దేనికి భయపడేది లేదన్నారు. గోదావరిఖని నడి చౌరస్తాలో నిలబడి ప్రశ్నించడమే నా లక్ష్యం అని, పెద్దది, చిన్న చిన్న వ్యక్తులకు నన్ను మానసికంగా దెబ్బతీసే చర్యలకు పాల్పడే చిన్న స్థాయి నాయకులను నేను పట్టించుకోననీ అన్నారు. నా లక్ష్యం వైపే నేను దూసుకెళ్తానని, ప్రజలకు మంచి జరగడం కోసం ఎంత దూరమైనా వెళ్తానని, ఎవరినైనా ఎదిరిస్తానని స్పష్టం చేశారు. దళితున్ని కాబట్టి నన్ను ఓరవడం లేదని అంటున్నాడని, కానీ గడిచిన నాలుగేళ్లలో నా వీహెచ్ఆర్ ఫౌండేషన్ ద్వారా ఎంతో మంది దళితులకు నేను సాయాన్ని చేశానని, ఎంతమంది దళితుల ఇళ్లలో నన్ను ఇంటికి పెద్దన్నగా భావిస్తున్నారో మొదట స్వామి రామగుండం నియోజకవర్గం అంతా తిరిగి తెలుసుకుంటే మంచిదనీ అన్నారు.



## అబద్ధాల హామిలతో ప్రజలను ఆగంపట్టిస్తున్న రేవంత్ సర్కార్

**నేటి సాక్షి గోదావరిఖని (రమేష్):** పదేళ్ల కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం వందేళ్ల ప్రగతి సాధించిందని, అబద్ధాల హామిలతో అధికారంలోకి వచ్చిన రెవంత్ సర్కార్ ప్రజలను అగం చేస్తుందని, తెలంగాణకు తొలి సీఎం కేసీఆర్ పాలనే శ్రీరామ రక్ష అని బీఆ ర్ఎస్ మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ స్పష్టం చేశారు. పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలంలోని పెద్దంపెట గ్రామంలో సోమవారం తెలంగాణకు కేసీఆర్ పాలన శ్రీరామ రక్ష కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. అనంతరం కోరు కంటి మాట్లాడుతూ... అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెం టీలు అమలు చేయడం పక్కన పెట్టి రాష్ట్రాన్ని మళ్లీ ఆగం పట్టిస్తుందని విమర్శించారు. ఇప్పటి దాకా ఆరు గ్యారంటీలను అమలు చేయలేక రోజుకో నాటకం ఆడుతున్నదని విమర్శించారు. పదేళ్లలో అద్భుత రాష్ట్రంగా మార్చిన ఘనత కేసీఆర్దన్నారు. ప్రతి ఇంటికి సంక్షేమం ప్రతి ముఖంలో అనందం నింపింది కేసీఆర్ ప్రభుత్వం అన్నారు. వృద్ధ, వికాలంగుల, వితంతువులకు అండగా కేసీఆర్ అండగా నిలిచారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని రైతుభరోసా తో ప్రజలను మాయ చేస్తున్నదన్నారు. వచ్చే స్థానిక సమరంలో ప్రజలు కాంగ్రెస్కు తగిన బుద్ధి చెప్పేం దుకు వేచి చూస్తున్నారని, రాబోయేది మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వ మేనని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల సమరంలో ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు గులాబీ సైనికులు సిద్ధంకావాలని పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ వస్తే ఆరు గ్యారెంటీల పై నిలదియలన్నారు. అంతర్గాం బిఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు కోల సంతోష్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం లో మాజీ జడ్పిటీసీ ఆముల నారాయణ, మాజీ ఎంపిటిసి కొలిపాక శరణ్య మధుకర్ రెడ్డి,మాజీ సర్పంచులు బండారి ప్రవీన్ ధర్మాజీ కృష్ణ, మెరుగు పోచం, కొల్లూరి సతీష్, ధరణి రాజేష్, ఆర్యనపల్లి శ్రీనివాస్, సందెల మల్లయ్య, బొడ్డుపల్లి శ్రీనివాస్, నారాయణదాసు, మారుతి, పుట్ట శ్రీనివాస్ యాదవ్, కరివేద రాజిరెడ్డి,కరివేద శ్రీనివాస్ రెడ్డి, బండి శ్రీనివాస్ గౌడ్, ఆములసరన్, మెరుగు రమేష్ గౌడ్, బండి మహేష్ గౌడ్, కోల మధుకర్, కోల స్వామి, మాటేటి రవి, సందనవేణి సాయి, నోముల విజేందర్ రెడ్డి, బండి వీరయ్య గౌడ్, తమ్మినవేని గంగయ్య, మెరుగు శ్రీనివాస్ గౌడ్, తమ్మనవేని కనకయ్య, బండి ఐలయ్య గౌడ్, తమనవేణి పోచం, బోనాల లింగయ్య, ఆడెపు శంకర్, గుండా పోచం, రాజలింగు, పల్లె రాజయ్య, అరిగిల్ల సతీష్ పాల్గొన్నారు,



## ఉద్యోగ విరమణ పొందిన పోలీసులను సన్మానించిన సిపి



### శేష జీవితం కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలి పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా

**నేటి సాక్షి గోదావరిఖని (రమేష్) :** రామగుండం పోలీస్ కమిషనరేట్లో సుధీర్ఘకాలంగా విధులు నిర్వహించి నేడు ఉద్యోగవిరమణ పొందిన పోలీస్ అధికారులను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఘనంగా సత్కరించారు. పోలీస్ కమిషనరేట్ కార్యాల యము లో ఏర్పాటు చేసిన కార్యక్రమములో ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులు ఎస్.ఐ కె. వెంకటేశ్వర్ రావు, ఎన్ చంద్రశేఖర్, ఎం. అంజయ్య ఆర్ఐ లను పోలీస్ కమిషనర్ పూలమాల వేసి శాలువాతో ఘనంగా సత్కరించడంతో పాటు, వారికి జ్ఞాపికలను అందజేసారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సుదీర్ఘ కాలం క్లిష్టమైన పరిస్థితుల్లో సమ-ర్థవంతంగా విధులు నిర్వహించి ప్రస్తుతం పదవీ విరమణ చేస్తున్న పోలీస్ అధికారులు పదవీ సమయంలో ఎన్నో ఎదుర్కోవడంతో పాటు, కొన్ని సమయాల్లో శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రాణాలను సైతం లెక్క చేయకుండా విధులు నిర్వహించి వీరు భవిష్యత్తు తరం పోలీసులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తారని, ఉద్యోగవిరమణ చేసిన పోలీసు అధికారులు తమ ఆరోగ్యం కోసం నిరంతరం యోగ లేదా వ్యాయామాన్ని కొనసాగించడంతో పాటు, వారి కుటుంబ సభ్యులతో సమయాన్ని కేటాయించాలని శేష జీవితం కుటుంబ సభ్యులు పిల్లలతో హాయిగా ఆనందోత్సవాలతో జీవితం గడపాలని పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ఈ కార్యక్రమం లో అడిషనల్ డీసీపీ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ మల్లారెడ్డి, ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, ఏఓ శ్రీనివాస్, సిసి ఆర్ బి ఇన్స్పెక్టర్ సతీష్, ఆర్ఐ లు దామోదర్, మల్లేశం, వామన మూర్తి, శ్రీనివాస్, రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లకుంట పోచ లింగం పాటు పదవీవిరమణ పొందిన పోలీస్ అధికారుల కుటుంబ సభ్యులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కబ్జా నుండి భూమిని కాపాడండి



**నేటి సాక్షి,వేమనపల్లి :** నీల్వాయి ప్రాజెక్టు ఎడమ కాలువకు చెందిన డిస్ట్రిబ్యూటరీ(5ఆర్) కాలువ కబ్జాకు గురవుతుందని వేమనపల్లి గ్రామానికి చెందిన రైతులు సోమవారం తహసీల్దార్ సంధ్యారాణికి వినతి పత్రం అందజేశారు.కాలువ ఒకవైపు నిర్మాణ పనుల కాంట్రాక్ట్ సిబ్బంది,ఇరిగేషన్ అధికారులు,రైతుల అవసరాల కోసం రోడ్డు ఏర్పాటు చేశారు.ఇదే రోడ్డు వెంట పక్కనే ఉన్న రైతులు కబ్జా చేసి వివిధ రకాల పంటలను సాగు చేస్తున్నారని దీంతో రైతులు చేన్లోకి వెళ్లడానికి పంట సాగుకు అవసరమైన ఎరువుల బస్తాలు,పంట,ఇతర వ్యవసాయ సామాగ్రి,ఎడ్లబండ్లు వెళ్లలేక ఇబ్బందులు గురవుతున్నామని ఇట్టి విషయంలో చొరవ తీసుకొని కబ్జాకు గురైన రోడ్డును స్వాధీనం చేసుకోవాలని కోరారు.

## ఆత్మహత్య ప్రయత్నం

### కుటుంబ కలహాల వల్ల టవర్ ఎక్కిన వ్యక్తి



**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** ధర్మపురి నివాసుడు గడిపెల్లి గోపిగోపాల్ తన భార్యతో కుటుంబ విషయంలో గొడవపడి పోలీస్ స్టేషన్ ధర్మపురి సమీపంలో ఉన్న సెల్ టవర్ ఎక్కి ఆత్మహత్య ప్రయత్నం చేసుకోపోగా అట్టి సమాచారం అందుకున్న ధర్మపురి సి.ఐ రాంనర్సింహ రెడ్డి వెంటనే స్పందించి హుటాహుటిన పోలీస్ సిబ్బంది యుక్తంగా అక్కడకు వెళ్లి, ఫైర్ ఇంజన్ పిలిపించి, ఫైర్ ఇంజన్ లో వున్న వైర్లెస్ మైక్ తో తన కూతురు మరియు భార్యతో అతనితో మాట్లాడించి, సిఐ కూడా అతనితో మాట్లాడి, తనకు నచ్చచెప్పగా అతడు ఎట్టకేలకు సుమారు ఒక గంటన్నర తరువాత టవర్ పైనుంచి కిందికి దిగినాడు, వెంటనే అతన్ని సిఐ పోలీస్ వాహనంలో స్తానీక ప్రభుత్య హాస్పిటల్ తరలించి, చికిత్స అందించినారు. ధర్మపురి సిఐ ఎ.రాంనర్సింహ రెడ్డి వెంటనే స్పందించి ఒక వ్యక్తి ప్రాణాలను కాపాడినారని స్థానికులు సిఐ పోలీస్ స్టేషన్ సిబ్బందిని, మరియు ఫైర్ సిబ్బందిని ధర్మపురి పట్టణ నివాసులు అభినందించినారు.

## ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ



**నేటి సాక్షి, నారాయణపేట, జూన్ 30 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని మాధవరం గ్రామంలో సోమవారం ఇందిరమ్మ ఇండ్లకు నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్ సూర్య మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలోనే నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో మరికల్ మండల నాయకులు బేలగొంది వీరన్న, మరికల్ పట్టణ అధ్యక్షులు హరీష్ కుమార్, నాయకులు రామకృష్ణారెడ్డి రామకృష్ణ బొంత మొగులయ్య పెంట మీద రాఘవేంద్ర మాధవరం కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి కొప్పుల పరామర్శ



**నేటి సాక్షి, ఎండపల్లి (రియాజ్):** మండలంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ సోమవారం పర్యటించి చర్లపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ కార్యకర్త బండి సత్యనారాయణ అల్లుడు పత్తిపాక సుధాకర్ మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం కల్పించారు. ముచ్చటగా సాగాల్సిన నూతన దాంపత్య జీవనం అతడి మరణంతో ఇరు కుటుంబంలో విషాదం నింపిందని విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి వెంట బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సింహాచలం జగన్, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏలేటి కృష్ణారెడ్డి, మాజీ ఎంపీటీసీ గాజుల మల్లేశం, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పడిదం నారాయణ, గ్రామ శాఖ అధ్యక్షుడు శేరే శ్రావణ్, సీనియర్ నాయకులు పడిదం వెంకటేష్, కాటు రవి గౌడ్, శేరే సత్తయ్య, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# ట్యాంకుల సుందరీకరణ పనులు వేగంగా పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ డా. ఎస్ వెంకటేశ్వర్

**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల):** తిరుపతి, జూన్ 30 : తిరుపతి నగరంలోని పలు ట్యాంకులు(కుంటలు) సుందరీకరణ పనులను వేగవంతంగా పనులను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్.వెంకటేశ్వర్ తెలిపారు.సోమవారం స్థానిక కలెక్టర్ ఛాంబర్ నందు తిరుపతి నగరం లోని వివిధ ట్యాంకర్ల సుందరీకరణ పనుల పురోగతి పై జాయింట్ కలెక్టర్ శుభం భన్సల్, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘు వాన్షి ,డ్వామా పిడి శ్రీనివాస ప్రసాద్, సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. నీటి వనరులను అభివృద్ధి చేయడానికి ట్యాంకుల పునరుద్ధరించడం కోసం సుందరీకరణ పనులు త్వరిత గతిన పూర్తి చేయాలని తెలిపారు. ముఖ్యంగా దామినేడు, పేరూరు ,ఆవిలాల రామక్క చెరువు, తూకివాక వెంకటాపురం, వెలమండ్యం వినాయక సాగర్, పాన్ చెరువు, గొల్లవాని గుంట, కోరమేనుగుంట చెరువుల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని అన్నారు. కాగా స్మార్ట్ సిటీ లో భాగంగా వినాయకా సాగర్, గొల్లవాణి గుంట ఇప్పటికే అభివృద్ధి చేశారని, మిగిలిన వాటి అభివృద్ధికి



ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. కొరమేను గుంట చెరువుకు సంబంధించిన వాకింగ్ ట్రాకర్స్, ప్లాంటేషన్ సంబంధించిన అభివృద్ధి పనులను తొందరగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఎస్ ఈ వెంకటప్రసాద్ , తుడ ఎస్ ఈ కృష్ణ రెడ్డి, ఈ ఈ రవీంద్రనాథ్, డి పి ఓ సుశీలాదేవి, తదితరులు పాల్గొన్నారు.

# పదవి విరమణ అనేది అనివార్యం-ఆర్జీ.1 జియం

## సింగరేణి ఉద్యోగులు పదవి విరమణ

**నేటి సాక్షి గోదావరిఖని (రమేష్) :** రామగుండం ఏరియా 1 జియం కార్యలయంలో విధులు నిర్వహించి ఈ రోజు పదవి విరమణ పొందుతున్న దాసరి వెంకటేశ్వర్ రావు ఏజీ.ఎం ఏరియా ఇంజనీరు మరియు ఇల్లందుల పోశమ్మ, జనరల్ అసిస్టెంట్ పర్చేస్ డిపార్ట్ మెంట్ వెంకటేశ్వర్లు, జనరల్ అసిస్టెంట్, ఇల్లందు గెస్ట్ హౌస్ ముగ్గురు ఈ రోజు పదవి విరమణ పొందుతున్న సందర్భంగా వీరిని జియం కార్యలయం సమావేశ హాలు నందు ఆర్జీ. 1 జియం డి.లలిత్ కుమార్ పూలమాలలు శాలువాలతో సన్మానించి వారికి జ్ఞాపికను అందజేసి వారు చేసిన పనులను కొనియాడారు. ఈ సందర్భముగా జియం మాట్లాడుతూ... అందరు కూడా క్రమశిక్షణతో, స్నేహ పూర్వకంగా మెదిలి అందరి మన్ననలను పొందారని, పదవి విరమణ అనేది అని వార్యమని, ప్రతి ఒక్కరూ పదవి విరమణ పొందుతారని, వారి శేష జీవితం సుఖ శాంతులతో, ఆయురా రోగ్యాల తో, అష్ట ఐశ్వర్యాలతో ఉ ండాలని కోరారు. అనంతరం వివిధ డిపార్ట్ మెంట్ల అధికారులు కుటుంబ సభ్యులు వారిని సన్మానించారు. ఈ



కార్యక్రమంలో ఏజీ.ఎం సివిల్ నాగేశ్వర్ రావు, సి.ఎం.ఓ.ఐ ప్రతినిధి మల్లేష్, ఎఐటియుసి ప్రతినిది పద్మ, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, ఇతర అధికారులు భీమా, ధన లక్ష్మి బాయి, వీరా రెడ్డి, మోహన్ రావు సీనియర్ పిఒ హనుమంత రావు, శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జరిగిన భాస్కర్ రావు 34 వర్ధంతి

**నేటి సాక్షి గోదావరిఖని (రమేష్) :** సింగరేణి కాలరీస్ వం-ర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) మాజీ ఉప ప్రధాన కార్యదర్శి అమరజీవి కామ్రేడ్ మాదిరెడ్డి భాస్కర్ రావు 34 వర్ధంతి సందర్భంగా సోమవారం ఆర్జీ వన్ జి.ఎం ఆఫీస్ చౌరస్తా వద్ద ఉన్న భాస్కర్ రావు విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏఐటియుసి నాయకులు గోదావరిఖని లో భాస్కర్ రావు కార్మిక వర్గానికి చేసిన సేవలను కొనియాడారు. అనంతరం భాస్కర్ రావు భవన్ లో స్మారక సభ నిర్వహించారు. ఇంకా ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం లు ప్రసంగించగా, వేదిక పై బ్రాంచి ఉపాధ్యక్షులు సంకె అశోక్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గోసిక మోహన్, సిపిఐ నగర కార్యదర్శి కనకరాజు, ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీను, ఏఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.ఎ. గౌస్, భాస్కర్ రావు కుమారులు శేషు కుమార్, శ్రీదర్ లు ఆసీనులు కాగా, సిపిఐ, ఏఐటియుసి నాయకులు బోగ సతీష్ బాబు, గండి




ప్రసాద్, ఎస్ వెంకట్ రెడ్డి, ఆకునూరి శంకరయ్య, చెప్యాల భాస్కర్, మానాల శ్రీనివాస్, పొన్నాల వెంకటయ్య, కారంపూరి వెంకన్న, గుర్రం ప్రభుదాస్, నాయిని శంకర్, బలుసు రవి, బండి మల్లేష్, రెడ్డి వెంకట స్వామి, విగ్రహ దాత పగడాల ప్రతాప రెడ్డి, ఏఐటియుసి ఆర్జీ వన్ సోషల్ మీడియా ఇంచార్జ్ చంద తిరుపతి, ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేశ్ కుమార్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# తప్పుడు ఎండార్స్మెంట్లు ఇస్తున్న సిబ్బందిపై చర్యలు తీసుకోండి

## రెవెన్యూ సమస్యలు పరిష్కారమైనట్లు తప్పుడు ఎండార్స్మెంట్లు ఇస్తున్న సిబ్బందిపై చర్యలు తీసుకోండి- సిపిఎం

**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** తిరుపతి జిల్లాలో వేలాదిమంది పేదలు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ప్రతి సోమవారం అర్జీలు సమర్పించి రసీదులు పొందుతున్నారు. డిసెంబర్లో జరిగిన రెవెన్యూ సదస్సులో 15264 మంది తమ సమస్యల మీద అర్జీలు ఇచ్చారు. ఈ అర్జీలలో ఎక్కువ భాగం పరిష్కారం కాకుండానే అవి పరిష్కారం అయినట్టుగా ఎండార్స్మెంటు ఇచ్చిన రెవెన్యూ సిబ్బందిపై చర్య తీసుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ తరపున ప్రజా ఫిర్యాదుల సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ గారికి విన్నవించడం జరిగింది. ఇందుకు ఉ దాహరణగా శ్రీకాళహస్తి మండలం, అమ్మ చెరువు గ్రామంలో చెరువు ఆక్రమణ తొలగించాలని అర్జీ ఇవ్వగా ఆన్లైన్లో నమోదయింది. ఈ సమస్య పరిష్కారమైనట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజుకు ఆన్లైన్ ఎండార్స్మెంట్ వచ్చింది. ఇదే విధంగా దొరవారి సత్రం మండలం తనియాలీ గ్రామ ప్రజలకు, తడ మండలం సుందరాపురం గ్రామ ప్రజలకు, కాంద్ర ప్రజలకు ఇలా అనేకమందికి ఇటువంటి తప్పుడు ఎండార్స్మెంట్లు ఇచ్చి పై స్థాయికి నివేదికలు పంపడం వల్ల 98.94% పరిష్కారం అయినట్లు ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటుంది. రెవెన్యూ సదస్సులలో వచ్చిన 15264 అర్జీలలో 15103 అర్జీలు పరిష్కారమైనట్లు నివేదికలు పంపి ఉన్నారు. అంత శాతం పరిష్కారం అయి ఉంటే ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వందలాదిమంది పేదలు తమ భృతి పోగొట్టుకొని వందలాది రూపాయలు



ఖర్చు పెట్టుకొని జిల్లా కలెక్టర్ కార్యాలయం చుట్టూ తిరగాల్సిన పనిలేదు. ఈ తప్పుడు నివేదికలపై సమగ్ర విచారణ జరిపి వీటిని పంపిన అధికారులపై చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ తరపున డిమాండ్ చేస్తున్నాం. ఇంటింటికి టిడిపి ప్రజాప్రతినిధులు తిరగతామని రెవెన్యూ సమస్యలు పరిష్కరించకపోతే చూస్తూ ఉండనని గొప్పలు చెప్పుకుంటున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతి సోమవారం వచ్చే అర్జీలు పరిష్కారం గురించి శ్రద్ధ పెడితే బండారం బయటపడుతుందని ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో రెవిన్యూ సిబ్బంది ప్రభావితం చేసి ప్రజలకు ఇబ్బంది పెడుతున్నారని ఎం మంజుల అనే రెవెన్యూ కార్యాలయంలో పనిచేసే మహిళ తమ సొంత బంధువైన చిన్నానని ఎనగలూరు గ్రామ భూ సమస్యలు జోక్యం చేసుకొని ఇబ్బంది పెట్టిందని తెలిపారు. వారితో కలిసి అర్జీ సమర్పించారు. ఈ సమస్యలపై పరిష్కరించకపోతే ప్రజాప్రతినిధులను అధికారులను నిలదీయాల్సి వస్తుందని సిపిఎం హెచ్చరిస్తున్నది.

# పార్టీ బలోపేతానికి అలే కుమార్ పర్యటన



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్):** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జ్ మరియు మాజీ శాసనసభ్యులు లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు,పార్టీ బలోపేతానికి పలు గ్రామాలను క్లస్టర్లుగా విభజించి,ఆయా క్లస్టర్లకు ప్రత్యేక కమిటీలు నియమించడమైంది. ఈ మేరకు క్లస్టర్ కన్వీనర్ ఆలే కుమార్ నేతృత్వంలో కందుకూరు మండలంలోని ఆకుల మైలార గ్రామం మరియు మిరా□న్పేట్ గ్రామాలను ఈరోజు సందర్శించారు .గ్రామంలోని సీనియర్ నాయకులు, శాఖాధ్యక్షులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు మరియు గ్రామస్తులతో కలిసి సమావేశమై పార్టీ బలోపేతానికి అవసరమైన సూచనలు, సలహాలు స్వీకరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య వ్యక్తులు: నరసింహ యాదవ్ మహేశ్వరం మండల సీనియర్ నాయకుడు, మన్సాన్పల్లి ఏ రాజేందర్, బాలకృష్ణ అమీర్పేట గ్రామ శాఖ అధ్యక్షుడు, ఆర్.రమేష్ పెండ్యాల గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యుడు, దుబ్బచర్ల గ్రామ నాయకులు పార్టీని గ్రామ స్థాయిలో మరింత బలంగా తీర్చిదిద్దేందుకు ఈ కార్యక్రమం క్రియాశీల చర్చలకు వేదికగా నిలిచింది.

# మొదటి వార్షికోత్సవ పూజలు



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మున్సిపల్ పట్టణ కేంద్రంలోని చంద్రారెడ్డి నగర్ కాలనీలో పోచమ్మ ఆలయం మొదటి వార్షికోత్సవం కార్యక్రమం సోమవారం చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవర సమతా వెంకట్ రెడ్డి కుటుంబ సభ్యులు, కాలనీవాసులు ఘనంగా నిర్వహించారు. ఈ ఉ త్సవాలకు తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యులు చింపుల సత్యనారాయణ రెడ్డి ,చేవెళ్ల మాజీ జెడ్పిటిసి మర్పల్లి మాలతి కృష్ణారెడ్డి ,చేవెళ్ల మాజీ సర్పంచ్ బండారు శైలజ ఆగిరెడ్డి మున్సిపల్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, చేవెళ్ల మాజీ ఎంపీటీసీ గుండాల రాములు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు మోహన్ రెడ్డి, భీమయ్య, నర్సింలు, పిఎసిఎస్ వైస్ చైర్మన్ మల్లేష్, చేవెళ్ల మాజీ ఉప సర్పంచ్ లు గంగి యాదయ్య, శ్రీనివాస్ యాదవ్,నాయకులు గుడుపల్లి పెంటారెడ్డి, దామోదర్ రెడ్డి, అంజిరెడ్డి, శేఖర్ రెడ్డి, ప్రవీణ్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉర్స్ షరీఫ్ ఉత్సవాలు



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) :** మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలోని పుణ్యక్షేత్రమైన హజ్రత్ సయ్యదిన హైదర్ అలీషా ఖాద్రి రహ్మత్ల్లా అలై దర్గాలో 2025 జూన్ 29 ఆదివారం రోజున ఉర్స్ షరీఫ్ ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ ఉత్సవాలు దర్గా సేవకుడు షేక్ హాజీ బాబా ఆధ్వర్యంలో ఏర్పాటయ్యాయి.ఈ సందర్భంగా దర్గాకు గ్రామస్తులు,భక్తులు గ్రంథాలు,దట్టీలు, పుష్పాలు సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం గ్రామానికి చెందిన ముస్లిం పెద్దలు మహమ్మద్ అబ్దుల్ సత్తార్,మహమ్మద్ మాజీత్ ఖాన్,మహమ్మద్ అశ్వక్ ఖాద్రి పాల్గొన్నారు.గ్రామ యువత నుంచి సయ్యద్ షాబాజ్ అలీ,మహమ్మద్ రిజ్వాన్,మహమ్మద్ సోహెల్,మహమ్మద్ అనాస్ ఖాద్రి,మహమ్మద్ అలీ ఖాద్రి తదితరులు పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేశారు.

ప్రభాత
నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా...
16
మంగళవారం
1 జూలై 2025

# కృష్ణ నది తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**నదీతీర గ్రామలలో, పర్యాటక ప్రదేశాలలో పోలీస్ శాఖను అప్రమత్తంగా ఉండాలని ఆదేశించిన జిల్లా ఎస్పీ జిల్లా ఎస్పీ శ్రీ టి. శ్రీనివాస రావు**



**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** గద్వాల్: కర్నాటక రాష్ట్రంలో ఎగువ ప్రాంతంలో కురుస్తున్న అధిక వర్షాల కారణంగా పై నుండి కృష్ణ నదికి భారీగా వరద వస్తున్నందున జిల్లా లోని నది తీరా గ్రామల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, ఇప్పటికే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోలీస్ సిబ్బందిని నది తీరా ప్రాంతంలో అందుబాటులో ఉంచినట్లు జిల్లా ఎస్పీ శ్రీ టి శ్రీనివాస రావు ఐపిఎస్ తెలిపారు.సోమవారం జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి జూరాల డ్యాం నుండి లక్ష 56 వేల క్యూ సెక్ ల వరద వస్తున్నందున పోలీస్ శాఖ పరంగా చేపట్టవలసిన చర్యల గురించి పోలీస్ అధికారులకు పలు ఆదేశాలు జారీచేశారు.ఎగువ ప్రాంత కర్ణాటక రాష్ట్రం లో భారీ వర్షాలు కురుస్తున్నందున కృష్ణ నది ఉధృతంగా ప్రవహిస్తుంది అని,నది పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు ఎప్పటికప్పుడు వాగులు నదులు ఉధృతిని అంచనా వేస్తూ నది తీరా వ్యవసాయ పొలాలలో అన్న రైతులను, గొర్రెలు , పశువు కాపరులను అప్రమత్తం చేయాలని అన్నారు. అలాగే నది తీరానికి మరింత దగ్గర ఉన్న ఉన్న గ్రామాలలో టామ్ టామ్ వేయించి ప్రజలను అప్రమత్తం చేయాలని, నది ప్రవహక ప్రాంతాలలో ప్రధాన పుష్కర ఘాట్లు అయిన బీచుపల్లి, జూరాల డ్యాం ఘాట్, గుంది మల్ల లోని పుష్కర ఘాట్ లలో పర్యాటకులు నదిలోకి వెళ్లకుండా హెచ్చరిక బోర్డు లు/ ప్లేక్సీలు ఏర్పాటు చేయించాలని అధికారులను సిబ్బందిని ఆదేశించారు. బ్లూ కోల్ట్ సిబ్బందితో 24 గంటలు నది తీరా గ్రామాల్లో గస్తీ ఏర్పాటు చేయాలని అధికారులను ఎస్పీ ఆదేశించారు.పోలీస్ అధికారులు నది తీరా గ్రామాల మాజీ సర్పంచులు మరియు ప్రజా ప్రతినిధులతో ఎప్పటికప్పుడు వరద ఉధృతి గురించి అడిగి తెలుసుకొని ప్రమాద నివారణ చర్యలను చేపట్టడానికి సిద్దంగా వుండాలని సూచించారు.

**ఆనందం ను విషాదం చేసుకోవద్దు**

సెలవు రోజులలో, సాధారణ రోజులలో జిల్లా లోని జూరాల డ్యాం, బీచుపల్లి వంటి పర్యాటక ప్రదేశాలకు వచ్చే వారు వరదల సమయం లో చాలా అప్రమత్తంగా ఉండాలని, అక్కడి పోలీస్ వారి సూచనలను తప్పకుండా పాటించాలని, సెల్ఫీ ల మోజులో పడి, అజాగ్రత్తగా వెళ్లి సంతోషంగా ఉండే తమ కుటుంబాలను విషాదం చేసుకోవద్దని, ముఖ్యంగా యువత ఈ విషయంలో అజాగ్రత్తగా ఉండొద్దని ఎస్పీ సూచించారు.నది తీరా గ్రామల ప్రజలకు ఏమైనా ఇబ్బందులు తలెత్తిన డయల్ 100 కి కాల్ చేయాలని తెలిపారు. జిల్లాలో శాంతి భద్రతలను కాపాడుతూ, జిల్లా ప్రజల సంక్షేమం లో కూడా పోలీస్ అధికారులు ఎల్లప్పుడూ ముందు వరసలో ఉంటారని జిల్లా ఎస్పీ గారు తెలియజేయడం జరిగింది.

# శ్రీ స్వప్న వారాహి దేవీ మంత్ర హెూమాలు



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** రామచంద్రాపురం మండలంలోని రాయల చెరువు లో వెలసిన శ్రీ శక్తి పీఠంలో సోమవారం నాలుగో రోజు శ్రీ వారాహీ దేవి నవరాత్రుల ఉత్సవాలు.కుర్తాళం పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ సిద్దేశ్వరానందభారతీ మహాస్వామి దివ్య సమక్షంలో మంత్ర మహేశ్వరి శ్రీ శక్తి పీఠాధీశ్వరి మాతాజీ శ్రీ శ్రీ శ్రీ రమ్యానందభారతీ స్వామినీ వారి ఆధ్వర్యంలో అంగరంగ వైభవముగా జరుగుతున్నాయి ఉదయం పంచామృత అభిషేకం, ప్రత్యేక పూజలు , శ్రీ స్వప్న వారాహీ దేవి మంత్ర హోమాలు నిర్వహించారు. జగద్గురువుల దివ్య సమక్షంలో పూజ్యశ్రీ మాతాజీ వారిచే శ్రీ పాతాళ శ్వేత వారాహీ దవికి దర్బారు సేవా నిర్వహించారు.ఐదవ రోజు సుమారు 6000 మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.శ్రీ పాతాళ శ్వేత వారాహీ దేవి సేవలో పాల్గొన్న తిరుపతి 5 వ అదనపు జిల్లా సెషన్స్ న్యాయమూర్తి రామగోపాల్ దంపతులు.అందరికీ అన్న ప్రసాద వితరణ చేశారు

# రూ.1లక్ష 50 వేలు చోరీ

**మరికల్ పోలీసులకు ఫిర్యాదు**



**నేటి సాక్షి,నారాయణపేట, జూన్ 30 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలోని సోమవారం మధ్యాహ్నం ఒక లక్ష యాభై వేలు చోరీ జరిగిన సంఘటన చోటుచేసుకుంది. సంబంధిత వివరాలు ఇలా ఉన్నాయి. మరికల్ మండల పరిధిలోని మాధ్వార్ గ్రామానికి చెందిన వరలక్ష్మి భర్త తిరుపతయ్యలు కలిసి మరికల్ మండల కేంద్రంలో ఉన్న యూకో బ్యాంకులో డబ్బులు డ్రా చేసుకొని పక్కనే ఉన్న శ్రీ సాయి ప్రసాద్ ఉడిపి హెూటల్ లో టిఫిన్ చేయగా గుర్తుతెలియని వ్యక్తులు పాల్డీ డబ్బులను దొంగలించారని బాధితులు మరికల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు మరికల్ ఎస్సై రాములు ఆధ్వర్యంలో ఉడిపి హెూటల్ పైన ఉన్న లాడ్జి, బ్యాంకులను పరిశీలించారు.

# నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు

**బాపూరావు అజయ్ బిజెపి నాయకులు**



**నేటి సాక్షి-మేడిపల్లి దుమాల అనిల్ జూన్ 30 :** భారతీయ జనతా పార్టీ మేడిపల్లి మండల శాఖ మండల అధ్యక్షులు చిట్యాల సురేష్, అధ్యక్షతన జరిగిన కార్యవర్గంలో ప్రధాన కార్యదర్శులుగా మేడిపల్లి మండల కేంద్రానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ గొన్న మధుసూదన్ ఎన్నికయ్యారు... పోరుమల్ల గ్రామానికి చెందిన దొంగ రాజు ఎన్నికైనారు. ఉపాధ్యక్షులుగా కొండాపూర్ మాజీ ఎంపిటిసి మేకల రాజు, కల్వకోట గ్రామానికి చెందిన ఆది రమేష్, కట్లకుంట గ్రామం చెందిన హనుమంత చారి,..... ఎన్నికైనారు. కార్యదర్శులుగా అచ్చ సంజీవ్, కుంట శ్రీనివాస్, కొప్పెర హరిత రెడ్డి, సురకంటి సతీష్, ఎన్నికైనారు, కోశాధికారిగా దర్శనాల సంతోష్, ఎన్నికైనట్లు మండల అధ్యక్షులు ప్రకటించినందుకు ధన్యవాదాలు పార్టీని మరింత బలోపేతం చెయ్యాలని రాబోయే రోజుల్లో బీజేపీ ఎన్నో విజయాలు సాధించలని కోరుతున్నాను.

# పౌర హక్కుల దినోత్సవం



**నేటి సాక్షి, ఎండపల్లి (రియాజ్):** ప్రతి నెల చివరి రోజున నిర్వహించే పౌర హక్కుల దినోత్సవం ను సోమవారం మండలంలోని చర్లపల్లి గ్రామంలో అధికారులు జరిపారు. రెవెన్యూశాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గిర్దావర్ పాదేటి అన్వేష్ పౌర హక్కులపై అవగాహన కల్పించారు. రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కులపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని, ఈ హక్కులకు భంగం కలిగే విధంగా వ్యవహరిస్తే చట్టపరమైన చర్యలకు గురైతారన్నారు. గ్రామంలో అంటరాని తనం వంటి వాటిని రూపుమాపేందుకు ప్రజలు కుల, మత, జాతి, వర్ణ, లింగ భేదాలు లేకుండా అందరు కలిసి మెలిసి జీవనం సాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కమల్ల మహేష్, ఎండపల్లి పెద్యాల్ కులాల బాలుర వసతి గృహ అధికారి ఎం.డి అఫ్సర్, పంచాయితి కార్యదర్శి తిరుపతి రెడ్డి, ఏఎస్ఐ సునీత, పోలీసు శాఖ సిబ్బంది, మాల సంఘం నాయకులు పడిదం వెంకటేష్, సొల్లు రాజేష్, పడిదం మొగిలి, శంకర్, సంజీవ్, ఆశ వర్కర్లు, మహిళ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పర్మిషన్ లేకుండా ఇసుకను, ఎర్రమట్టిని తరలిస్తున్నారు

**భారతీయ జనతాపార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన, విలేకరుల సమావేశంలో గద్వాల జిల్లా మాజీ అధ్యక్షులు ఎస్.రామచంద్ర రెడ్డి**



**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** జోగులాంబ గద్వాల జిల్లా వ్యాప్తంగా అక్రమంగా ఇసుక మరియు ఎర్రమట్టినీ పరిమితికి మించి తరలించడం, 20,30,40 % 50 టన్నుల పరిమితికి మించి వెళ్లడం వల్ల రహదారులు మొత్తం జిల్లా వ్యాప్తంగా సర్వనాశనమైనవి గత దశాబ్ద కాలం నుంచి చూసినట్లయితే జిల్లాలో, ఉదాహరణకు కర్నూలు రైచూరు గద్వాల్, ఎమ్మిగనూరు మరియు దాదాపు అన్ని గ్రామాలకు వెళ్లే రోడ్డులలో పరిమితులకు మించి లొడ్డు వేసుకొని వెళ్లడం వలన రోడ్డులు మొత్తం సర్వనాశనమైనది. 80% ఎలాంటి పర్మిషన్ లేకుండా ఇసుకను, ఎర్రమట్టిని అక్రమంగా తరలిస్తున్నారు.ఉదాహరణకు అల్లంపూర్ మండలం రేలంపాడు గ్రామంలో", 29 మరియు 30 నెంబర్ గల సర్వేలు నెంబర్ ప్రభుత్వ భూమిలో అక్రమంగా, ఎర్రమట్టిని తరలిస్తున్నారు. ఇలాగే జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ భూములలో ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక మరియు ఎర్ర మట్టిని తరలిస్తున్నారు.మన జిల్లావాసి గౌరవ శ్రీనివాస్ రెడ్డి వారు డైరెక్టర్ ఆఫ్ జనరల్ విజిలెన్స్ డిపార్ట్మెంట్ వారు దయచేసి ఒక సారి పరిశీలించి తగు చర్య తీసుకోవలసిందిగా భారతీయ జనతా పార్టీ తరఫున కోరడమే మిటంటే, అక్రమంగా ఇసుక మరియు ఎర్రమట్టిని తరలింపు ను అరికట్టాలని మీకు విజ్ఞప్తి చేస్తున్నాము. దీనివలన జిల్లా వ్యాప్తంగా రోడ్లన్నవి చాలా సర్వనాశమైనవి.వాస్తవానికి ప్రభుత్వ నిబంధన ప్రకారం చేసుకోవాల్సినటువంటి ఇలాంటి పనులు అక్రమంగా తరలించడం చాలా బాధాకరం. ఇలా అక్రమంగా తరలించడం వల్ల ప్రభుత్వ ఖజానా కూడా గండి పడుతుంది. ప్రభుత్వం కూడా పాడైపోయిన టువంటి రోడ్డులకు ఎలాంటి మరమతులు చేయడం లేదు. ప్రస్తుతం అలంపూర్ సమీపంలో ఉన్న తుంగభద్ర బ్రిడ్జి కూడా దెబ్బతినే పరిస్థితిలో ఉన్నది దానిని కూడా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు.అధికంగా, అక్రమంగా ఇసుకను ఎర్రమట్టిని తరలించడం వలన రోడ్డు బ్రిడ్జిలు సర్వనాశనం అవుతున్నాయి. అక్రమంగా తరలింపు ను తక్షణమే అరికట్టాలని కోరుకుంటున్నాము ఈ కార్యక్రమంలో అయిజ పట్టణ అధ్యక్షులు కంపాటి భగత్ రెడ్డి, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాదన్న, ఉపాధ్యక్షులు ఓబుల్ రెడ్డి, కిసాన్ మోర్చా అధ్యక్షులు వీరేష్ గౌడ్, ఓబీసీ మోర్చా అధ్యక్షులు బి.వెంకటేష్, బూత్ అధ్యక్షులు రాజశేఖర్, నరసింహులు, రాజు, వీరేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# మహా న్యూస్ పై దాడి పత్రికా స్వేచ్ఛను హరించడమే

**బుగ్గారం మండలం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దూడ జీవన్**

**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** ప్రజలకు ప్రభుత్వాలకు మధ్య వారధిగా ఉండే మీడియా కార్యాలయాలపై అమానుషంగా దాడి చేయడం పత్రిక స్వేచ్ఛను హరించడమేనని మహా న్యూస్ కార్యాలయం పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు బుగ్గారం మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు తెలిపారు. మహా న్యూస్ కార్యాలయం పై జరిగిన దాడి సందర్భంగా ఆయన సోమవారం నాడు బుగ్గారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కష్ట నష్టాలు గూర్చి నిరంతరం ప్రజా సమస్యలను ప్రభుత్వాలకు తెలియజేస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజలకు తెలిసేలా చేసే మీడియా కార్యాలయాలపై దాడి చేయడం సబబు కాదన్నారు. ప్రజా సంక్షేమాలను గాలికి వదిలి దుష్ట రాజకీయాలు చేసే రాజకీయ నాయకుల బండారాలు బయటపెడుతూ తమ జీవితం గురించి ఆలోచించకుండా ఎదురీతగా జీవితాలు బాగుండాలని తపనతో 24 గంటలు పని చేసే మీడియాపై గుండాలు దాడి చేయడం పిరికి పంద చర్య అని అభివర్ణించారు. మీడియాపై దాడి చేయడం చాలా హేయమైన చర్య అంటు ఇలాంటి చర్యలు పత్రిక స్వేచ్ఛను హరించడమే రాజ్యాంగ విరుద్ధమైన పనులు చేసే వారిని కఠినంగా శిక్షించాలని ఆయన పేర్కొన్నారు. మహా న్యూస్ పై దాడి చేసిన వారు ఎంతటి వారైనా వారిని ప్రభుత్వం కఠినంగా శిక్షించాల్సిందేనని ప్రభుత్వాన్ని కోరారు. మీడియాపై గౌరవం ఉన్నవారు ప్రజాస్వామ్యవాదులు ప్రభుత్వ పెద్దలు, పోలీస్ డిపార్ట్మెంట్ వారు కూడా తక్షణమే స్పందించి దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు చిర్రసత్యం, ప్రధాన కార్యదర్శి తిరుపతి, పలువురు పాత్రికేయులు ఉన్నారు.



# తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

**చేర్యాలలో తెలంగాణ ఉద్యమకారుల శాంతియుత దీక్ష**

**నేటి సాక్షిచేర్యాల :** తెలంగాణ ఉద్యమ కారులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చాలని కోరుతూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త పిలుపుమేరకు సోమవారం చేర్యాల మండల కేంద్రంలోని అంగడి బజార్ వద్ద శాంతియుత దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 10సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ ఉద్యమకారులను ఏనాడు పట్టించుకోలేదని వాపోయారు. కేసీఆర్ నియంత అరాచక పాలనకు చరమగీతం పాడి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని తీసుకురావడంలో తెలంగాణ ఉద్యమకారులు కీలకపాత్ర పోషించారని గుర్తు చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనేక మంది పోరాటం చేసి అక్రమ కేసులు జైలు నిర్బంధాలు సైతం లెక్క చేయకుండా పోరాడి ఉద్యమంలో తీవ్రంగా నష్టపోయి కేసుల పాలై పేదరికంలో మగ్గుతున్న ఉద్యమ కారులను గుర్తించి కాంగ్రెస్ ప్రభుత్వం 2023 అసెంబ్లీ ఎన్నికల్లో మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఉద్యమకారులకు 250గజాల ఇంటి స్థలం, ఇంటి నిర్మాణం కోసం 10లక్షల రూపాయలు, నెలకు 25వేల పింఛన్ అమలు చేయాలని, ప్రతి ఉద్యమ కారునికి ఉచిత వైద్యం, బస్ పాస్, గుర్తింపు కార్డులు మంజూరు చేయడంతో పాటు ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఉద్యమకారులను అన్ని విధాలా ఆదుకోవాలని కోరారు. దీక్షలను విశ్రాంత ఉపాధ్యాయులు, పరిరక్షణ కమిటీ కన్వీనర్ పందిళ్ళ నర్సయ్య నిమ్మరసం ఇచ్చి విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమకారులు అంబటి నర్సయ్య గౌడ్, ఆడెపు వెంకయ్య, అంబటి అంజయ్య గౌడ్, అందె అశోక్, బండోజు భాస్కర్, ఎండీ. జహూరుద్దీన్, పుర్ర సంజీవరెడ్డి, మంగోలు చంటి, మంచాల కొండయ్య, తదితరులు కూర్చున్నారు. వీరికి సంఘీభావం తెలిపిన వారిలో వివిధ పార్టీలు, సంఘాల నాయకులు డాక్టర్ రామగళ్ల పరమేశ్వర్, ముస్త్యాల బాల నరసయ్య, మాజీ ఎంపీపీ మేడిశెట్టి శ్రీధర్, అందె బీరయ్య, అంకుగారి శశిధర్ రెడ్డి, అంకుగారి శ్రీధర్ రెడ్డి, ఈరి భూమయ్య, సంగి కనకయ్య, గణపురం యాదయ్య, పోతుగంటి ప్రసాద్, ననావి భాస్కర్, ఆలేటి యాదగిరి, కర్రె నర్సింహులు, అల్లం శ్రీనివాస్, కొట్టే చంద్రమౌళి, గద్దల మహేందర్, బుట్టి సత్యనారాయణ, పొన్నబోయిన మమత, వానరాసి నరసింహులు తదితరులు మద్దతు తెలిపారు.



ప్రభాత
నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
మంగళవారం
1 జూలై 2025


# పదవీ విరమణ అనంతరం సేవా కార్యక్రమాల్లో పాల్గొనండి



## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు):** పదవీ విరమణ అనంతరం పోలీస్ అధికారులు తమ వ్యక్తిగత ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ సుధీర్ఘ కాలం పని చేసి పదవీవిరమణ చేసిన పోలీస్ అధికారులను వరంగల్ పోలీస్ కమిషనర్ సోమవారం ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేసారు. పదవీ విరమణ పొందిన వారిలో , ఎస్.ఐలు విద్యాసాగర్, గాలిబ్, సూర్యనారాయణ, పిలిప్ రాజు, యాకుబ్, ఏ. ఎస్.ఐ లు గౌస్ పాషా, నాగేందర్ సింగ్, సంపత్, శ్రీనివాస్, హెడ్ కానిస్టేబుల్ రాజశేఖర్ వున్నారు. ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ మీ సేవలు నేటి తరం పోలీసులకు అదర్శంగా నిలుస్తుందని, నేటి ఈ ప్రశాంత వాతావరణానికి మీ సేవలే కారణమని, మీ అందించిన సేవలు మరువమని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమములో అదనపు డిసిపిలు రవి, సురేష్ కుమార్, శ్రీనివాస్ తో పాటు ఏసిపిలు, ఆర్.ఐలు, ఆర్.ఎస్.ఐలు పదవీ విరమణ పొందిన సిబ్బంది కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు):** జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, డియార్వో విజయలక్ష్మి జడ్పీ సీఈవో రామ్ రెడ్డి, డిఆర్డిఓ కౌసల్యాదేవి, ఆర్డీవోలు వరంగల్ సత్యపాల్ రెడ్డి, నర్సంపేట ఉమారాణి పాల్గొని ప్రజలనుండి స్వీకరించారు. స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ త్వరగా పరిష్కరించాలని జిల్లా అధికారులను ఆదేశించారు ఈ ప్రజావాణిలో మొత్తం 130 దరఖాస్తులు రాగా ఎక్కువగా రెవెన్యూ 54, హౌసింగ్ 20 దరఖాస్తులు వచ్చాయని మిగతా శాఖలకు సంబందించిన దరఖాస్తులు 56 వచ్చాయని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సంబంధిత శాఖ అధికారుల దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారం లభించక పోవడంతో ప్రజావాణికి దరఖాస్తులు ఎక్కువగా వస్తున్నాయని, మీ పరిధిలో పరిక్షించ వలసిన సమస్యలను పరిష్కరించి ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని సంబంధిత జిల్లా అధికారులకు సూచించారు ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యతా క్రమం లో పరిశీలించి వెంటనే పరిష్కరించాలి ఆదేశించారు. ప్రజల సమస్యల ను నిర్లక్ష్యం చేయ కూడదని, పరిష్క రించుటకు వీలుకాని సమస్యల ను ఎందుకు పరిష్కరించబడవో దరఖాస్తు దారునికి వివరించే ప్రయత్నం చేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా అధికారుల ను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడు తూ ఆర్టిఐ గ్రీవెన్స్ పెండేల్సి ఎప్పటికప్పుడు పరిష్కరించాలని,ఈ ఫైలింగ్ లో ఫైల్స్ సర్క్యులేట్ చేయాలని జిల్లా అధికారులకు ఆదేశించారు. వ్యవసాయ, ఆరోగ్య, విద్యా శాఖ మరియు తదితర శాఖలు శాఖపరమైన కార్యాచరణ ప్రణాళికలు రూపొందించి నిర్ణీత గడువులోగా పనులు చేయించాలని పనులపై పూర్తి స్థాయిలో పర్యవేక్షణ చేసి లక్ష్యాలను సాధించే దిశగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, కలెక్టరేట్ పరిపాలన అధికారి విశ్వప్రసాద్ వరంగల్, ఖిలా వరంగల్ తహసిల్దార్లు ఇక్బాల్, నాగేశ్వర్ రావు, హార్టికల్చర్ అధికారి అనసూయ, డిబిసిడివో పుష్పలత, జిల్లా విధ్యా శాఖ అధికారి జ్ఞానేశ్వర్, సంబంధిత అధికారులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో శాంతియుత దీక్ష

## మద్దతు తెలిపిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**నేటి సాక్షి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి:** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆదేశానుసారం రాష్ట్ర మీడియా అధికార ప్రతినిధి తాదూరి గగన్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మొన్నటి ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన ఉద్యమకారుల అంశం, ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ఇందుకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టమైన ప్రకటన చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా శాంతియుత దీక్షలకు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం శ్రీకారం చుట్టడం జరిగింది, ఇందులో భాగంగా రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఉప్పల్ నియోజకవర్గం, మేడ్చల్ జిల్లా పరిధిలోని ఉద్యమకారుల ఐక్యతే బలంగా ఈసీఐఎల్ చౌరస్తాలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ప్రాంగణం వద్ద ప్రభుత్వానికి విన్నప ధోరణితో శాంతియుత దీక్షకు శ్రీకారం చుట్టగా ఇట్టి దీక్షకు సంఘీభావ మద్దతుగా ఉప్పల్ నియోజకవర్గ గౌరవ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి హాజరై దీక్షలో పాల్గొన్నారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉద్యమకాలకు ఇచ్చిన హామీలు 250 గజాలు ఇంటి స్థలం, 25 వేల పెన్షన్, ప్రతి ఉద్యమకారునికి గుర్తింపు కార్డు, ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలలో 20% కోట, అలాగే ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు నేటి కార్యక్రమంలో టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, నాటి జెఎసి ఉప్పల్ నియోజకవర్గం చైర్మన్ మరియు డి.ఎస్.ఎస్ నేషనల్ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ, టిఆర్ఎస్ పార్టీ నాయకులు లక్ష్మీనారాయణ,రహీం, మహేష్ గౌడ్, మనెమ్మ, కుమారస్వామి, సప్పిడి శ్రీనివాస్, కనకయ్య బిజెపి నాయకులు సీతారాంరెడ్డి మంజుల మద్దతు తెలుపుతూ నిలిచారు దీక్షలో కూర్చున్న తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు దయానంద్, జానకి రెడ్డి, అనంతలక్ష్మి, జగన్ యాదవ్, జంగా సుదర్శన్, దొమ్మటి కిరణ్ కుమార్, భాను ప్రకాష్, శివకుమార్ నేత, రాంచందర్, రాజేందర్, ప్రభాకర్, ప్రసాద్, గణేష్, సందీప్ మహేశ్వరి, విజయ, ఉష, యాదలక్ష్మి యాదమ్మ మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రావి శ్రీనివాస్ ఆరోపణలను తీవ్రంగా ఖండించిన కాంగ్రెస్

## కాగజ్నగర్ పట్టణంలోని కాపువాడలో గల ఎమ్మెల్సీ దండె విఠల్ నివాసంలో ఈరోజు పత్రికా సమావేశం



**నేటి సాక్షి కొముురం భీమ్ ఆసిఫాబాద్ ప్రతినిధి జూన్ 30 :** కాగజ్నగర్ పట్టణంలోని కాపువాడలో గల ఎమ్మెల్సీ దండె విఠల్ నివాసంలో ఈరోజు పత్రికా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. మాజీ జెడ్పీ చైర్మన్ సీడం గణపతి, మాజీ కౌన్సిలర్ షబ్బీర్ మాట్లాడుతూ. ఎమ్మెల్సీ దండె విఠల్ గారి ఆదేశాల మేరకు పత్రికా సమావేశం ఏర్పాటు చేశామన్నారు. సిర్పూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ రావి శ్రీనివాస్ ను ఆరు సంవత్సరాలు సస్పెన్షన్ చేసిన కాంగ్రెస్ క్రమశిక్షణా కమిటి తీసుకున్న నిర్ణయాన్ని తాము స్వాగతిస్తున్నామని అన్నారు. రావి శ్రీనివాస్ ఇప్పటి వరకు ఎన్నో పార్టీలు మారారని, మొదట తెలుగుదేశం, తరువాత కాంగ్రెస్, బీజేపీ, బీఎస్పీ మళ్ళీ కాంగ్రెస్ పార్టీలో చేరారని..ఆరోపించారు. బీఎస్పీ పార్టీలో కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యే గా నిలబడితే మీకు ఎన్ని ఓట్లు వచ్చాయో గుర్తుకు చేసుకోవాలి.. మీకు వచ్చినవి కేవలం 8000 ఓట్లు... రాష్ట్రంలో కాంగ్రెస్ గాలి వీస్తుంటే అతి తక్కువ ఓట్లు రావడం సిగ్గుచేటన్నారు. కేవలం మీ మామ కళ్ళలో ఆనందం చూడటం కోసమే మీరు మీ మామ ఒక పార్టీలో ఉంటే మీరు వేరే పార్టీలో ఉంటూ మీ మామ గెలుపుకు పరోక్షంగా పాటు పడుతున్నారని ప్రజలకు మీ భాగోతం అంతా తెలుసన్నారు.జైనూర్ విషయంలో మంత్రి సీతక్క మైనారిటీలు, ఆదివాసీల విషయం మంత్రి షబ్బీర్ అలీ వద్దకు పిలిచి మాట్లాడటం జరిగింది. ఈ విషయం తెలియకుండా మీరు ఇష్టారాజ్యంగా ఆదివాసి మహిళ మంత్రి సీతక్కపై అవాకులు చవాకులు పేల్చడం నిందలు వేస్తే మేము చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. మీరు చేసే దాష్టికాలని చూసే అధిష్టానం మిమ్మల్ని సస్పెండ్ చేసింది.నాలుగు టెర్మ్ లు ఎమ్మెల్యే గా పోటీ చేస్తే ఎప్పుడూ లనీసం డిపాజిట్ కూడా దక్క లేదు మీకు.. ఒకవార్డు మబర్ గ కూడా గెలవలేదు నీవు ఆదివాసి బిడ్డ సీతక్క గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. ఇథనాల్ కంపనీకి మంత్రి సీతక్క పర్మీషన్ ఇప్పించనందుకే ఆమెపై కక్షగట్టి సీతక్కపై ఆరోపణలు చేస్తున్న విషయం అందరికీ తెలుసు. టైగర్ రిజర్వ్ జీఓ ని రద్దు చేయాలని మంత్రి సీతక్క కూడా ప్రయత్నించారు. రానున్న స్తానిక ఎన్నికల లో మీ సత్తా ఏంటో చూపిస్తామన్నారు... మేము కూడా అధికార పక్షంలో ఉన్నాము మేముకూడా దేనికైనా సిద్దమని మీరు సీతక్క మీద కాని మా నాయకులు దండె విఠల్ మీద కాని ఆరోపణలు చేస్తె ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు శరత్ ముదిరాజ్, మాజీ కౌన్సిలర్ మహేష్, మురళి గౌడ్, రవి పటేల్, యూసుఫ్, రాణాప్రతాప్ సింగ్, నామ నగర్ మాజీ ఎంపిటిసి సునర్కర్ మోహన్,తదితరులు పాల్గొన్నారు.

# పల్లా ని పరామర్శించిన జర్నలిస్టులు



**నేటి సాక్షి,చేర్యాల :** ఇటీవల ఎర్రవెల్లి లోని కెసిఆర్ ఫామ్ హౌస్ లో ప్రమాదవ శాత్తు గాయపడిన జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ని చేర్యాల ప్రాంత జర్నలిస్టులు మొయినాబాద్ లోని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రమాదం జరిగిన పరిస్థితిని ఎమ్మెల్యే వారికి వివరించారు. అనంతరం ఎమ్మెల్యే త్వరగా కోలుకోవాలని జర్నలిస్టులు తమ ఆకాంక్షను వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేను పరామర్శించిన వారిలో జర్నలిస్టులు తుంగ పవన్ కుమార్ గౌడ్,ఎర్రబెల్లి సుధీర్, అనుముల నర్సిరెడ్డి,అంబటి పల్లి నాగరాజు,పంతుల శివశంకర్, వెంకటేష్, ఆడెపు విజయ్, బిజ్జా రాము, సల్లారపు మహేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు



**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** గద్వాల్:– మద్యం మత్తులో జరిగే రోడ్డు ప్రమాదాలను అరికట్టడంలో భాగంగా గద్వాల పట్టణ ఎస్సై కళ్యాణ్ కుమార్ ఆధ్వర్యంలో పట్టణంలోని కొత్త బస్టాండ్ పరిధిలో టౌన్ పోలీసులు సోమవారం పెద్దఎత్తున డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలలో కొంతమంది మందుబాబులను పట్టుకున్నారు. వీరంతా మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ బ్రీత్ ఎనలైజర్ పరీక్షల్లో దొరికిపోయారు. ప్రతిరోజు పట్టణం లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తామని ఎస్ఐ కళ్యాణ్ కుమార్ తెలిపారు.

# ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన



**నేటి సాక్షి, ఎండపల్లి (రియాజ్):** మండలంలోని కొండాపూర్ గ్రామంలో సోమవారం సన్ రైజ్ హాస్పిటల్ కరీంనగర్ వారి సౌజన్యంతో మాజీ సర్పంచ్ రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ చెన్న కుమారస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి గ్రామస్థులు పెద్దఎత్తున తరలి సద్వినియోగం చేసుకోవడంతో అనూహ్య స్పందన లభించింది. దీనిలో దాదాపు 150 మందికి గుండె సంబంధిత వ్యాధి నిర్ధారణ పరీక్షలు, రక్త పోటు, మధుమేహ వంటి నిర్ధారణ పరీక్షలను నిర్వహించి ఉచిత మందులు పంపిణి చేశారు. ప్రజల ఆరోగ్యంపై మక్కువతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు పట్ల గ్రామస్థులు హర్షం వక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సన్ రైజ్ హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ మహోత్సవము

**నేటి సాక్షి. కొడిమ్యాల :జూన్ 30: సోమవారం జగిత్యాల :** జిల్లా కొడిమ్యాల మండల



ఎంపీడీవో ఆఫీస్ లో సూపరిండెంట్ గా విధులు నిర్వహించి ఎన్నో సేవలందించి సురేందర్, పదవి విరామణ,నమిలికొండ గ్రామ. పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న రామ కృష్ణా రావు ల పదవి విరమణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సహాఉద్యోగులుతమఅనుభవాలను గుర్తుచేసుకున్నారు. వీరినిశాలువాతోసన్మానించరు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ ఛైర్మెన్ మేన్నేని రాజ నర్సింగరావు. సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు పునుగోటి కృష్ణా రావు,వైస్ ఎంపీపీ పర్లపల్లి ప్రసాద్, ఎంపీడీవో స్వరూప, మాజీ సర్పంచులు. అంగన్వాడి టీచర్లు. ఐకెపి సభ్యులు ప్రభుత్వ కార్యాలకు చెందిన అధికారులు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సిలివేరి నారాయణ గౌడ్, వివిధ పార్టీల మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కర్లపాలెం నూతన తహసిల్దార్ గా షాకీర్ పాషా



**నేటి సాక్షి కర్లపాలెం, జూన్ 30 :** కర్లపాలెం తహసీల్దార్ గా షాకీర్ పాషా సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం పనిచేస్తున్న తహసిల్దార్ సుందరమ్మ పదవి విరమణ చేయగా నిజాంపట్నం నుంచి బదిలీపై షాకీర్ భాష కర్లపాలెం వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని రెవెన్యూ పరంగా ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని కోరినారు. ఈ సందర్భంగా పలువురు నూతన తహసీల్దార్ కి శుభాకాంక్షలు తెలియజేశారు.

# డాక్టరేట్ అందుకున్న సాగంటి మంజుల



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** హైదరాబాద్ పొట్టి శ్రీరాములు (సురవరం ప్రతాప రెడ్డి) తెలుగు యూనివర్సిటీ లో ఏషియన్ ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ డిల్లీ మరియు ఆసియా వేదిక్ ఇంటర్నేషనల్ కల్చర్ అండ్ రీసెర్చ్ స్ఫూర్తి అకాడమీ డిల్లీ సంయుక్తంగా హనుమకొండ గోపాలపురానికి చెందిన, సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్న సాగంటి మంజులకు గౌరవ డాక్టరేట్ అందించారు. ఆమె చేస్తున్న పలు సామాజిక సేవా కార్యక్రమాలను ప్రశంసిస్తూ ఒక మహిళగా ఇంటిని చక్క దిద్దడమే కాకుండా సమాజాన్ని కూడా తన కుటుంబం భావించి, సేవ చేస్తూ ఎందరికో ఆదర్శంగా నిలవడం అలాంటి మహిళకు డాక్టరేట్ ఇవ్వడం తమకు గర్వ కారణం అని కార్యక్రమ నిర్వాహకులు అన్నారు. కార్య క్రమంలో యూనివర్సిటీ బాధ్యులు, స్ఫూర్తి అకాడమీ అధ్యక్షుడు ఆకుల రమేష్, మల్లం రమేష్, సినీ ప్రముఖులు, వందే భారత్ చిత్రం యూనిట్ అతిధులుగా పాల్గొన్నారు. ఉపాధ్యాయ విద్యా కళాశాల అధ్యాప కురాలిగా, కవయిత్రిగా, గాయకురాలిగా, సాగంటీస్ ఆర్ట్స్ అకాడమీ డైరెక్టర్ గా, జర్నలిస్ట్ గా, సామాజిక వేత్తగా పలు రంగాల్లో రాణిస్తున్న మంజులకు డాక్టరేట్ రావడం పట్ల రెండు తెలుగు రాష్ట్రాల కవులు, చిత్రకళా రంగ ప్రముఖులు, సామాజిక సేవకులు హర్షం వ్యక్తం చేశారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రచార కర్యదర్శిగ ఎడ్ల సమ్మయ్య మాదిగ



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** మాదిగ రాజకీయ పోరాట సమితి తెలంగాణ ఎమ్మార్పీఎస్ టి వ్యవస్థాపక అధ్యక్షులు చిట్టుపాక ప్రభాకర్ మాదిగ ఆదేశాల మేరకు నూతన కమిటీల నిర్మాణం కొరకై మరియు మాదిగ మహా మేళ విజయప్రదం చెయ్యడం కొరకు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బొక్కల వెంకటస్వామి మాదిగ ఆధ్వర్యంలో హనుమకొండ జులైవాడ కి చెందిన ఎడ్ల సమ్మయ్య మాదిగ ని రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా నియమిస్తూ వినతి పత్రం జారీ చేయడం జరిగింది తదనంతరం ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు హాజరై జులై 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మాదిగ రాజకీయ పోరాట సమితి తెలంగాణ మద్దతు తెలుపుతూ వర్గీకరణ సాధించడంలో ప్రతి ఒక్కరి శ్రమ ఉందని ఈ విజయం అమర వీరులకు అంకితం తెలుపుతూ జులై 7 న ఒంగోలులో జరగబోయే మాదిగ మహామేళ సభకు అధిక సంఖ్యలో జనం తరలి రావాలని పిలుపునిస్తూ విజ్ఞప్తి చెయ్యడం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జేరిపోతుల విల్సన్ మాదిగ రాష్ట్ర నాయకులు ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి ఎడ్ల ఉపేందర్ మాదిగ వరంగల్ జిల్లా అధ్యక్షులు దాసరి సారన్న మాదిగ ప్రధాన కార్యదర్శి గుర్రపు శ్యామ్ మాదిగ, హనుమకొండ జిల్లా అధ్యక్షులు గాదె మహిపాల్ మాదిగ, గొట్టిముక్కల పూర్ణచారి తదితరులు పాల్గొన్నారు.

# భీరపాక శివకుమారి కి డాక్టరేట్



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** వరంగల్ కాకతీయ విశ్వ విద్యాలయం నుండి భీరపాక శివకుమారి డాక్టరేట్ పొందారు. కాకతీయ విశ్వ విద్యాలయంలో చరిత్ర, పర్యాటక నిర్వహణ విభాగం నుండి భీరపాక శివకుమారి డాక్టర్ పి. సదానందం మార్గ దర్శకత్వంలో సమకాలిన తెలుగు సాహిత్యంలో ప్రతిబింబించే, తెలంగాణలో మహిళలపై జరిగిన దారుణాలు (1911-1948) అనే అంశంపై పిహెచ్డి పొందారు. పరీక్షల కంట్రోలర్, సోషల్టి, సోషల్ సైన్స్ ఫ్యాకల్టీ డీన్ కట్ల రాజేందర్, ప్రిన్సిపల్ ప్రొఫెసర్, విభాగాధిపతి రాజ్ కుమార్ సోమవారం శివ కుమారికి అవార్డు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా అధ్యాపక సభ్యులు, పరిశోధన పండితులు, విద్యార్థులు, స్నేహితులు శివ కుమారిని అభినందించారు.

# మహిళలు ఆర్థిక పురోగతిని సాధించాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** స్వయం సహాయక సంఘానికి చెందిన మహిళల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ విజయ వంతంగా ఏడాది ని పూర్తి చేసుకోవడం అభినందనీయమని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణం లోని ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ఏర్పాటై విజయవంతంగా సాగుతుండగా జిల్లా కలెక్టర్ సందర్శించారు. మహిళలను కోటీశ్వరులుగా చేయాలనే రాష్ట్ర ప్రభుత్వ సంకల్పంలో భాగంగా హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పలువురు మంత్రుల సమక్షంలో గతేడాది జూన్ 29 వ తేదీన ప్రారంభించారు. ప్రారంభోత్సవం నుండి ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ మహిళా సంఘం సభ్యుల ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహిస్తున్నారు. ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఇతర అధికారులతో కలిసి క్యాంటీన్ ను సందర్శించి అక్కడ ఉన్న వసతులను పరిశీలించారు. నిర్వాహకులు నికితాంజలి బృందంతో కలెక్టర్ సంభాషించారు. క్యాంటీన్ నిర్వహణ గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ద్వారా మహిళలు మరింత ఆర్థిక పురోగతిని సాధించాలన్నారు. ఇదేవిధంగా మహిళలు విజయవంతంగా క్యాంటీన్ ను నిర్వహిస్తూ సమాజం లోని మరేంతో మంది మహిళలకు స్ఫూర్తిగా నిలవాలన్నారు. మహిళలు ఆర్థిక అభివృద్ధిని సాధించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ల నిర్వహణను మహిళా సంఘాలకు అప్పగించిందని, తద్వారా మహిళలు పురోగతి సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, మెప్మా కో..ఆర్డినేటర్ రజిత రాణి, తదితరులతో పాటు ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ నిర్వాహకులు పాల్గొన్నారు.

# ప్రజావాణి వినతుల పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** ప్రజావాణి లో వచ్చిన వినతులను పరిష్కరించేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతులను జిల్లా కలెక్టర్ కు అందజేశారు. ప్రజలు అందించిన వినతులను వెంటనే సంబంధిత శాఖల అధికారులకు పరిష్కారానికి చర్యలు చేపట్టడంపై కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్య లపై ప్రజలు 176 వినతులను అందజేశారు. జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన వినతులను త్వరగా పరిష్కరించాలన్నారు. వచ్చిన పలు వినతులపై తక్షణమే చర్యలు చేపట్టాలని జిల్లాలోని పలువురు తహసిల్దార్లను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వై.వి.గణేష్, ఆర్డీవోలు, వివిధ శాఖల జిల్లా అధికారులు, అధికారులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ కల్పించాలి

## జిల్లా రెవిన్యూ అధికారికి వినతి పత్రం అందజేత అందజేస్తున్న బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్ సభ్యులు, వర్కింగ్ జర్నలిస్టు మీడియా మిత్రులు



**నేటి సాక్షి బాపట్ల జిల్లా ప్రతినిధి, జూన్ 30 :** విద్యార్థులకు 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్ కార్యదర్శి బత్తుల యజ్ఞ సురేష్ కోరారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు జిల్లా రెవిన్యూ అధికారికి ఫీజు రాయితీ కల్పించాలని కోరుతూ వింత పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అక్రిడేషన్ పొంది మీడియా రంగంలో పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు రాష్ట్ర ప్రభుత్వం 50 శాతం రాయితీ కల్పిస్తూ ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. జర్నలిస్టుల పిల్లలు ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న తరుణంలో ఫీజులు అధికంగా ఉండి ఏటువంటి జీతభత్యాలు లేకుండా మీడియా రంగంలో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఆర్థిక భారం కలగకుండా రాష్ట్ర ప్రభుత్వం 50 శాతం రాయితీ ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. గత సంవత్సరం కూడా రాయితీ కల్పించారని ఈ సంవత్సరం కూడా రాయితీ కల్పించి జర్నలిస్టులకు ప్రభుత్వం అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమం లో కోశాధికారి బుర్ర ఆంజనేయులు, మద్దిబోయిన గోపి, విన్నకోట శ్రీనివాసరావు, షాజహాన్, నయిముల్లా, కనపర్తి రాజారావు, జయరాం, బండ్రెడ్డి అంకమ్మ రావు, గోపి, పెరికల బాబు, రాజేష్, కె షాలెం రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ను అందించాలి

## చుంచు రాజేందర్ డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** హనుమకొండ జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి గ్రామాల లోని భూమిలేని నిరుపేద కుటుంబాలకు ఆసరాగా నిలిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను చిత్త శుద్ధితో పకడ్బందిగా అమలు చేయాలని దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం నాడు హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం లోని గ్రీవేన్సీలో జిల్లా కలెక్టర్ స్నేహ శభరీష్ కు డిబిఎఫ్ ఆద్వర్యంలో వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా చుంచు రాజేందర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం లబ్ది దారులకు రక రకాల నియమ నిభందనలతో పథకాన్ని తప్పు దోవ పట్టించేందుకు కుట్రలు జరుగుతున్నాయని, అర్హులైన నిరుపేద భూమిలేని కుటుంబాలకు వేంటనే ఆర్థికంగా మద్దతు నిలవాలన్నారు. బడ్జెట్‌లో ఆరకోర నిధులను కేటాయించకుండ పూర్తి స్థాయిలో నిధులను కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ రాష్ట్ర మహిళ నాయకురాలు బొర్ర సంపూర్ణ, జిల్లా కార్యదర్శి చుంచు నరేష్, నాయకులు ప్రభాకర్, కిరణ్, రాజు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.